అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 17-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 9 సంచిక : 47 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు వెల : 6.50



త్వరలో సరికొత్త క్రీడా విధానం

- ప్రతిభను గుర్తించి క్రీడాకారులను ప్రోత్సహిస్తాం :మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్
- ఈషాసింగ్, మొగిలయ్యకు ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో క్రీడారంగాన్ని ప్రోత్స హించేందుకు ప్రభుత్వం త్వరలో సరికొత్త క్రీడావిధానాన్ని తీసుకు రానుందని క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. రాష్ట్రావతరణ తర్వాత క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని వివరించారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి భారీస్థాయిలో ప్రోత్సహిస్తున్నామని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో ప్రముఖ షూటింగ్ క్రీడాకారిణి ఈషాసింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగిలయ్యకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఒక్కొక్కరికీ 600 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన రిజిస్ట్రేషన్ పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో గెలిచిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నజరానా ప్రకటించి వారిని సముచితంగా గౌరవిస్తున్నదని చెప్పారు. ఇంటిస్థలాలు, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి ప్రోత్సహిస్తున్నదని వివరించారు. రాష్ట్ర యువతలో క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో బంగారు పతకాలు సాధిస్తున్నారని అన్నారు.

కేసీఆర్ గొప్ప దార్శనికుడు

- మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ గొప్ప దార్శనికుడని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన 14 ఏండ్లపాటు ఉద్యమం నడిపారని గుర్తుచేశారు. కేసీఆర్ తొమ్మిదేండ్ల తన పాలనతో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, విద్యుత్, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో అనతికాలంలోనే ఊహించని చారిత్రక మార్పులను తెలంగాణ సాధించిందని తెలిపారు.

నేడు పీవీ మార్గ్‌లో వేడుకలు..

సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పీవీ మార్గ్ లోని సంజీవయ్య పార్కులో నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి, ఇతర మంత్రుల లతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, వివిధ కార్పొరేషన్ చైర్మెన్‌లు పాల్గొంటాని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు మంత్రి తలసాని ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆర్ జన్మదినం సందర్భంగా కోలేటి ఫౌండేషన్ చీరల పంపిణీ..

సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర పోలీసు గృహనిర్మాణ సంస్థ చైర్మెన్ కోలేటి దామోదర్ తన ఫౌండేషన్ ద్వారా చీరల పంపిణీ చేపట్టారు.

భవిష్యత్ తరానికి మార్గదర్శం ఇండో ఇన్ఫ్రా..

- బిజినెస్ కనెక్ట్ మెగా జీన్ ప్రతిష్టాత్మక అవార్డ్స్ ..



నవతెలంగాణ -హైదరాబాద్

ఇండో ఇన్ఫ్రా గ్రూప్స్ ప్రత్యేక ప్రాజెక్టులను రూపకల్పన చేస్తూ భవిష్యత్ తరానికి మార్గదర్శకంగా నిలిచింది. నగరంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారణ లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికలతో భవిష్యత్ తరానికి ఇండో ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అండ్ ఇన్ఫ్రా స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శివ గణేష్ బాబు యంగ్ రీజినర్ సీఈవో ఆఫ్ ది ఇయర్ 2022, ఎకో 02 జోన్ విల్లాస్ ప్రాజెక్టుకు మోస్ట్ ఇన్నోవేటివ్ అండ్ ఫ్రెండ్లీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్ 2022 అవార్డులను అందుకున్నారు. బిజినెస్ కనెక్ట్ నేషనల్ మెగాజీన్ ఢిల్లీలో నిర్వహించిన ఇండో గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ ఫోరమ్ 2023 కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డు పొందిన సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో సంస్థ ఫౌండర్, సీఈవో, ఎండి మల్లెం శివ గణేష్ బాబు మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని దష్టిలో ఉంచుకొని కాలుష్య నివారణకు మా వంతు కషి చేస్తున్నామన్నారు. ఆ సంకల్పంతోనే ఈ ప్రాజెక్టుకు రూప కల్పన చేయడం జరిగిందన్నారు. ఘట్కేసర్ సమీపంలో ఔశాపూర్‌లో ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందని, ఈ ప్రాజెక్టులతో భవిష్యత్తు ఫ్రీ హైదరాబాద్ పొల్యూషన్ ని, ఆక్సిజన్ కాన్సెప్ట్ తో యాభై రకాల ఎక్కువ ఆక్సిజన్ విడుదల చేసేటువంటి పదివేలు పైగా మొక్కలును, చెట్లను పరిశోధించి ప్రాజెక్టులో నెలకొల్పడం జరిగిందన్నారు. ఆ కమ్యూనిటీలో ఉష్ణోగ్రతలు తక్కువ, ఆక్సిజన్ లెవల్స్ ఎక్కువ ఉండేటట్లుగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా ఆరోగ్యంగా బ్రతకడానికి కావలసిన హెల్త్ అమ్యూనిటీస్ అయినటువంటి యోగా జోన్, మెడిటేషన్ జోన్, సన్ లైట్ లో ఓపెన్ జిమ్, ఫుట్ రిఫ్లెక్షాలటీ, వాకింగ్ ట్రాక్, పెబ్బెల్స్ వాకింగ్ ట్రాక్ ప్రత్యేక ప్రణాళికతో రూపుదిద్దు తున్నామన్నారు. ఎకాలజీ బ్యాలెన్స్ కొరకు బర్డ్స్, బటర్ఫ్లై గార్డెన్, పెట్స్ కొరకు పెట్స్ గార్డెన్, ఆయుర్వేద మొక్కలతో హెర్బల్ గార్డెన్ తదితర వినూత్నమైన స్వదుపాయాలతో మనిషి ఆరోగ్యంగా ఎక్కువకాలం జీవించే విధంగా కావాల్సిన అన్ని వసతులను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవార్డు రావడం మాకెంతో సంతోషాన్ని ఉత్సాహాన్ని కలిగించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులైనా ఎం వాసవి, పి శివకష్ణ, కే కళ్యాణ్, ఈ మల్లికార్జున్, కే వెంకటేష్ , ఎస్ బాల్ రెడ్డి, డి దేవరాకు, ఎం అజయ్ బాబు, ఎన్ ఆనంద్, బి ఎన్ గౌడ్, బి వెంకట్, పి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి 24 వరకు పోస్టల్ మహామేళా

- చీఫ్ పోస్ట్ మాస్టర్ కె విద్యాసాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పోస్టల్ డైరెక్టరేట్ ఆదేశానుసారం ఈనెల 20 నుంచి 24 వరకు అన్ని తపాలా కార్యాలయాల్లో పోస్టాఫీస్ ఖాతాల మహామేళాను నిర్వహిస్తున్నట్టు చీఫ్ పోస్ట్‌మాస్టర్ కె విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జీపీవోలో పోస్టాఫీస్ ఖాతాలను తెరిచేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. పొదుపు ఖాతా, రికరింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి, ప్రజా భవిష్య నిధి, వయోజనుల ఖాతాలను తెరిచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన కోరారు.

వాయు కాలుష్య నివారణకు రూ. 696 కోట్ల ప్రాజెక్టు

సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రంలో తొలి ఎఫ్జీడీ ఏర్పాటు

- గడువులోపే పనులు పూర్తిచేయాలి: ఎమ్‌డీ ఎన్. శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సంపూర్ణ కాలుష్య రహిత కేంద్రంగా తీర్చిదిద్దడానికి వీలుగా రూ.696 కోట్ల వ్యయంతో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్జీడీ) అనుబంధ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్టు సింగరేణి సంస్థ చైర్మెన్, ఎమ్‌డీ ఎన్.శ్రీధర్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, థర్మల్ ప్లాంట్ అధికారులు, నిర్మాణ ఏజెన్సీలతో ఎమ్‌డీ సుదీర్ఘంగా సమీక్షించారు. పనులు గడువు కన్నా ముందే పూర్తిచేయాలని నిర్మాణ సంస్థ అయిన పీఈఎస్ ఇంజినీర్స్ ప్రయివేటు లిమిటెడ్‌ను ఆదేశించారు. యూనిట్ ఒకటికి సంబంధించిన ఎఫ్జీడీని 2024 జూన్ కల్లా, రెండో యూనిట్‌ను అదే ఏడాది సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలని ఆయన కాలపరిమితిని నిర్దేశించారు. ఈ సమీక్ష జీఎం (కోఆర్డినేషన్) ఎం. సురేష్, చీఫ్ టెక్నికల్ కన్సల్టెంట్ సంజయ్ కుమార్ సూర్, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జనరల్ మేనేజర్ డి.ఎస్. సూర్యనారాయణ రాజు, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్.వి.కె. విశ్వనాథరాజు, సివిల్ ఏజీఎం ప్రసాద్, ఎఫ్జీడీ ప్రాజెక్ట్ ఇన్‌చార్జి శ్రీనివాసులు, కన్సల్టెంట్ (ఎన్.టి.పి.సి) సోహైల్ ఖాన్, నిర్మాణ ఏజెన్సీ (పి.ఈ.ఎస్) ఎమ్‌డీ వాసుదేవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్జీడీతో వాయు శుద్ధి ప్రక్రియ ఇలా...

ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్‌గా పిలవబడే ఈ ప్రాజెక్టులో భాగంగా బొగ్గును మండించగా వచ్చే వాయువులో దాగి ఉన్న సల్ఫర్ అనుబంధ వాయువులను వేరుచేస్తారు. దానికోసం 150 మీటర్ల ఎత్తయిన ఒక చిమ్నీని ఏర్పాటు చేస్తారు. ఈ చిమ్నీలో కింది నుంచి పైకి వెళ్లే వాయువుపై కాల్షియం కార్బోనేట్ (తడి సున్నం)ను పైనుంచి బలంగా పంపిస్తారు. తద్వారా బొగ్గు మండించిన వాయువుల్లో ఉన్న సల్ఫర్ డయాక్సైడ్‌తో పలుదశల్లో తడి సున్నంతో రసాయనిక చర్య జరుగుతుంది ఈ ప్రక్రియలో వాయువులో ఉన్న సల్ఫర్ అనుబంధ వాయువులన్నింటినీ తడి సున్నం పీల్చుకుంటుంది.

తత్ఫలితంగా బయటకు విడుదల చేస్తున్న వాయువులలో సల్ఫర్ అనుబంధ వాయువుల శాతం ఘనపు మీటరుకు 200 మిల్లీ గ్రాములలోపే ఉంటుంది. ఈ రసాయనిక ప్రక్రియలో అంతిమంగా కాల్షియం సల్ఫేట్ అనే ఘన పదార్థం ఏర్పడుతుంది. దీనినే జిప్సం అంటారు. ఈ ప్రక్రియలో వెలువడే జిప్సాన్ని ఎరువులు, సిమెంటు, పేపర్, వస్త్ర పరిశ్రమ, నిర్మాణరంగంలో వినియోగిస్తున్నారు.

మే నెలాఖరు వరకూ కంటి వెలుగు

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కంటి వెలుగు కార్యక్రమాన్ని మే నెలాఖరు వరకూ కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రిస్క్రిప్షన్ ఆధారంగా ఇచ్చే కంటి అద్దాల పంపిణీలో జాగ్రత్త వహించాలని సూచించారు. కంటి వెలుగు, ఇంటి స్థలాల ఎంపిక, పోడు భూముల కేటాయింపు, హరిత హారం తదితర అంశాలపై గురువారం జిల్లా కలెక్టర్లతో బీఆర్‌కేఆర్ భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలు తీవ్ర మవుతున్న నందున నేపథ్యంలో కంటి వెలుగు శిబిరాల వద్ద మంచినీటి సరఫరా, టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో నిరుపేదలకు భూమి పట్టాలను ప్రధానం చేయడా నికి వీలుగా అర్బన్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, నివాసం ఉంటున్న వారి వివరాలను శాసన సభ నియోజక వర్గాల వారీగా సేకరించి వెంటనే ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. పోడు భూములకు సంబంధించి యాజమాన్య పట్టాలను అందించేం దుకు జిల్లా స్థాయి కమిటీ లో ఆమోదం పొందిన వాటికి పాస్ పుస్తకాలను రూపొందించాల న్నారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా 2023-24లో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను ఆదేశిం చారు. ప్రభుత్వ ఉత్తర్వులు 58, 59, 76, 118 జీవోల ప్రకారం లబ్దిదారుల ఎంపిక పూర్తయిన వారందరికీ రిజిస్ట్రేషన్లు వెంటనే చేపట్టాలని తెలి పారు. ఆయా జిల్లాలో పూర్తయిన సమీకృత జిల్లా కలెక్టరేట్లను నూతన కార్యాలయాల్లోకి తరలించే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, గిరిజన సంక్షే మ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీని వాస రాజు, వైద్య ఆరోగ్య శాఖ కార్య దర్శి రిజ్వీ, పీసీసీఎఫ్ డోబ్రియల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలి

- ప్రజా సమస్యలను తెలుసుకోవాలి : ఎస్పీలు, సీపీలకు డీజీపీ అంజనీకుమార్ ఆదేశాలు

నవతెలంగాణ -ప్రత్యేక ప్రతినిధి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించడానికి ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ ఆదేశించారు. గురువారం తన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టను ఇనుమడింప జేయడానికి అవసరమైన చర్యల ను ఎప్పటికప్పుడు చేపట్టాలని కోరారు. కొత్త గా పోలీసు శాఖలో చేరబోయే ట్రైనీ కానిస్టేబుళ్లు, ఎస్ఐలకు ట్రైనింగ్ ఇచ్చే కళాశాలలో మౌళిక సదుపాయాల ఏర్పాటు, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు శాంతి భద్రతలు సవ్యంగా ఉంచాల్సిన, తీసుకోవలసిన చర్య లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అవసర మైన బడ్జెట్ తదితర అంశాలపై ఆయన ఎస్పీలు, సీపీలతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర పోలీసు శాఖను మరింతగా పటిష్ట పరచడానికి అవసరమైన నిధులు, కొత్తగా పోలీసు అధికారులు, సిబ్బంది నియామకాలకు ఆదేశాలిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసు శాఖకు ఎంతగానో తోడ్పాటును అందచేస్తు న్నారని అన్నారు. ఈ విధంగా ఏ రాష్ట్రంలోనూ పోలీసు శాఖకు ప్రభుత్వం అండగా నిలబడలేదని అంజనీ కుమార్ చెప్పారు.

కొత్తగా నియమితుల వుతున్న ఎస్ఐ, కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి కావస్తున్నదనీ, వీరికి శిక్షణను ఇవ్వడానికి అవసరమైన సౌకర్యాలను పీటీసీలలో వెంటనే ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని ఆయన అధికారుల ను కోరారు. ప్రతి పోలీసు ట్రైనింగ్ కాలేజీలో టాయ్‌లెట్లు సరిగా నిర్వహించాలనీ, విద్యుత్ సౌకర్యం సరిగా ఉంచేలా చూసుకోవాలని వీటితో పాటు ఇతర సౌకర్యాలపైనా శ్రద్ద వహించాలని ఆయన తెలిపారు.

హిందూత్వ, కార్పొరేట్లపై ద్విముఖపోరు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ప్రజల మౌలిక అవసరాల కోసం పోరాడుతూనే వారి హిందూత్వ సిద్ధాంతానికి వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. మోడీ మాట్లాడితే దేశ ఆర్థిక వ్యవస్థ ఐదో, మూడో స్థానంలో ఉందని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. హిందూత్వం అంటే సామా జిక దోపిడీ అమలు చేయడమేనని వివరించారు. ఆహార భద్రత అంశంపై ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ మాట్లాడుతూ దేశంలో ఆహార భద్రత అవసరాన్ని వివరించారు. ఆహార భద్రత అంటే భౌతికంగా అవసరాలు తీరడమే కాదని, ఆర్థికంగా అలసరాలు తీరాలని అన్నారు. సరైన ఆహారం, పౌష్టికాహారం ప్రజలకు అందాల న్నారు. నీరు, శానిటేషన్ మెరుగ్గా కల్పించాలన్నారు. ఈ ఏడాది పంటలు బాగా పండి 240 కోట్ల టన్నుల దిగుబడి వచ్చిందని, అయినా పౌష్టికాహారాన్ని అందించలేక పోతున్నామని తెలిపారు. ఆహార భద్రత విషయంలో 150 దేశాల్లో మనదేశం 137 స్థానంలో ఉందని, నేపాల్, బంగ్లాదేశ్ కన్నా తక్కువస్థాయిలో ఉన్నామని చెప్పారు. గ్రామీణ ఉపాధి రోజు రోజుకూ తగ్గుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వ్యవసాయేతర రంగాల్లోనూ ఉపాధి క్షీణించిందని, మహిళలు వలస బాట పడుతున్నారని అన్నారు. వేతనాల్లోనూ పురుషులకు మహిళలకు మధ్య వ్యత్యాసం చాలా తీవ్రంగా ఉందని అన్నారు. వేతనాల్లోనూ వ్యత్యాసం ఉందని 360 రూపాయలు పురుషులకు ఉంటే 269 రూపాయలు మహిళలకు ఇస్తున్నారని తెలిపారు. యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వేతనాలు చాలా తక్కువ అన్నారు. జమ్మూకాశ్మీర్, పంజాబ్, తమిళనాడు, హర్యానాలో వేతనాలు ఫర్వాలేదని వివరించారు. 2011-12 లెక్కల ప్రకారం ఆహార సంక్షోభం తీవ్రమైందని అన్నారు. ప్రజా పంపిణీలో కనీసావసర వస్తువులు కూడా సరఫరా చేయాలన్నారు. భూ పంపిణీపై ప్రొఫెసర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో 1.20 కోట్ల ఎకరాల సాగుకు ఉపయోగపడే మిగులు భూమి ఉందనీ, దాన్ని పంచడంలో ఇప్పటి వరకూ ఎవరూ ఆసక్తి చూపలేదని తెలిపారు. పైగా పరిశ్రమలకు కేటాయించేసి గ్రామీణ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులు పాల్జేస్తున్నారని చెప్పారు. భూదాన్ భూములను చెప్పినా అవి ఎక్కడ ఉన్నాయో ఎవరి చేతుల్లో ఉన్నాయో ఇప్పటికీ లెక్క తెలియదని వివరించారు. భూ సంస్కరణల అమల్లోనూ తీవ్రలోపం జరిగిందని అన్నారు. ఏపీ తెలంగాణాలో 54శాతం భూమిలేని పేదలు ఉన్నారని వివరించారు. రాజ్యాంగంపై దాడి అనే అంశంపై వికాస్ రంజన్ భట్టాచార్య మాట్లాడుతూ దోపిడీకి, మతోన్మాదానికి వీలుగా రాజ్యాంగాన్ని మార్చేస్తున్నారని తెలిపారు. ప్రశ్నించిన వారిని చంపడమో, అరెస్టులు చేయడం ద్వారా వారి పంతాన్ని నెగ్గించుకునే దిశగా పాలన చేస్తున్నారని విమర్శించారు. విజయరాఘవన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి వెంకట్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి

- ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్



నవతెలంగాణ - అడిక్ మెట్

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 26 వేల మందికి పైగా ఆశా వర్కర్లు పని చేస్తున్నారని తెలిపారు. 18 సంవత్సరాలుగా పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు అని.. కంటి వెలుగు, లెప్రసీ తదితర ప్రభుత్వం నిర్ణయించిన అన్ని పనులూ చేస్తున్నారని తెలిపారు. గతంతో పోలిస్తే అనేక రెట్ల పనిభారం పెరిగిందని, కానీ వారికి ఫిక్స్‌డ్ వేతనం లేదని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, కనీసం ప్రసూతి సెలవులు కూడా ప్రభుత్వం నేటికీ నిర్ణయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం ఇవ్వాలని 106 రోజులు ఆశా వర్కర్లు సమ్మె చేస్తే.. ముఖ్యమంత్రి కేసీఆర్ వారిని ప్రగతి భవన్‌కు పిలిపించుకుని.. రూ.6000 ఫిక్స్‌డ్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చకుండా ఆశాలను మోసం చేస్తున్నారని తెలిపారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్టు ఆశా వర్కర్లకు రూ. 10 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఆశాలకు కంటి వెలుగు పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. జిల్లా ఆస్పత్రిలో ఆశాలకు రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అధికారుల వేధింపులు అరికట్టి ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ మహాధర్నాలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నీలాదేవి, కోశాధికారి గంగమణి, ఎం.శ్రీలత, జి.కవిత, సాధన, హేమలత, ఎ.సునీత, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 17-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 47 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల : 6.50

త్రిపురలో భారీ పోలింగ్

సాయంత్రం 4 గంటలకు 81.11 శాతం ఓటింగ్

- బీజేపీ హింసాకాండ
- సీపీఐ(ఎం) కార్యకర్తలకు తీవ్ర గాయాలు



న్యూఢిల్లీ : బీజేపీ హింసాకాండ, బెదిరింపుల నడుమ త్రిపురలో భారీ పోలింగ్ జరిగింది. పోలింగ్‌కు నిర్ణీత సమయమైన సాయంత్రం 4 గంటలకు 81.11 శాతం మంది ఓటు వేసినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. ఆ సమయంలో దాదాపు 1,500 బూత్‌ల్లో 1.35 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. దీంతో పోలింగ్ శాతం 85కి చేరుతుందని అంచనా. రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 89.08 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభం కాగానే బూత్‌ల ముందు మహిళలతో పాటు పెద్ద ఎత్తున ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం 4 గంటల వరకూ ఈ ప్రక్రియ సాగింది. సాయంత్రం 4 గంటలు దాటిన తర్వాత కూడా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా వారికి టోకెన్లను ...5లో

'బీజేపీ దౌర్జన్యం'



మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ రామ్‌నగర్ నియోజకవర్గంలోని శిశువిహార్ హయ్యర్ సెకండరీ స్కూల్ బూత్‌లో ఓటు వేశారు. బీజేపీని ఓడించేందుకు ప్రజలు శాయశక్తులా ప్రయత్నించారని ఆయన మీడియాతో అన్నారు. కానీ, బీజేపీ అక్రమాలకు పాల్పడుతోందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నిర్భయంగా ఓట్లు ...5లో



మాట్లాడుతున్న ప్రకాశ్ కరత్ — ఫోటో కెఎస్.హరి

హిందూత్వ, కార్పొరేట్లపై ద్విముఖి పోరు

వ్యవసాయ కార్మిక సదస్సులో ప్రకాశ్ కరత్

జ్యోతిబసు నగర్ నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కార్పొరేట్లు, మతోన్మాదులు కలిసికట్టుగా ప్రజలను దోపిడీ చేస్తున్నారనీ, దీనికోసం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఘర్షణలు సృష్టిస్తున్నారనీ, దీన్ని ఎదుర్కోవాలంటే ద్విముఖ వ్యూహంతో పనిచేయాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరత్ పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలో భాగంగా రెండోరోజు మతోన్మాదం, కార్పొరేట్ల అనుబంధం, వామపక్షాల కార్యాచరణ, రాజ్యాంగంపై దాడి, ఆహార, ఉపాధి భద్రత, భూ పంపిణీ వంటి అంశాలపై సదస్సు జరిగింది. 2014లో మోడీ గద్దెనెక్కిన నాటి నుంచి కార్పొరేట్లు, మతోన్మాద శక్తుల కలయిక బలోపేతమైందని అన్నారు. ఈ తొమ్మిదేండ్లలో సరళీకరణ విధానాలు మరింత ఊపందుకున్నాయని తెలిపారు. క్రోనీ క్యాపిటలిజానికి అనుకూలంగా ప్రధాని పనిచేస్తున్నారని తెలిపారు. 1991లో పివి నరసింహారావు సరళీకరణ విధానాలను బడ్జెట్‌లో ప్రతిపాదించిన సందర్భంలో... తాము సూచించిన విధానాలనే కాంగ్రెస్ అమలు చేస్తున్నదని అద్వానీ పార్లమెంటులో చెప్పారని గుర్తుచేశారు. నెహ్రూ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలు ప్రభుత్వ రంగాన్ని బలపరుస్తుంటే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ దాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయని అన్నారు. మోడీ అన్ని రంగాలను ప్రయివేటీకరిస్తున్నారనీ, బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని ప్రభుత్వ సంపద పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారని అన్నారు. హిందూత్వ సిద్ధాంతం మతతత్వం పేరుతో సామాజికంగానూ విభజన తీసుకొస్తున్నారనీ, సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అదానీ, అంబానీ, టాటాలు మోడీ పాలనలో సంతృప్తికరంగానే ఉన్నారని చెప్పారు. రతన్‌టాటా కూడా మోహన్‌భగవత్‌తో కలిసి 2015లో హెగ్డేవార్ సమాధి వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారని తెలిపారు. మోడీ నియంతృత్వం దిశగా ఏకపార్టీ పాలన సాగిస్తున్నారని అన్నారు. హిందూ రాష్ట్ర నినాదం అంటే మైనార్టీలపైనా దళితులపైనా దాడులేనన్నారు. కార్మికవర్గం రైతాంగం, వ్యవసాయ కార్మికుల హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని వివరించారు. కార్పొరేట్ల కోసం దేశ రాజ్యాంగాన్నే మార్చాలని బీజేపీ చెబుతున్నదని అన్నారు. హిందూత్వం ఒక్కటే ప్రజలను ఉత్సాహపరుస్తుందని మోడీ చెబుతున్నారని అన్నారు. ఉత్తర భారతంలో హిందూత్వ నినాదం పేరుతో ప్రజల జీవితాలపై దాడి చేస్తున్నారని అన్నారు. దళిత గిరిజనులపై దాడులు చేస్తూ వారిని అణచివేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే హిందూత్వ శక్తులకు వ్యతిరేకంగా కూడా పోరాటం చేయడం ద్వారానే బీజేపీని ఓడించలగమని పేర్కొన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకరంగా రాజకీయ ప్రత్యామ్నాయం కోసం పోరాడాలని ...2లో

భగత్‌సింగ్ జీవితాన్ని

చదవండి

యువతకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని పిలుపు

- రెడ్ బుక్స్ డే సందర్భంగా నెల రోజులపాటు అధ్యయనం
- 'భారత విప్లవ కెరటం భగత్‌సింగ్' పుస్తకావిష్కరణ



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రెడ్ బుక్స్ డే సందర్భంగా రాష్ట్రంలో ఈనెల 21 నుంచి మార్చి 23 (భగత్‌సింగ్ వర్ధంతి) వరకూ అధ్యయన మాసోత్సవాన్ని నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఈ నెల రోజులపాటు భగత్‌సింగ్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో 'భారత విప్లవ కెరటం భగత్‌సింగ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, చుక్క రాములు, టి.సాగర్, నవతెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్, సీజీఎం పి. ప్రభాకర్, బుక్‌హౌస్ ఎడిటర్ కె.ఆనందాచారి, మేనేజర్ కృష్ణారెడ్డి, ఎడిటోరియల్ బోర్డు సభ్యులు ఎ.మోహన్‌కృష్ణ, నియోకర్సర్ ఇన్‌చార్జి జగదీశ్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ...భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన భగత్‌సింగ్ జైలులో రాసిన వీలునామా, ఆయన సమకాలీకుడు శివవర్మ రాసిన పుస్తకాలను కలిపి ముద్రించిన పుస్తకంలోని ...5లో


సంపాదకీయం

జనం మీద కుహనా ప్రచార దాడి!

2020 ఆగస్టులో అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన వార్త ఒక రాజకీయ తుపాన్ రేపింది. ఫేస్‌బుక్‌లో విద్వేష ప్రచారం చేసే బీజేపీ నేతల పోస్టులను తొలగించకుండా సదరు సంస్థ పబ్లిక్ పాలసీ డైరెక్టర్‌గా ఉన్న అంఖీదాస్ చూశారన్నది దాని సారం కాగా, ఆమె బీజేపీకి ఎంత వీర విధేయురాలో సాక్ష్యాలతో సహా వెల్లడించింది. "మనం అతని (నరేంద్రమోడీ) సామాజిక మాధ్యమ మంట రగిల్చాం తరువాత చరిత్ర మీకు తెలిసిందే. ఎట్టకేలకు భారత ప్రభుత్వ సోషలిజాన్ని వదిలించుకొనేందుకు గాను దిగువ స్థాయి నుంచి చేసిన పనికి ముప్పై ఏండ్లు

జర్నలిస్టులను బెదిరించటమే కాదు, వారికి ప్రాణహాని కూడా ప్రపంచమంతటా ఉన్నదని చెబుతున్న నివేదికలు మన దేశంలోని ప్రజాస్వామ్యవాదులకు ఒక హెచ్చరిక కావాలి. తన ఎన్నిక కేసులో ఓడిన ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితిని ప్రకటించి పత్రికల మీద సెన్సారు పేరుతో వ్యతిరేక వార్తలను నిషేధించిన దానికి, బిబిసి డాక్యుమెంటరీని సామాజిక మాధ్యమాల్లో నిషేధించిన నరేంద్రమోడీ సర్కార్ నిర్వాకానికి పెద్ద తేడా లేదు. ఇది ఒక ట్రైలర్ మాత్రమే, సినిమా ఎలా ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

పట్టింది" అంటూ ఆమె 2014లో గెలిచిన సందర్భంగా మోడీని పొగడటం, కాంగ్రెస్ ఓడిపోవటం గురించి రాసిన రాతలను ఆ పత్రిక వెల్లడించింది. భారత జార్జి బుష్‌గా నరేంద్రమోడీని ఆమె వర్ణించారు. 2012 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ సామాజిక మాధ్యమ విభాగానికి ఆమె ఇచ్చిన శిక్షణ గురించి కూడా పేర్కొన్నది. ఇదంతా ఎందుకు గుర్తు చేయాల్సి వచ్చిందంటే ఇజ్రాయెల్‌కు చెందిన "టీమ్ జార్జి" పేరుతో టాల్ హనాన్ బృందం 33 దేశాలలో ఎన్నికల సందర్భంగా నిర్వహించిన తప్పుడు ప్రచారం గురించి ఒక అంతర్జాతీయ జర్నలిస్టుల బృందం పరిశోధించి వెలుగులోకి తెచ్చిన అంశాలను బ్రిటన్‌కు చెందిన గార్డియన్ పత్రిక తాజాగా వెల్లడించించింది. అంతే కాదు న్యూయార్క్ నగరం కేంద్రంగా ఐరాస-యునెస్కో నిధులతో పని చేస్తున్న జర్నలిస్టుల అంతర్జాతీయ కేంద్రం (ఐసిఎఫ్‌జె) నివేదిక కూడా వెల్లడైంది. దానిలో భారత్‌కు చెందిన మహిళా జర్నలిస్టులు రానా అయూబ్‌ను వేధించుతున్న, గౌరీ లంకేష్ ప్రాణాలను బలిగొన్న బీజేపీ అనుబంధ బృందాల గురించి వెల్లడించారు.



ఈ రెండు నివేదికల్లోని అంశాలు ప్రజాస్వామ్య వాదులకు, నిబద్దత కలిగిన జర్నలిజం వృత్తిగా ఉన్నవారికి ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో తిష్టవేసిన కాషాయదళాలు ఎలాంటి పాత్ర నిర్వహిస్తున్నాయో వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. పత్రికలు, టీవీలు మినహాయింపు కాదు. విద్వేష ప్రచారాన్ని గుట్టుచప్పుడు కాకుండా ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విటర్లలో ప్రచారం చేయటం ఒకటైతే పత్రికల్లో రాతలు, టీవీల్లో చర్చల పేరుతో రెచ్చగొట్టే అంశాలను ముందుకు తేవటం మరొకటి. టీమ్ జార్జి వంటి సంఘటిత బృందాలు మన దేశంలో కోకొల్లలుగా ఉన్నాయి. ఊరూపేరులేని వాటి ఉత్పత్తులు నిరంతరం వాట్సాప్‌ల్లో మనం కోరకుండానే వచ్చిపడుతుంటాయి. ఇవి రక్తం చిందకుండానే ప్రాణాలు తీసే ఆయుధాలంటే అతిశయోక్తి కాదు. ఊరూపేరు లేకుండా, లేదా అపహరించిన ఫొటోలతో వారికి తెలియకుండానే ఖాతాలు తెరిచి తమ అజెండా ప్రకారం ప్రచారం చేసే ముఠాలే ఇవి. అలాంటి పని చేస్తున్న టీమ్ జార్జి ముఠా అది తప్పేమీ కాదని చెప్పటమే కాదు, అందుకు గాను ఎంత మొత్తాలను వసూలు చేస్తున్నదీ వెల్లడించారు. ఒక ఆఫ్రికా దేశ నేత ప్రతినిధులమని, ప్రచారం చేసేందుకు సేవలు కావాలంటూ వెళ్లిన జర్నలిస్టులకు వారు చెప్పిన సమాచారం, తమ పనిని ప్రదర్శించిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఎన్ని దేశాల్లో ఇలాంటి కుహనా ప్రచారకులు ఎందరు ఉన్నదీ ఊహించుకోవాల్సిందే తప్ప లెక్కించలేం.

ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మార్చుకొనేందుకు, ప్రత్యర్థులను బదనామ్‌చేసి దెబ్బతీసేందుకు గూఢచార సంస్థలు, రాజకీయపార్టీలు, వాణిజ్య సంస్థలు కూడా ఇలాంటి ప్రచార ఆయుధాలతో దాడులు చేసే కిరాయిమూకలను రంగంలోకి దించుతున్నాయి. చివరికి ఇవి భార్యాభర్తల ఫోన్లు, సామాజిక మాధ్యమ ఖాతాలలో ప్రవేశించి అనుమానాలు, విబేధాలను రగిలిస్తున్నాయి. అడ్వాన్స్‌డ్ ఇంపాక్ట్ మీడియా సొల్యూషన్స్ (ఎయిమ్స్) అనే సాఫ్ట్‌వేర్ 30వేల నకిలీ ఖాతాలను నిర్వహిస్తుందంటే తప్పుడు ప్రచారానికి ఉన్న బలం ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

స్టోరీ కిల్లర్స్ ప్రాజెక్టు పేరుతో మహిళా జర్నలిస్టుల మీద రూపొందించిన వివరాలను ఐసిఎఫ్‌జె వెల్లడించింది. ఈ సంస్థ షెఫీల్డ్ విశ్వవిద్యాలయ కంప్యూటర్ నిపుణుల సహకారంతో భారత జర్నలిస్టులు రానా అయూబ్, గౌరీ లంకేష్, అల్ జజీరా యాంకర్ ఘదా క్వియిస్ తదితరుల గురించి నివేదికలను రూపొందించారు. వీరు కూడా "విస్మృత కథలు" సంస్థతో సమన్వయం చేసుకున్నారు. స్త్రీ ద్వేషం, బూతులు, ఆమె మతం, రాసిన రాతల మీద ద్వేషం వెళ్లగక్కుతూ రానా అయూబ్ మీద ప్రతి పద్నాలుగు సెకండ్లకు ఒక ట్వీట్ చేసినట్లు తేలింది. ఒక ట్వీట్ రాగానే ఒకటి రెండు నిమిషాల్లో దాని మీద వందల వేల ప్రతికూల స్పందనలు వెలువడటం అంటే అవి కంప్యూటర్లకు పుట్టినవి తప్ప మనుషులకు కాదు అన్నది స్పష్టం.ఈ ఆన్‌లైన్ హింసతో పాటు ఆమె ప్రాణాలు తీస్తామని, లైంగికదాడి చేస్తామన్న బెదిరింపులు సరేసరి. ఆమెకు ప్రాణహాని ఉందని ఐదుగురు ఐరాస ప్రతినిధులు 2018లోనే హెచ్చరికను జారీచేశారు. ఇక అల్ జజీరా యాంకర్ ఘదా క్వియిస్ గురించి ఒక మహిళ మీద ఎన్ని తప్పుడు ప్రచారాలు చేయవచ్చో అన్నీ చేశారు. గుజరాత్ మారణకాండ గురించి డాక్యుమెంటరీ నిర్మించిన బిబిసి మీద ఉక్రోషంతో దాని కార్యాలయాల మీద జరిపించిన దాడుల గురించి చూసిన తరువాత మన దేశంలో భిన్న గళాలను అణచివేసేందుకే కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని మరోసారి స్పష్టమైంది. జర్నలిస్టులను బెదిరించటమే కాదు, వారికి ప్రాణహాని కూడా ప్రపంచమంతటా ఉన్నదని చెబుతున్న నివేదికలు మన దేశంలోని ప్రజాస్వామ్యవాదులకు ఒక హెచ్చరిక కావాలి. తన ఎన్నిక కేసులో ఓడిన ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితిని ప్రకటించి పత్రికల మీద సెన్సారు పేరుతో వ్యతిరేక వార్తలను నిషేధించిన దానికి, బిబిసి డాక్యుమెంటరీని సామాజిక మాధ్యమాల్లో నిషేధించిన నరేంద్రమోడీ సర్కార్ నిర్వాకానికి పెద్ద తేడా లేదు. ఇది ఒక ట్రైలర్ మాత్రమే, సినిమా ఎలా ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

గుళ్లో దేవుడు లేడు : రవీంద్రనాథ్ టాగూర్

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ (1861-1941), సాహిత్యంలో నోబెల్ బహుమతి సాధించిన భారతీయుడిగా మనందరికీ తెలుసు. గీతాంజలి -రచనకు 1913లో ఆ గౌరవం ఆయనకు దక్కింది. ఆయన హేతువాదో, నిరీశ్వరవాదో కాదు. అయినా కూడా, దేవుడి పట్ల ఆయన తన అభిప్రాయం స్పష్టంగానే చెప్పారు. I LOVE THE GOD, BECAUSE HE GIVES ME THE FREEDOM TO DENY HIM. (నేను దేవుణ్ణి ప్రేమిస్తాను. ఎందుకంటే, ఆయనను తిరస్కరించే స్వేచ్ఛ ఆయన నాకు ఇస్తాడు కాబట్టి!) అని మార్మికంగా చెప్పారు. ఇదే విషయం మీద ఆయన రాసిన చిన్న కథను తెలుగులో పొందుపరుస్తున్నాను.

*** *** ***

"గుళ్లో దేవుడు లేడు" అని అన్నాడు సాధువు. రాజుకు కోపం వచ్చింది... "ఏమిటీ? గుళ్లో దేవుడు లేడా? ఏమిటీ? మీరు నాస్తికుడిలా మాట్లాడుతున్నారూ? మహాత్మా! అమూల్యమైన వజ్ర వైడూర్యాలతో పొదగబడిన సింహాసనంపై మెరుస్తున్న ఆ బంగారు ప్రతిమను చూసి కూడా మీరు దేవుడు లేడు అని అంటే నేనేమి చెప్పేదీ?"



డాక్టర్ దేవరాజు మహారాజు

"నిజమే! అది రాచరికపు ఆర్భాటాలతో రాజసంతో విరాజిల్లుతూ ఉంది. కాదనను కానీ, అది ప్రతిమ మాత్రమే! దేవుడు అనేవాడు ఎక్కడా లేడు" సౌమ్యంగా బదులిచ్చాడు సాధువు. రాజుకోపంతో ఊగిపోయాడు. "20లక్షల బంగారు నాణాలు ధారపోసి ఆకాశాన్నంటే అద్భుతమైన ఈ భారీ కట్టడం కట్టించాను కదా? అన్ని ఆచారాలు పాటించాకే సంప్రదాయ బద్ధంగా విగ్రహ ప్రతిష్ఠ చేయించాను కదా? అయినా మీరు గుడిలో దేవుడు లేడని అంటున్నారే? మీ వివేకం ఏమయ్యింది మహాత్మా? ఎందుకు అలా మాట్లాడుతున్నారూ?" కసిగా పెద్ద గొంతుతో అన్నాడు రాజు. అందుకు సాధువు ప్రశాంత వదనంతో ఇలా అన్నాడు.

"ఇదే సంవత్సరం రెండు కోట్ల మంది నీ ప్రజలు కరువులో విలవిల్లాడారే? వేల మంది భిక్షకోసం నీ ఇంటిముందు నిలబడి అర్థించారే. అయినా ఉట్టి చేతులతో నిరాశతో తిరిగి పొయ్యారే-గుర్తుంది కదా? అప్పుడే దేవుడు ఈ ఆలయం వదిలి వెళ్ళిపోయాడు. కష్టకాలంలో తన వారికి అండగా నిలబడని ఓ లోభి నాకు ఇల్లు కట్టిస్తే... అందులో నేను ఎలా ఉండగలనూ? ప్రేమ, కరుణ, అహింసలు లేని చోట నేనెలా ఉండగలనూ?... అంటూ దేవుడు ఈ దేవాలయం వదిలి వెళ్ళిన విషయం నువ్వు గమనించలేదా రాజా..." అన్నాడు సాధువు.

"అవునా? అయితే ఆయన ఎక్కడికి వెళ్ళాడూ?" కంగారుగా అడిగాడు రాజు.

"రహదారికి ఇరువైపులా పడి ఆకలితో తల్లడిల్లుతున్న పేదల వద్దకు పోయాడు. సముద్రపు నురగవలె నువ్వు కట్టించిన గుడి అంతా శూన్యం. అందులో ఇక ఏమీ లేదు. ఏమీ ఉండదు" నింపాదిగా చెప్పాడు సాధువు.

"నువ్వో మోసగాడివని గ్రహించాను. నీకు దేశ బహిష్కరణ శిక్ష విధిస్తున్నాను" అని అరిచాడు రాజు.


"అక్కర లేదు. నేనే నీ రాజ్యం వదిలి వెళుతున్నాను. దయ, మానవత్వం లేని ఈ చోటుని దేవుడే విడిచి వెళ్ళాడు. నువ్వు కట్టించిన గుడినీ, నీ రాజ్యాన్నీ వదిలి వెళ్ళిపోయాడు. మరి, నేను మాత్రం ఇక్కడ ఎలా ఉండగలనూ? నీ సంపదను చూసుకుని మురిసిపోతున్నావ్. అహంకారంతో దేవుణ్ణి వెళ్ళగొట్టిన వాడివి. దయచేసి నీ భక్తిని కూడా వదిలేయ్. బాగుపడతావ్" అని చెపుతూ సాధువు అక్కడి నుంచి కదిలాడు. "దేవుడంటే ప్రతిమ కాదు, సేవా భావం! మానవత్వం!! అవి లేని వాడి దగ్గర నేను మాత్రం ఎందు కుంటానూ?" అని అనుకుంటూ సాధువు వెళ్ళిపోయాడు.

*** *** ***

రవీంద్రుడు విశ్వకవి గనుక, ప్రపంచ స్థాయి రచయిత గనుక, ఆయన చెప్పాలనుకున్నది ఈ కథలో స్పష్టంగానే చెప్పారు. ఎవరైనా అర్థం చేసుకోలేకపోతే అది వారి తప్పు. రవీంద్రుడిది కాదు. 2022 జులై చివరిలో 'నేనంటే ఎవరు?' రచనకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు స్వీకరించడానికి నేను కలకత్తా వెళ్ళినప్పుడు జొరసంకొ -ఠాకూర్ బారి (రవీంద్రుడి ఇల్లు) వెళ్ళి చూశాం. ఇల్లంతా తిరుగుతూ ఉంటే, గదులన్నీ పరిశీలిస్తూ ఉంటే ఒక చిత్రమైన అనుభూతికి లోనయ్యాను. ఆ ఇంట్లో ఆయన పుట్టిన గది, పెరిగి తిరుగాడిన వరండాలు, అతిథులను కలిసే హాలు, రాసుకునే బల్ల, ఆయన పడక గది, దాని పక్కనే ఆయన కన్ను మూసిన గది- చూసే సరికి అవన్నీ అప్పుడే నా కళ్ళముందు జరిగిపోయాయన్న భావన! భావుకతను కాలం అడ్డుకోలేదు కదా? సముద్రంలోంచి విడివడ్డ ఒక నీటి చుక్కవలె నేను బయటికి నడుస్తున్నప్పుడు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఎందుకో బరువెక్కాయి.

ఎవరు రాశారో తెలియదు గానీ, దాదాపు ఇలాంటి కల్పిత కథే మరొకటి ఉంది. కథ కల్పితమే

మన భారతదేశంలోని విద్యా సంస్థల్లో ఇటీవలి కాలంలో ఏం జరుగుతూ ఉందో మనందరికీ తెలుసు. బెంగుళూరు మహానగర పాలక సంస్థ, బెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఆలయం నిర్మించాలని నిర్ణయించింది. విద్యార్థులు తీవ్రంగా నిరసించారు. ఆ స్థలంలో గ్రంథాలయం నిర్మిస్తే విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డిమాండ్ చేశారు. కర్నాటక రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను కాషాయీకరణ చేయాలని కుట్ర చేస్తోందని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయ్యింది.



అయినా, సారాంశం సమాజ వాస్తవికతను ప్రతిబింబించేదే! అది ఇలా సాగుతుంది.

*** *** ***

ఒకసారి దెయ్యం, మనిషీ కలిసి హాయిగా వెన్నెల్లో నడిచి వెళుతున్నారు. వారికి ముందు మరొకరు నడిచి వెళుతున్నారు.

"అదెవరూ?" అని అడిగాడు మనిషి.

"ఇంకెవరూ? నీకు లాంటి ఓ మనిషే! మన ముందు నడుస్తున్నాడు" అంది దెయ్యం. కొద్ది దూరం వెళ్ళాక ముందు నడిచే వ్యక్తి ఆగి, నేలను పరీక్షగా చూసి, ఏదో చేతిలోకి తీసుకుని, గబగబా పరుగులాంటి నడకతో ముందుకు వెళ్ళాడు. అది గమనించిన మనిషి మళ్ళీ అడిగాడు.

"అదేమిటీ? అతనికి అక్కడ ఏదో దొరికింది" అన్నాడు.

"అవును! అతనికి అక్కడ 'సత్యం' దొరికింది" అంది దెయ్యం.

1980లో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో సర్వమత సభలు జరిగాయి. ఇందులో ప్రపంచంలోని పద్నాలుగు మతాలకు చెందిన మతాధికారులు, పీఠాధిపతులు, స్వామీజీలు, పాస్టర్లు, ఇమామ్‌లు అందరూ పాల్గొన్నారు. దేవుడు ఉన్నాడా లేడా అనే విషయం మీద మూడు రోజులు ఏకధాటిగా చర్చలు జరిగాయి. చివరకు ఏకగ్రీవంగా అందరూ తీర్మానించింది ఏమిటంటే... "నమ్మిన వారికి దేవుడున్నాడు. దెయ్యమూ ఉంది - నమ్మనివారికి ఏమీ లేదు"అని! కాబట్టి, గుడి, మసీదు, చర్చి, గురుద్వారా లాంటి అన్ని ప్రార్థనా స్థలాలలో ఈ తీర్మానాన్ని స్పష్టంగా రాసి బోర్డులు పెట్టాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. కానీ, ఒక్కచోట కూడా ఏ ఒక్కరూ అలా ఎందుకు బోర్డులు పెట్టడం లేదు? జనాన్ని ఎందుకు ఆలోచించుకోనివ్వడం లేదూ? మత పెద్దలు ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవాలి!

"దానితో అతనేం చేస్తాడూ?" -మనిషి

"ఏం చేస్తాడూ? తన బంధు మిత్రులకు గొప్పగా చూపించుకుంటాడు" - అని చెప్పింది దెయ్యం. "ఇతను చెబితే వాళ్ళంతా నమ్మేస్తారా?"

దయ్యం పెద్దగా నవ్వింది. "నమ్మినా, నమ్మక పోయినా వాళ్ళంతా కలిసి ఆ సత్యానికి అక్కడ ఓ గుడి కడతారు" అని చెప్పింది.

"గుడి కడితే సత్యం అందులో ఉండి పోతుందా?" అడిగాడు మనిషి అమాయకంగా - దెయ్యం మరింత పెద్దగా నవ్వింది.

"పిచ్చివాడా! నీకు తెలియదేమో. సత్యాన్ని బయట వీధిలో పడేసిన తరువాతే గుళ్ళో ఓ బొమ్మకు ప్రాణ ప్రతిష్ఠ చేస్తారు. అలాఓ శూన్యానికి పూజలు, భజనలు చేస్తుంటారు.

"మరి అప్పుడేమవుతుందీ?"

"ఏమవుతుందంటే... అప్పుడే నా పని మొదలవుతుంది. బయటపడేసిన సత్యాన్ని నేను చేజిక్కించుకుంటాను. దానితో ఇక ఓ ఆట ఆడిస్తాను చూస్కో - లోకంలో మారణ కాండ జరిపిస్తాను. పాలకుల మూర్ఖత్వాన్ని ఉపయోగించుకుని, మతకలహాలు, కొట్లాటలూ, సృష్టిస్తాను. అలా చూపిస్తానన్న మాట నా తడాఖా" అంది దెయ్యం! మనిషి భయకంపితుడయ్యాడు.

*** *** ***

ఈ కథలో మనిషితో కలిసి నడిచే దెయ్యం అంటూ ఏదీలేదు. అది మనిషిలోని వికృత భావనలకు ఒక సంకేతం! మనిషిలో మంచీ చెడూ ఎప్పుడూ కలిసే ఉంటాయి. అందులో అతను దేన్ని ఎప్పుడు ఎలా ఉపయోగిస్తాడన్న దాని మీదే సమాజ క్షేమం ఉంటుంది. ప్రజల జీవితాల్లో శాంతి భద్రతలు ఉంటాయి.

1980లో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో సర్వమత సభలు జరిగాయి. ఇందులో ప్రపంచంలోని పద్నాలుగు మతాలకు చెందిన మతాధికారులు, పీఠాధిపతులు, స్వామీజీలు, పాస్టర్లు, ఇమామ్‌లు అందరూ పాల్గొన్నారు. దేవుడు ఉన్నాడా లేడా అనే విషయం మీద మూడు రోజులు ఏకధాటిగా చర్చలు జరిగాయి. చివరకు ఏకగ్రీవంగా అందరూ తీర్మానించింది ఏమిటంటే... "నమ్మిన వారికి దేవుడున్నాడు. దెయ్యమూ ఉంది - నమ్మనివారికి ఏమీ లేదు"అని! కాబట్టి, గుడి, మసీదు, చర్చి, గురుద్వారా లాంటి అన్ని ప్రార్థనా స్థలాలలో ఈ తీర్మానాన్ని స్పష్టంగా రాసి బోర్డులు పెట్టాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. కానీ, ఒక్కచోట కూడా ఏ ఒక్కరూ అలా ఎందుకు బోర్డులు పెట్టడం లేదు? జనాన్ని ఎందుకు ఆలోచించుకోనివ్వడం లేదూ? మత పెద్దలు ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవాలి! ఇచ్చుకోకపోతే పెద్ద ఎత్తున సర్వమత మహాసభలు నిర్వహించడం అందులో తీర్మానం చేయడం ఎందుకూ? వృథా ప్రయాస? సామాన్య ప్రజలకు ఏదో ఒక సందేశం ఇస్తే కదా ఆ సభల నిర్వహణ సార్థకమైనట్టూ? పురాతన ధార్మిక సంస్థలలో, గుడి, చర్చ్, మసీదు లాంటి ప్రార్థనా స్థలాలలో ఏదైనా అద్భుతం దాగి ఉందంటే... అది మతానిదో, దేవుడిదో కాదు. వాటిని నిర్మించిన మనిషిదే ఆ గొప్పదనం. జనం ఈ సత్యాన్ని గ్రహిస్తే సగం సమస్యలు పరిష్కారమవుతాయి.

"విద్యార్థుల ఇష్టంతోనూ, వారి మేధస్సుతోనూ వారిలో పెరుగుతున్న చైతన్యంతోనూ సంబంధం లేకుండా వారిపై ఒక ముందస్తు లక్ష్యాన్ని రుద్దే విధంగా విద్యాలయాలు ఉండగూడదు. విద్యాలయాల్లో వారికి స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛగా సృజన చేసే అవకాశం ఉండాలి. అంతేగాని, అవి బానిసత్వంతో కూడిన యాంత్రికమైన కచ్చితమైన లక్ష్యాలు సాధించే విధంగా ఉండగూడదు."

- అంటోనియో గ్రాంసి; ఇటాలియన్ మార్క్సిస్టు తత్త్వవేత్త.

మన భారతదేశంలోని విద్యా సంస్థల్లో ఇటీవలి కాలంలో ఏం జరుగుతూ ఉందో మనందరికీ తెలుసు. బెంగుళూరు మహానగర పాలక సంస్థ, బెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఆలయం నిర్మించాలని నిర్ణయించింది. విద్యార్థులు తీవ్రంగా నిరసించారు. ఆ స్థలంలో గ్రంథాలయం నిర్మిస్తే విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డిమాండ్ చేశారు. కర్నాటక రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను కాషాయీకరణ చేయాలని కుట్ర చేస్తోందని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయ్యింది.

"కర్మ నుదిటిరాత, పునర్జన్మ సుకృతం అనే నమ్మకాలు దేశ ప్రగతికి అవరోధం. కులం, మతం ప్రాతిపదికగా గాక, లౌకికవాదం ప్రాతిపదికగా, సమానత్వం ఆధారంగా భారత పౌరులు మెలగాలి" అని సూచించారు. ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య. భారతరత్న సాధించిన ఈ కన్నడి గుడి మాట నేటి ఈ కన్నడ రాష్ట్ర ప్రభుత్వపు చెవికి ఎక్కడం లేదా?

వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.



వెట్టి చాకిరీలో 'పశుమిత్ర'లు

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉంటే వ్యవసాయానికి పశుసంపద వెన్నెముకగా ఉంది. తెలంగాణ ఎట్ ఎ గ్లాన్స్ అధ్యయనం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 2023 నాటికి మూడు కోట్ల యాభై లక్షల పశు సంపద ఉంటుందని అంచనా. రాష్ట్రంలో 70శాతం జనాభా వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారు. పాడి పశువుల పెంపకం చిన్న, సన్నకారు రైతులకు అదనపు ఆదాయ వనరుగా ఉండగా నిరుపేద కూలీలకు ప్రధాన జీవనోపాధి కల్పిస్తోంది. నేడు రాష్ట్రంలో సుమారు 29లక్షల కుటుంబాలు పశుపోషణ పై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు.

పశు సంవర్ధకశాఖ ప్రధాన ఉద్దేశం సమస్త మానవాళికి బలవర్ధకమైన ఆహారంగా పాలు, గుడ్లు, మాంసం అందించడం. వ్యవసాయానికి అనుబంధంగా పశుపోషణ చేపట్టడం ద్వారా పేద, నిరుపేదలకు సంవత్సరమంతా నిలకడైన ఆదాయం లభించేలా చూడటం. ఇందుకోసం గ్రామ స్థాయిలో ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేసి శాస్త్రీయ పద్ధతులలో పశుపోషణ చేపట్టి, అదనపు ఉత్పత్తిని సాధించడం ప్రభుత్వ లక్ష్యం.

జాతీయ వ్యవసాయ కమిషన్ సూచనల ప్రకారం ప్రతీ ఐదువేల పశువులకు ఒక వెటర్నరీ ఉండాల్సి ఉండగా మన రాష్ట్రంలో ఇరవై వేల పశువులకు కూడా లేదు. పశువైద్యం అందుబాటులో లేక రైతులు అవస్థలు పడుతున్నారు. చాలా గ్రామాలలో పశువుల ఆరోగ్యానికి సంబంధించిన సూచనలు, సలహాలు అందుబాటులో లేక పశువులు వ్యాధుల బారినపడి మృత్యువాత పడుతు న్నాయి. దీన్ని నివారించి పశువులకు క్షేత్ర స్థాయిలో ప్రాథమిక వైద్యం అందించడానికి స్వయం సహాయక బృందాలలో చురుకుగా ఉన్న మహిళలను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చి రైతుల ఇంటి ముంగిటే పశు వైద్య సేవలు అందిచడానికి ప్రభుత్వం కేంద్ర గ్రామీణ ఆరోగ్య మిషన్ నిధులతో సెర్ప్ సంస్థ ద్వారా పశుమిత్రలను నియమించింది.



కాసు మాధవి

దేశంలో వ్యవసాయ సంబంధిత ఆర్థికాభివృద్ధిలో ప్రముఖమైన పశు సంపదకు గ్రామ స్థాయిలో పశుమిత్రలు నిరంతరం అందుబాటులో ఉంటారు. వీరు వెనుకబడిన సామజిక తరగతుల పేద మహిళలు. మూగ జీవాలకు కండ్లు, ముక్కు, నోటి నుండి నీరు కారుట, ముట్టి తడి ఆరిపోయి ఉండుట, కుడితి తాగకపోవుట, మేత మేయక పోవుట, నెమరవేయకుండుట, పేడ పలుచగా ఎక్కువ సార్లు వేయుట వంటి లక్షణాలను ఎంతో నైపుణ్యంతో గుర్తించడం తోపాటు పురుగులు పడి చీము నెత్తురు కారుతున్న పశువులను అదుపులోనికి తెచ్చుకొని వాటి గాయాలకు ప్రాథమిక వైద్యం చేస్తారు. పశువులకు సోకే ఇరవై రకాల వ్యాధులకు, వైరస్‌లకు వ్యాక్సిన్లు వేస్తూ ప్రథమ చికిత్స చేస్తారు. వైద్యం చేస్తున్న క్రమంలో వాటి దాడులకు గురవుతూ, పశు వైరస్‌లు అంటుకొని అనారోగ్యానికి గురవుతున్నారు. ఇంతటి ప్రాధాన్యత గల పని చేస్తున్న పశుమిత్రలకు ఎలాంటి వేతనం లేదు. గుర్తింపు కార్డులు లేవు. ఈఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యం లేదు. ప్రమాద బీమాలేదు. యూనిఫాం లేదు. ఇతర మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకోవడం దుర్మార్గం. దేశ ప్రజలందరికీ ఉపాధి చూపవలసిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి స్కీమ్ వర్కర్ల పేరిట కార్మికుల శ్రమను దోచుకోవడం బాధ్యతా రాహిత్యం. ఇతర స్కీమ్ వర్కర్లకు ఇస్తున్నట్టుగా పశుమిత్రలకు కూడా వేతనం నిర్ణయించి బడ్జెట్ కేటాయించాలి.

రైతులకు సబ్సిడీ మీద పశువులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వం పశువుల ఆరోగ్య పరిరక్షణ చేస్తున్న పశుమిత్రలకు వేతనం ఇవ్వకుండా రైతుల వద్దనే సేవా రుసుం వసూలు చేసుకోమనడం సరైందికాదు. ఇది రైతుల నెత్తిన భారం మోపడమే. 'ఆబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అంటున్న ముఖ్యమంత్రి రైతుపై భారం మోపకుండా, పశుమిత్రల పనిని గుర్తించి పనికి తగిన వేతనం చెల్లించే వరకు రైతులను కలుపుకుని పశుమిత్రలు ఐక్య ఉద్యమానికి సిద్ధం కావాలి.

సెల్:9492585106

ప్రజల్లో మత చీలికలు... ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ వ్యూహం

బక్కపల్చటి శరీరం, చారెడంత గోధుమ రంగు కళ్లు వున్న ఆమె... చేతుల మీది గాయాలు కనిపించకుండా శాలువా చుట్టుకుంది. గొంతు మృదువుగా ఉన్నప్పటికీ మనుగడ కోసం చేసిన పోరాటాల లోంచి వచ్చిన గంభీరత ఆమె స్వరంలో ధ్వనించింది. ఆమె ఇలా చెప్పింది... "మా గ్రామం (రామావంద్)లోని సంస్కృత భవన్‌లో సమావేశాలు జరిగేవి. ఆదివారం ప్రార్థనలకు వెళ్లవద్దని అక్కడ హెచ్చరిం చారు. డిసెంబర్ 27న నా భర్తను బైటకు లాగి కొట్టడం మొదలుపెట్టారు. తనను ఫుట్‌బాల్ మాదిరిగా అందరూ వంతులవారీగా తన్నారు. గ్రామ పెద్దలకు బంధువులైన ఆరుగురు మహిళలు నన్ను ఒడిసి పట్టుకున్నారు. మగవాళ్ళు నన్ను నోటికొచ్చినట్లు తిడుతూ, నాకు గుణపాఠం నేర్పమని వారికి చెప్పారు. నా జుట్టు పట్టుకుని పీకారు. నా తల మీద పదే పదే కొట్టారు. అంటితో ఆగక తలను నేలకేసి కొట్టారు. ఈ ఘర్షణలో నా జాకెట్ చిరిగిపోయింది. మా గ్రామంలో క్రీస్తును నమ్మిన పదకొండు మంది మహిళలు, ఒక యువకుడితో సహా అందరూ ఇలాంటి హింసను ఎదుర్కొన్నారు. మీరు ప్రశాంతంగా బతకాలను కుంటే మా సమాజానికి తిరిగి రండి ('ఘర్ వాపస్') అన్నారు. నేను ఎలాంటి తప్పు చేయలేదు. ప్రార్థనలు మాత్రమే చేశానన్నాను". ఆమెకు సంబంధించి ఎఫ్‌ఐఆర్ నమోదైంది. కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు.



బృందా కరత్

ఉత్తర బస్తర్‌లోని కంకేర్, కొండగావ్, నారాయణపూర్ జిల్లాల్లోని క్రైస్తవ సమాజానికి చెందిన 500 ఆదివాసీ కుటుంబాలలో ఆమె కుటుంబం కూడా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో, గత ఏడాది అక్టోబర్ నుంచి తమపై జరిగిన మూకుమ్మడి దాడుల కారణంగా వారు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రతినిధి బృందంతో కలిసి ఇటీవల బాధిత ప్రాంతాలకు వెళ్లినప్పుడు మహిళల మీద జరిగిన అత్యంత క్రూరమైన దాడుల గురించి చాలా తక్కువగా పేర్కొన్నారు. డిసెంబరులో 1,500 మంది ప్రజలు తమ ఇళ్లను విడిచిపెట్టి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాలు, చర్చిలు, బంధువులు-స్నేహితుల ఇళ్లలో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. 200 మందికి పైగా ఇప్పటికీ తిరిగి స్వగ్రామాలకు రాలేకపోయారు. నారాయణపూర్‌లోని ప్రధాన చర్చి, "ప్రార్థన గదులు"తో సహా ఇతర జిల్లాల్లోని చర్చిలను ధ్వంసం చేశారు. కొన్ని చోట్ల దగ్ధం చేశారు. ఇళ్లను పగలగొట్టి దోచుకున్నారు. నారాయణపూర్ చర్చిపై దాడి కేసుకు సంబంధించి అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు, ఇతర స్థానిక నాయకులు ఉన్నారు.

మత మార్పిళ్లకు వ్యతిరేకంగా భజరంగ్ దళ్, విహెచ్‌పి వంటి ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థల నేతృత్వంలోని "ఘర్ వాపసీ" ప్రచారం కొత్తదేమీ కాదు. తేడా ఏమిటంటే ఈసారి 'జన్ జాతి సురక్షా మంచ్' (జెఎస్ఎం) వంటి వేదికలను సృష్టించడం ద్వారా, మత మార్పిళ్ల నుంచి తమ సంప్రదాయాలను రక్షించుకోడానికి ఆదివాసీలు స్వయంగా లేవనెత్తిన ఒక ఆకస్మిక ఉద్యమంగా దీనిని చూపించారు. అయితే ఇది అలాంటిది కాదు.

నవంబర్ మొదటి వారంలో, జెఎస్ఎం చేసిన నిరసన ప్రదర్శనకు ఆ ప్రాంతానికి చెందిన మాజీ బీజేపీ ఎమ్మెల్యే, గిరిజన నేత నాయకత్వం వహించారు. కామెర్ల వ్యాధితో మరణించిన 55ఏండ్ల ఆదివాసీ క్రైస్తవ మహిళ చైతీ బాయి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తమ సొంత భూమిలో పూడ్చిపెట్టాలని డిమాండ్ చేస్తూ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. గ్రామంలో ఒక క్రైస్తవుని ఖననం చేయడం 'గ్రామ దేవతకు కోపం తెప్పిస్తుంది. గ్రామాన్ని నాశనం చేస్తుంది' అని చెప్పుకొచ్చాడు. చైతీ బాయి కుటుంబానికి ఎంతగా బెదిరింపులు వచ్చాయంటే... వారు గ్రామం విడిచి వెళ్లిపోయేంతగా. మరుసటి రోజు రాత్రి అతని అనుచరులు సమాధిని తవ్వి ఆమె మృతదేహాన్ని బయటకు లాగారు. ఇలాంటి చట్టవిరుద్ధమైన, అనాగరికమైన చర్యపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా మృతదేహాన్ని తీసుకెళ్లి 100కిలోమీటర్ల దూరంలోని క్రైస్తవ శ్మశానవాటికలో పాతిపెట్టింది. దీంతో జెఎస్ఎం ఇటువంటి మరిన్ని చర్యలకు పాల్పడేందుకు



ఊతమిచ్చినట్లయింది. దాంతో క్రైస్తవుల మీద హింసాత్మక దాడులు మరింత పెరిగాయి.

ఇలాంటి చర్యలకు ఆదివాసీ సంస్కృతుల రక్షణకు ఎటువంటి సంబంధం లేదు. చనిపోయినవారిని ఆదివాసీలు పాతిపెడతారు. చనిపోయినవారిని క్రైస్తవులు తమ స్వంత భూమిలో పాతిపెట్టినప్పుడు... భారతదేశంలో ఆదివాసీలు నివసించే ఏ ప్రాంతంలోనూ సమస్య కాలేదు. ఇది ఆదివాసీ సంస్కృతులను హిందుత్వీకరించేందుకు తయారు చేసిన ఎజెండా మాదిరిగా కనిపిస్తోంది.

ఛత్తీస్‌గఢ్‌లో 2006లో అప్పటి బీజేపీ ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిళ్లకు వ్యతిరేకంగా ఒక చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే ప్రస్తుతం మత మార్పిళ్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారానికి భిన్నంగా... బలవంతంగా మత మార్పిడి చేసినట్లుగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. మనస్సాక్షి స్వేచ్ఛకు రాజ్యాంగం కల్పించిన హక్కుపై దాడి జరుగుతోంది.

ఆదివాసీ ప్రాంతాలలో దేవాలయాలు నిర్మించబడుతున్నాయి. కీర్తనలు, భజన మండళ్లు నిర్వహించబడుతున్నాయి. ఆదివాసీ విశ్వాసాలు, సంస్కృతులకు దూరంగా విగ్రహారాధనకు అనుసంధానించబడిన ఆచారాలు బహిరంగంగా ప్రచారం చేయబడుతున్నాయి. ఆదివాసీ సంప్రదాయాల దృష్టి కోణం నుండి చూసినట్లయితే వాటిని వారి మీద రుద్దినట్టుగా పరిగణించవచ్చు. మత మార్పిడికి ఏర్పాటు చేసినట్టు భావించవచ్చు. ఆదివాసీలలోని క్రైస్తవ విశ్వాసులను "ఇంటికి తిరిగి" రమ్మని బెదిరించినప్పుడు, ఏ ఇంటిని సూచిస్తారు? ఇతర మతాల నుండి వేరుగా ఉన్న ఆదివాసీల నమ్మకాలు, విశ్వాసాలను సూచించడానికి వీలుగా జనగణన పత్రంలో "సర్నా, ఆదివాసి" కాలమ్‌ను జోడించాలన్న తీర్మానాన్ని జార్ఖండ్‌లోని జెఎంఎం ప్రభుత్వం నేతృత్వంలోని అసెంబ్లీ ఆమోదించింది.

రెండు ఇనుప ఖనిజం ప్రాజెక్టులకు వ్యతిరేకంగా నారాయణపూర్‌లోని ఆదివాసీలు పోరాడుతున్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా గ్రామసభల అనుమతి లేకుండానే ఈ ప్రాజెక్టులను తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు నిలిపివేసిన ఒడిశా నియమ్‌గిరి ప్రాజెక్టు మాదిరిగానే... ఈ ప్రాజెక్టులు ఆదివాసీలు పవిత్రమైనవిగా భావించే ప్రాంతాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. దీనిపై జన్ జాతి సురక్షా మంచ్ మౌనంగా ఉంది. ఘర్ వాపసీ ప్రచారం ద్వారా... గ్రామసభ అనుమతి లేకుండా గ్రామాల్లోకి క్రైస్తవ పాస్టర్ల ప్రవేశాన్ని నిషేధించే తీర్మానాలను ఆమోదిస్తున్నారు. తద్వారా గ్రామసభ హక్కును వక్రీకరిస్తున్నారు.

ఈ ఏడాది చివర్లో రాష్ట్ర ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో... ప్రజల మధ్య చీలికలు సృష్టించి లబ్ధి పొందాలన్న బీజేపీ సహజమైన వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఆ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఒక్క మంత్రిని కూడా పంపని, ఒక్క బాధిత కుటుంబానికి కూడా నష్టపరిహారం అందించని కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ఏం చెప్పాలి? చర్చిపై రాళ్ల దాడిలో ఒక పోలీసు అధికారి గాయపడిన తర్వాత మాత్రమే అరెస్టులు జరిగాయి. మహిళలతో సహా బాధితులు ఎన్ని ఫిర్యాదులు చేసినా, కొన్ని కేసుల్లో ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసినా వారెవరినీ అరెస్టు చేయలేదు. నారాయణపూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కూడా. సరిగ్గా బాధితులకు అత్యవసరమైన సందర్భాలలో ఆయన కనిపించకుండా తప్పుకున్నారు. భారత దేశాన్ని ఏకం చేసే మార్గం ఇదేనా?

ఈ ఏడాది చివర్లో రాష్ట్ర ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో... ప్రజల మధ్య చీలికలు సృష్టించి లబ్ధి పొందాలన్న బీజేపీ సహజమైన వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఆ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఒక్క మంత్రిని కూడా పంపని, ఒక్క బాధిత కుటుంబానికి కూడా నష్టపరిహారం అందించని కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ఏం చెప్పాలి?

చర్చిపై రాళ్ల దాడిలో ఒక పోలీసు అధికారి గాయపడిన తర్వాత మాత్రమే అరెస్టులు జరిగాయి. మహిళలతో సహా బాధితులు ఎన్ని ఫిర్యాదులు చేసినా, కొన్ని కేసుల్లో ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసినా వారెవరినీ అరెస్టు చేయలేదు. నారాయణపూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కూడా. సరిగ్గా బాధితులకు అత్యవసరమైన సందర్భాలలో ఆయన కనిపించకుండా తప్పుకున్నారు. భారత దేశాన్ని ఏకం చేసే మార్గం ఇదేనా?

- 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సౌజన్యంతో

రోగనిరోధక శక్తిని పెంచుతాయి



మారుతున్న సీజన్‌తో చాలా మంది దగ్గు, జలుబు, వైరల్ ఫీవర్, అలర్జీ వంటి అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. బలహీనమైన రోగనిరోధక శక్తి కారణంగా ఇటువంటి సమస్యలు తలెత్తుతాయి. దీన్ని నివారించడానికి మన రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం. మన శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సీజనల్ పండ్లు, కూరగాయలను తీసుకోవడం చాలా అవసరం. సీజన్ మారుతున్న కొద్దీ మిమ్మల్ని ఇబ్బంది పెట్టే జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే కొన్ని పండ్లు మీకు మేలు చేస్తాయి. అందుకే మీరు తినే ఆహారంలో ఈ ఐదు పండ్లను చేర్చుకోవడం వల్ల మీ రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు. అంతే కాదు బరువు నియంత్రణలో కూడా ఇవి చాలా సహాయపడతాయి. ఇంతకీ ఆ పండ్లు, వాటి ప్రయోజనాలేంటో చూద్దాం...

బొప్పాయి: అన్ని సీజన్లలో చాలా సులభంగా లభించే పండ్లలో బొప్పాయి పండు ఒకటి. ఈ పండును ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండు బరువు నియంత్రణకు కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మంచి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

స్ట్రాబెర్రీ: స్ట్రాబెర్రీ వసంత రుతువులో ఉత్తమ పండుగా పరిగణించబడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అదనంగా స్ట్రాబెర్రీలు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

బ్లాక్‌బెర్రీ: బ్లాక్‌బెర్రీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. బ్లాక్‌బెర్రీ మెదడు ఆరోగ్యానికి మంచిది. అంతేకాకుండా బ్లాక్ బెర్రీ శరీరంలోని జీవక్రియను వేగవంతం చేయడంలో, మధుమేహం లక్షణాలను నియంత్రించడంలో ప్రభావవంతంగా పని చేస్తుంది.

చెర్రీస్: శక్తిని పెంచడంలో, నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో, మన మనసును విశ్రాంతిగా ఉంచడంలో చెర్రీస్ ఉపయోగపడతాయి. అంతేకాకుండా చెర్రీస్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో రక్తంలో యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

నారింజ: సాధారణంగా మనలో చాలామంది చలికాలంలో చలి కారణంగా ఈ పండ్లను తినరు. అయితే ఆరెంజ్ శీతాకాలపు పండు. నారింజలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి.

ఇట్ల చేద్దాం



కండ్ల కింద నల్లటి వలయాలను తొలగించేందుకు దోసకాయ ఉత్తమమైనది. దోసకాయ ముక్కలు లేదా తురుము కనురెప్పల మీద పది నిమిషాల పాటు ఉంచండి. దీన్ని రోజుకు ఎన్ని సార్లు రిపీట్ చేసిన కూడా పర్వాలేదు. కండ్ల చుట్టూ ఉన్న నల్లటి మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది.

బిజినెస్ ఉమెన్

నెదురుగొమ్ముల శిల్ప... కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు... తరతరాలకి తరగని సిరులవుతారు.. అన్న మాటలను అక్షరాలా నిజం చేసిన మహిళా పారిశ్రామికవేత్త. రాళ్ళలో నిదురపోతున్న బొమ్మలకు ప్రాణం పోసే వ్యక్తి. పట్టు పురుగులను పెంచి పట్టుదారం తీసే శిల్పి. పేరుకు తగినట్టుగా తన జీవనాన్ని అద్భుతంగా మలుచుకొని అనతి కాలంలోనే అందరి మన్ననలకు పాత్రురాలైన ఆమె విజయ ప్రస్థానం నేటి మానవిలో...

దృష్టిపెడితే చాలు ఏదైనా సాధించొచ్చు



శిల్ప తల్లితండ్రులు నిర్మల, పొనుగోటి వెంకటేశ్వరరావు. వీరి స్వస్థలం సూర్యాపేట. భర్త నెదురుగొమ్ముల రవీందర్ రావు. వీరికొక పాప లక్ష్మీ శివాని. రైతు కుటుంబంలో పుట్టిన శిల్ప పల్లెటూరు వాతావరణంలో పెరిగి డిగ్రీ వరకు చదివారు. మొదట్లో చీరల వ్యాపారం చేసారు. ఇంకా ఏదో చేయాలనే తపన తనలో ఆరాటపెడుతుండగా భిన్నంగా చేయగలిగిన వ్యాపారాలేమిటి అన్న దిశలో తన ఆలోచనలను కొనసాగించారు. డెయిరీ పెట్టుకుందామా అనుకున్నారు. అది నడపడం కొంచం కష్టమనిపించింది. అప్పట్లో ఈమో ఫామ్స్ నడుస్తున్నాయి. ఒక ఫామ్ తీసుకుని మనం ఏదైనా చేయగలమా అని భర్తతో కలిసి బాగా ఆలోచించారు.

స్వయంగా పరిశీలించి

చుట్టు పక్కల గ్రామాల్లో ఫామ్స్‌లో ఎవరెవరు ఏమేమి చేస్తున్నారో ముందుగా పరిశీలించారు. అక్కడ కొందరు సెరికల్చర్ చేయడం శిల్ప దృష్టిని బాగా ఆకట్టుకుంది. పట్టుపురుగుల పెంపకం, వాటి నుంచి పట్టును వెలికి తీసే ప్రక్రియను సెరికల్చర్ అంటారు. సెరికల్చర్ చాలా దేశాల్లో ముఖ్యమైన దేశీయ పరిశ్రమ. ఈ పెంపకం ఎలా జరుగుతుందో తెలుసుకునేందుకు స్వయంగా ప్రతిరోజూ పట్టుపురుగుల పెంపకం చేస్తున్న ప్రాంతాలకు వెళ్ళి బాగా పరిశీలించి క్షుణ్ణంగా పరిశీలించేవారు. ఒక రైతు తన పొలంలో ఈ పెంపకంతో నెలకు లక్షరూపాయలు సంపాదించడం చూసాక మొదట కొన్ని ఎకరాల భూమి ఈ పెంపకానికి కావలసిన ప్రధానమైన వనరుగా భావించారు. వెంటనే సూర్యాపేట చుట్టుపక్కల గ్రామాల్లో కొన్ని ఎకరాలు స్థలం సేకరించే పనిని ప్రారంభించారు.

శిక్షణ తీసుకుని

తిమ్మాపురంలో తొమ్మిది ఎకరాల స్థలం కొనుగోలు చేసి తమ వ్యాపారం ఆ గ్రామం నుంచే మొదలు పెట్టారు. మొదట ఆ భూమి మల్బరి సాగుకు అనుకూలంగా ఉందో లేదో అని సాయిల్ టెస్ట్ చేయించారు. వ్యాపారం చేయాలనే సంకల్పం బలంగా ఏర్పరచుకున్నాక పనితనం, పట్టుదల కలిగిన శిల్ప అందులో నైపుణ్యాలను ఆకళింపు చేసుకోవాలనుకున్నారు. మల్బరి సాగు, పట్టుపురుగుల పెంపకం ఎలా చేయాలో బెంగుళూరుకు వెళ్ళి శిక్షణ తీసుకున్నారు. ఇందుకు వి హబ్ అనే సంస్థ వారు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు శిల్పకు అకౌంటింగ్, మార్కెటింగ్, బ్యాంకింగ్ వంటి అంశాలపై అవగాహనకు, క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి తోడ్పడ్డాయి.

తెలంగాణలో మొదటి మహిళగా...

రెండు ఎకరాల పొలంలో నెలకు 60 నుంచి 70 వేల వరకు సంపాదించ వచ్చని గ్రహించిన శిల్ప స్వయంగా కొన్నాళ్ళు మల్బరి మొక్కల పెంపకం చూసి పట్టుపురుగుల పెంపకం మొదలు పెట్టారు. 2014లో మొదలు పెట్టిన మొదటి సాగులో శిల్పకు వచ్చిన మొదటి లాభం నలభై వేలు. తర్వాత క్రమంగా పెంపకాన్ని దశల వారీగా పెంచుకుంటూ వచ్చారు. పట్టు పరిశ్రమలో ఛాకీ ప్రధాన ఘట్టం. ఉష్ణోగ్రత, తేమ, పారిశుధ్యం వీటిని గమనిస్తూ ఉండాలి. నాణ్యమైన మల్బరీ ఆకులను పట్టుపురుగులకు ఆహారంగా ఇవ్వాలి. ఇందుకోసం ఆటోమేటిక్ రీలింగ్ మిషన్ అవసరం ఎంతైనా ఉంది. ఈ మెషీన్‌ని ప్రభుత్వ సబ్సిడితో కొనుగోలు చేసిన తెలంగాణలోనే మొదటి మహిళ శిల్ప.

ఒక ఛాలెంజింగా...

ఒక తల్లి తన పిల్లలను సరైన పోషక పదార్థాలు పెట్టి పెంచితే ఆరోగ్యవంతంగా బిడ్డ ఎలా ఎదుగుతుందో అలాగే పట్టుపురుగులను కూడా నాణ్యమైన మల్బరీ ఆకులను దశలవారీగా అందజేస్తూ, ఎటువంటి తేడా లేకుండా తగిన ఉష్ణోగ్రత మధ్య పెంచితే మంచిగా ఎదుగుతాయి. దానికోసం రేరింగ్ షెడ్ ఏర్పాటు చేయాలి. పట్టుపురుగులకు వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలి. ఛాకీ పద్ధతి ద్వారా పట్టుపురుగులను పెంచి పట్టుగూళ్ళు అల్లడానికి అనువైన స్థలం, వాతావరణం, వెలుతురు అందించాలి. అప్పుడే సరైన పట్టుగూళ్ళు చేతికి వస్తాయి. మార్కెట్‌కి పంపేటపుడు కూడా గూళ్ళు చెదరకుండా పంపాలి. ఇక తగిన ధరను అందుకోవడంతో ప్రక్రియ ముగుస్తుంది. అన్ని దశలలో అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ తగిన చర్యలు చేపట్టాలి. ఇంత కష్టాన్ని తన రోజు వారి జీవితంలో భాగం చేసుకుని భర్త సహాయ సహకారాలతో పనిచేస్తుంది శిల్ప. ఈ మొత్తం ప్రక్రియలో



కావలసిన చోట పనివాళ్ళను పెట్టుకుని వారికి జీతాలు ఇస్తూ ఒక ఛాలెంజింగా పట్టుపురుగుల పెంపకాన్ని కొనసాగిస్తున్నారు శిల్ప.

మహిళలు ముందుకు వస్తే...

"మగవారు రైతులుగా పంటలను పండిస్తున్నారు. మల్బరీ సాగులో పట్టుపురుగుల పెంపకంలో పట్టుగూళ్ళ తయారీ ద్వారా నేను మహిళా రైతుగా, రైతే రాణిగా నిలబడ్డాను. నాలాగా మరికొందరు మహిళలు ముందుకు వస్తే వారికి పట్టుపురుగుల పెంపకంలో మెళుకువలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తాను" అంటూ ఎంతో ఉత్సాహంగా చెబుతున్నారు శిల్ప. ఆమె పనితనాన్ని ప్రశంసిస్తూ ఎన్నో అవార్డులు ఆమెను వెదుక్కుంటూ వచ్చాయి. ఉత్తమ CRC అవార్డు, ఉత్తమ రైతు, రైతు మిత్ర అవార్డులను మహిళా రైతుగా సెరికల్చర్ చేస్తూ శిల్ప అందుకున్నారు.

సమయం వృధా చేసుకోవద్దు

సేంద్రీయ పద్ధతిలో పట్టుపురుగులను పెంచి పట్టుదారం ఉత్పత్తికి దోహదం చేసే ఎస్.ఆర్. సిల్క్ నిర్వహణలో శిల్ప నైపుణ్యం కొత్తగా పట్టుపురుగుల పెంపకం చేపట్టే వారందరికీ మార్గదర్శకం. మహిళలు ఏ రంగంలో నైనా రాణించగలరు అని నిరూపిస్తూ పట్టుపురుగుల పెంపకంలో తనదైన విశిష్ట స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. పనిచేయాలన్న ఉత్సాహం, సాధించాలన్న పట్టుదలతో పాటు టీవీలు చూస్తూ సమయం వృధా చేయకుండా సమాజానికి పనికొచ్చే పనులపై దృష్టి పెడితే మనం ఏదైనా సాధించవచ్చంటారు శిల్ప.

వి హబ్ కృషి గొప్పది

శిల్ప జీవనం స్ఫూర్తిదాయకం. మహిళలకు చిన్న వయసులోనే పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్న వి హబ్ వారి కృషి ఎంతో గొప్పది. పట్టుపురుగుల పెంపకంలో నాణ్యమైన పట్టుదారం అందించే పట్టుగూళ్ళ తయారీ పరిశ్రమ సర్వదా ప్రశంసనీయం. శిల్ప ఏర్పరిచిన బాటలో మరెందరో మహిళలు ముందుకు సాగి పట్టుపురుగుల పెంపకంలో మంచి అభివృద్ధిని సాధించాలని మనసారా కోరుకుందాం.

- డా. సమ్మెట విజయ



నా కంటూ ఓ గుర్తింపు

"మొదట చేసిన చీరల వ్యాపారం నాకు మాత్రమే సంతృప్తి నిచ్చింది. కానీ పట్టు పురుగుల పెంపకం నాతో పాటు మరికొందరికి జీవనోపాధిని ఇవ్వగలిగాననే సంతృప్తిని ఇచ్చింది. అలాగే పట్టుపురుగుల పెంపకం ద్వారా మహిళా పారిశ్రామిక వేత్తగా నాకంటూ ఓ గుర్తింపు తెచ్చి పెట్టింది. అన్నిటికీ మించి అంతులేని ఆత్మవిశ్వాసాన్ని నాలో నింపింది. పట్టుపురుగుల పెంపకంలో కొనసాగాలని నిర్ణయించుకున్న తర్వాత ప్రభుత్వ సహకారం లభించింది. ఆటోమేటిక్ రీలింగ్ మెషీన్ కొనుగోలు చేసినపుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇవ్వడంతో ఆకులను కత్తిరించడం మరింత సులభమైంది" అంటారు శిల్ప.

బ్రెయిలీ లిపిలో కేసీఆర్ జీవిత చరిత్ర..

- ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ కే.వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సంక్షిప్త జీవిత చరిత్రను బ్రెయిలీ లిపిలో ముద్రించారు. అంధుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని రాష్ట్ర మంత్రి కేటీఆర్ గురువారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన అంధులతో ఆయన ఆ పుస్తకాన్ని చదివించుకుని అందులోని విశేషాలను తెలుసుకున్నారు. కేసీఆర్ బాల్యం, విద్యాభ్యాసం, రాజకీయ జీవితం, ఆయన అలంకరించిన పదవులు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం, సీఎంగా ఆయన పాలన, తెలంగాణలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు తదితరాంశాలను ఆ పుస్తకంలో పొందుపరిచినట్టు వాసుదేవరెడ్డి ఈ సందర్భంగా కేటీఆర్‌కు వివరించారు. మంత్రి మాట్లాడుతూ... దేశంలోనే కేసీఆర్ గొప్ప నాయకుడనీ, ఆయన చరిత్రను భావి తరాల వారిని తెలపాల్సిన అవసరముందని చెప్పారు. అంధులకు కూడా ఆయన చరిత్రను తెలిపే విధంగా బ్రెయిలీ లిపిలో పుస్తకాన్ని తీసుకురావటం అభినందనీయమన్నారు. అంధ విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా కేటీఆర్ దృష్టికి తీసుకుపోయారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానంటూ ఆయన వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి, కార్పొరేషన్ల చైర్మెన్లు బాలమల్లు, వేణుగోపాలచారి, సతీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, ప్రభాకర్, పూల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జీవితాన్ని చదవండి

(మొదటిపేజీ తరువాయి)

అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దేశ యువతకు భగత్‌సింగ్ రోల్ మోడల్ అని అన్నారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల గురించి చాలా మందికి తెలియదనీ, వాటిని నేటి యువతకు తెలియజేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో విప్లవయోధుల పాత్ర కీలకమన్నారు. వారి త్యాగాలు మరువలేనివని శ్లాఘించారు. మానవాళి విముక్తి కోసం కృషి చేస్తున్నది కమ్యూనిస్టులేనని ఈ సందర్భంగా తమ్మినేని పునరుద్ఘాటించారు.

ప్రాజెక్టులను పరిశీలించిన పంజాబ్ సీఎం భగవంత్‌సింగ్‌మాన్

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని కొండపోచమ్మ ప్రాజెక్టును పంజాబ్ సీఎం భగవంత్ సింగ్‌మాన్ గురువారం పరిశీలించారు. రాష్ట్రంలో భూగర్భ జలాల పరిరక్షణ చర్యలను అధ్యయనం చేసేందుకు పంజాబ్ సీఎం నేతృత్వంలోని అధికారుల బృందం సిద్ధిపేట జిల్లాలో పర్యటించింది. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు రిజర్వాయర్ల గురించి సీఎం భగవంత్ సింగ్‌మాన్‌కు వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన జలవనరుల పథకాలను మ్యాప్‌లు, చార్టులతో వివరించారు. కాళేశ్వరం నుంచి 618 మీటర్ల ఎత్తులో కొండపోచమ్మ సాగర్ ఉందని, 15 టీఎంసీల సామర్థ్యంతో ఈ రిజర్వాయర్ నిర్మించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టు 2,85,280 ఎకరాలకు సాగునీటిని అందిస్తుందని తెలిపారు. అనంతరం ఎర్రవల్లి- నరసన్నపేట గ్రామాల మధ్యలో చెక్‌డ్యాంను పంజాబ్ సీఎం పరిశీలించారు. గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా పంజాబ్ సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం భూగర్భ జలాల పరిరక్షణకు అనేక చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణలో మిషన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యాంల నిర్మాణం పనులు బాగున్నాయని కితాబిచ్చారు. ఆయన వెంట గడ అధికారి ముత్యంరెడ్డి, ఆర్డీవో విజయేందర్ రెడ్డి, దత్తత గ్రామాల సర్పంచ్ మొండి భాగ్యబిక్షపతి, మాధవి రాజిరెడ్డి, ఎంపీటీసీలు గోలినేందర్, ధనలక్ష్మి కృష్ణ, మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి తదితరులున్నారు.

కూలుస్తాం.. పేలుస్తామంటే... డిపాజిట్ కూడా రాదు

- బీబీసీపై ఐటీ దాడులు దారుణం : హరీశ్ రావు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

కూలుస్తాం.. పేలుస్తామని చిల్లర మాటలు మాట్లాడితే ప్రతిపక్షాలకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టులు, సచివాలయం నిర్మిస్తుంటే.. వాటిని పేల్చేస్తాం కూల్చేస్తాం అని ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని విమర్శించారు. పునాదులు వేసేవారి వెంట ఉంటారో.. కూల్చేవారి వెంట ఉంటారో ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని సైదాపురం సమీపంలో

నిర్మించనున్న 100 పడకల ఆస్పత్రికి గురువారం మంత్రి తన్నీరు హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఐదు ఎకరాల విస్తీర్ణంలో రూ.35 కోట్లతో ఆస్పత్రిని నిర్మించనున్నారు. అనంతరం యాదగిరిగుట్టలో బీఆర్‌ఎస్ ఆలేరు నియోజకవర్గ సమావేశం డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కోసం బడ్జెట్లో రూ.1000 కోట్లు కేటాయించామని, ఇప్పటికే 9 నోటిఫికేషన్లు విడుదల చేశామని చెప్పారు. ఇది చూసి ఓర్వలేని బీజేపీ నాయకులు ఉద్యోగాలు ఇవ్వడం కూడా కుట్ర అని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. యాదగిరిగుట్ట ప్రజలకు ఒకరోజు ముందే 100 పడకల ఆస్పత్రి ద్వారా కేసీఆర్ జన్మదిన కానుక అందిందని చెప్పారు. నల్లగొండ జిల్లాలో పెద్ద పెద్ద నాయకులు ఉన్నా గతంలో ఒక్క మెడికల్ కాలేజ్ కూడా ఏర్పాటు చేయలేదని, తాము ఇప్పటికే రెండు మెడికల్ కాలేజీలు స్థాపించామని త్వరలోనే యాదాద్రిలో కూడా ప్రకటిస్తామన్నారు. తెలంగాణలో లక్ష జనాభాకు ప్రస్తుతం 19 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయనీ, దేశంలో ఇలా ఏ రాష్ట్రంలోనూ లేవన్నారు. యాదాద్రిని భూలోక వైకుంఠంగా నిర్మించారని కొనియాడారు. ఆలేరు నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఆలేరుకు సాగునీరు రప్పిస్తామన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు యాదగిరిగుట్టలో ఆస్పత్రిని మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆస్పత్రికి శంకుస్థాపన కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆర్డీఓ భూపాల్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మెన్ బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేశం పరువు పోతున్నది

బీబీసీపై ఐటీ రైడ్ చేయడం దారుణమని, ఇది చూసి జనం నవ్వుకుంటున్నారని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. బీబీసీ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థ అని, ఆ సంస్థపై దాడి చేసి దేశం పరువు తీసేలా కేంద్రం వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



బీబీసీలో ఒక వార్త వచ్చిందని తెల్లారి ఐటీ దాడులు చేయించారని, ప్రపంచం ముందు దేశం పరువు పోతున్నదని అన్నారు.. నాయకులకు ఓపిక, సమాధానం చెప్పే శక్తియుక్తులు ఉండాలని, ఇలా దాడులు సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ఐటీ, ఈడీలను తోలుతా అంటే దేశం పరువు పోదా? అని ప్రశ్నించారు

యాదాద్రీశున్ని దర్శించుకున్న మంత్రి దంపతులు

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని మంత్రి హరీశ్‌రావు దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. గర్భాలయంలో దర్శనానంతరం ఆశీర్వచనం చేసి ప్రసాదాలను అందజేశారు.

త్రిపురలో భారీ పోలింగ్



(మొదటిపేజీ తరువాయి)

జారీ చేశారు. మొత్తం 60 అసెంబ్లీ స్థానాలకు రాష్ట్రవ్యాప్తంగా 3337 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ జరిగింది. వీటిలో 1100 పోలింగ్ స్టేషన్ల సున్నితమైనవి కాగా 28 సమస్యాత్మకమైనవిగా గుర్తించి తగిన ఏర్పాట్లను చేశారు. వివిధ పార్టీల నుంచి మొత్తం 259 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. రాష్ట్రంలో మొత్తం 28.13 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 13.99 లక్షల మందికి పైగా ఉండగా, పురుష ఓటర్లు 14.15 మందికి పైగా ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మానిక్ సాహా బొరోదోవాలి నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. ఆయనపై ఆశిశ్ కుమార్ సాహను కాంగ్రెస్ నిలిపింది.

బీజేపీ బెదిరింపులు.. లెఫ్ట్ నాయకులపై దాడులు

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. అధికార బీజేపీ నాయకులు ప్రజలు, ప్రతిపక్ష నాయకులపై బెదిరింపులు, దాడులకు దిగారు. సెపాహిజల జిల్లాలోని బొక్సానగర్‌లో కొంత మంది గుర్తితెలియని వ్యక్తులు సీపీఐ(ఎం) స్థానిక కమిటీ కార్యదర్శిపై దాడికి దిగారు. ఆయనకు గాయాలు కావడంతో దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. గోమతి జిల్లాలో సీపీఐ(ఎం) పోలింగ్ ఏజెంట్లను తీవ్రంగా కొట్టారు. పశ్చిమ త్రిపుర జిల్లాలో సీపీఐ(ఎం) అభ్యర్థి పవిత్రకర్ పోలింగ్ ఏజెంట్‌కు సంబంధించిన వాహనాన్ని కాషాయమూకలు ధ్వంసం చేశాయి. బీజేపీ దాడిలో గాయపడిన సీపీఐ(ఎం) కార్యకర్తలు చందందాస్, షిపాన్ మజుందార్‌లను ఆస్పత్రిలో చేర్చారు. రాత్రి పేలుడు పదార్థాలను పేల్చి ఓటర్లలో భయాందోళనలు రేపేందుకు బీజేపీ సభ్యులు ప్రయత్నించారు.

బిషాల్‌గఢ్, శాంతిర్‌పూర్, రాంనగర్, ధన్‌పూర్, బముతియా, సూర్యమీనగర్, బ్రజాలాలో బీజేపీ సభ్యులు ఓటర్లను బెదిరించే ప్రయత్నం చేశారు. బీజేపీ బెదిరింపులకు ఓటర్లు భయపడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చాలా చోట్ల దాడి చేసిన వారిపై ఓటర్లు నేరుగా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

రూ. 45 కోట్ల విలువైన వస్తువులు స్వాధీనం : ఈసీ

ప్రచారం సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో డబ్బు, మద్యం, మత్తు పదార్థాలు సహ రూ. 45 కోట్ల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు ఎన్నికల సంఘం తెలిపింది. హెలికాప్టర్లు, విమానాల్లో త్రిపురకు అక్రమంగా డబ్బు తరలిస్తున్నారని ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే స్వాధీనం చేసుకున్న ఉచితాలు 20 రెట్లు ఎక్కువని ఎన్నికల సంఘం తెలిపింది. సూర్యమణినగర్‌లో బీజేపీ కార్యకర్తలు 26,28,29 బూత్‌లపై దాడికి ప్రయత్నించారని త్రిపుర కాంగ్రెస్ ఆరోపించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నప్పటికీ తమ సొంత పార్టీలకు అనుకూలంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేసినందుకు త్రిపుర కాంగ్రెస్, బీజేపీలకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నోటీసులు పంపారు.

త్రిముఖ పోరు

ఆది నుంచీ త్రిపుర ఎన్నికలు ఆసక్తిని రేపాయి. అధికార బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమిని మళ్లీ అధికారంలోకి రాకుండా నిరోధించి.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలనే లక్ష్యంగా వామపక్షాలు, కాంగ్రెస్ ల కలయికతో కూటమి ఏర్పడింది. ఇక ప్రాంతీయ పార్టీగా ఏర్పాటైన టిప్రా మోతా రాష్ట్ర ఎన్నికలో బరిలో తొలి సారిగా నిలిచింది. దీంతో బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమి, లెఫ్ట్-కాంగ్రెస్ కూటమి, టిప్రా మోతా ల మధ్య త్రిముఖ పోరు ఏర్పడింది. ఎన్నికల తుది ఫలితాలు వచ్చే నెల 2న వెలువడనున్నాయి.

మొరాయించిన ఈవీఎంలు

త్రిపుర ఎన్నికల్లో పలు చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. 40 నుంచి 45 చోట్ల ఎన్నికల మిషన్లు సరిగ్గా పని చేయలేదు. దీంతో ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్‌కు అంతరాయం ఏర్పడింది. అధికారులు ఓటర్ల సహనాన్ని ప్రశ్నించారు. మహిళలు, వృద్ధులు క్యూలైన్లలో అవస్థలు పడ్డారు. మొరాయించిన ఈవీఎంల స్థానాల్లో కొత్తవాటిని అధికారులు అమర్చారు. అనంతరం ఎన్నికలు యథావిధిగా సాగాయి.

'బీజేపీ దౌర్జన్యం'

(మొదటిపేజీ తరువాయి)

వేయకుండా అడ్డుకుంటున్నారని మాణిక్ సర్కార్ విమర్శించారు. సబ్‌రూమ్‌లో అభ్యర్థిగా ఉన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి తన నియోజకవర్గ బూత్‌లో ఓటు వేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో బీజేపీ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా ఓటు వేయాలంటూ ఫేస్‌బుక్‌లో సందేశం పంపారు. అగర్తల బోర్దోవాలి అభ్యర్థి ముఖ్యమంత్రి మాణిక్ సాహా తులసిబాటి బాలికల ఉన్నత పాఠశాల బూత్‌లో ఓటు వేశారు.

ఒక్కో పోస్టుకు 705 మంది పోటీ

- గ్రూప్-2కు 5.51 లక్షల దరఖాస్తులు
- ముగిసిన గడువు
- త్వరలో పరీక్ష తేదీల ఖరారు : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-2 పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 దరఖాస్తులొచ్చాయని వివరించారు. పరీక్ష తేదీలను త్వరలోనే ఖరారు చేసి ప్రకటిస్తామని వెల్లడించారు. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తుల సంఖ్య ఆధారంగా గ్రూప్-2కు సంబంధించి ఒక్కో పోస్టుకు 705 మంది పోటీ పడుతున్నారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబర్ 29న టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే 439 పోస్టులకు 2015, డిసెంబర్ 30న తొలి గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన విషయం విదితమే. ఆ తర్వాత 593 గ్రూప్-2 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో 2016, సెప్టెంబర్ ఒకటో తేదీన 1,032 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసింది. గ్రూప్-2కు 7,89,985 మంది దరఖాస్తు చేశారు. అదే ఏడాది నవంబర్ 11,13 తేదీల్లో నిర్వహించిన రాతపరీక్షల 5.17 లక్షల మంది హాజరయ్యారు. అంటే తొలి గ్రూప్-2 కంటే ప్రస్తుతం 2,38,042 దరఖాస్తులు తగ్గడం గమనార్హం. అప్పుడు ఒక్కో పోస్టుకు 765 మంది పోటీ పడ్డారు. ఇప్పుడు ఒక్కో పోస్టుకు 705 మంది పోటీ పడుతున్నారు.

మూడో రోజూ బీబీసీ కార్యాలయాల్లో ఐటి సోదాలు

న్యూఢిల్లీ : వరసగా మూడోరోజూ బీబీసీ ఇండియా కార్యాలయాల్లో ఆదాయపన్ను శాఖ (ఐటి) సోదాలు కొనసాగాయి. న్యూఢిల్లీ, ముంబయిలోని బిబిసి కార్యాలయాల్లో గురువారం ఐటీ శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. కొంతమంది ఎంపిక చేసిన బీబీసీ సిబ్బందిని అధికారులు ప్రశ్నించి, సంస్థ ఆర్థిక సమాచారాన్ని సేకరించారు. మంగళవారం ఉదయం 11:30 నుంచి బిబిసి కార్యాలయాల్లో ఐటీ శాఖ సోదాలు ప్రారంభమయ్యాయి. ఈ సోదాల గురించి బుధవారం ఐటీ అధికారులు మాట్లాడుతూ ఈ కసరత్తు మరికొంత కాలం పాటు కొనసాగుతుందని వెల్లడించారు. సంస్థ ఆర్థిక లావాదేవీలు, కంపెనీ నిర్మాణం, సంస్థ ఇతర వివరాల కోసం సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం.



తెలంగాణ ప్రతినిధులు

హక్కుల కోసం పోరాటం

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు

హౌరా నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, భూమిలేని పేదలకు న్యాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలని చేస్తున్న పోరాటాల ఫలితంగా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాల్లో కదలిక వస్తున్నాయని తెలిపారు. హౌరాలోని జ్యోతిబసు నగర్లో జరుగుతున్న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల్లో రెండోరోజైన గురువారం పలు రాష్ట్రాల నుండి హాజరైన ప్రతినిధులు కార్యదర్శి నివేదికపై మాట్లాడారు.

పోరాటాలతో ప్రభుత్వంలో కదలిక

పేదల భూములు లాక్కుంటున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి నాగరాజు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, అక్కడ అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ బీజేపికి అనుకూలంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ నుండి మాట్లాడిన నాగరాజు తెలిపారు. . సంఘం ఆధ్వర్యాన 11 రకాల అంశాలపై తాము పోరాటం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పరిశ్రమల కోసం భూములు లాక్కుంటారని, దీనివల్ల ఎక్కువమంది పేదలు భూమి కోల్పోతున్నారని తెలిపారు. దీనిపై తాము పోరాటం నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే దళితులకు పంచిన అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుంటుందని వివరించారు. దీనిపై పోరాటంలో అనేకమంది జైళ్లపాలు చేశారని వివరించారు. ఆందోళనకారులను ముందస్తు అరెస్టులు చేస్తున్నారని వివరించారు.

భూ పోరాటాలు జరిగే ప్రాంతంలో నాయకులు, పోరాటాల్లో పాల్గొంటున్న వారిని పోలీసులు ముందుగా నిర్బంధిస్తున్నారని తెలిపారు. కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లోనూ భూములను కార్పొరేట్లకు కట్టబెతున్నారని, దీనిపైనా పోరాటాలు సాగిస్తున్నామని చెప్పారు.

కేంద్ర ఒత్తిడులు ఎదుర్కొంటున్నాం రతీంద్రన్ కేరళ ప్రతినిధి

కేరళలో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని కేరళ ప్రతినిధి రతీంద్రన్ తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసినట్లు చెప్పారు. దీన్ని తట్టుకోలేని కేంద్రం తనిఖీల పేరుతో వేధింపులకు దిగుతోందని చెప్పారు. ఎన్ఐఎ, ఇడిని అడ్డం పెట్టుకుని దాడులకు దిగుతోందన్నారు.

పట్టణాల్లో ఉపాధి కోసం పోరు కోదండన్, తమిళనాడు ప్రతినిధి

పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ... తమిళ నాడులో పోరా టాలు నిర్వహిస్తున్నట్టు ఆ రాష్ట్ర ప్రతినిధి కోదండన్ తెలిపారు.

దీనిపై 2021లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టామని వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

పోరాటాల ద్వారా విస్తరణ

బుర్రి ప్రసాద్, తెలంగాణ ప్రతినిధి



కోవిడ్ సమయంలో వ్యవసాయ కార్మిక సంఘం సేవా కార్యక్రమాలు అమలు చేసిందని తెలంగాణ తెలిపారు. అలా చేసిన పోరాటాల వల్ల కొత్త ప్రాంతాల్లోకి విస్తరించామని తెలిపారు. అనేక సామాజిక పరమైన అంశాల్లో ప్రజలను చైతన్యం చేస్తున్నామని తెలిపారు. మహిళా వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశామని వివరించారు. మహిళా కార్మికులు ఉద్యమంలోకి ఎక్కువగా వస్తున్నారని వివరించారు. వారిని మరింత చైతన్యం చేసేం దుకు అనేక సమావేశాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే భూపోరాటాల్లోకి పెద్దఎత్తున పేదలు కదలివస్తున్నారని తెలిపారు. తెలంగాణాలో పెట్టిన ధరణి వెబ్‌సైట్ వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, వాటిపైనా పోరాడుతున్నామని చెప్పారు.

రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ



తెలంగాణా ప్రాంతంలో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ నుండి చర్చల్లో పాల్గొన్న రేపాకుల శ్రీనివాస్ చెప్పారు. మూడో మహాసభ ఖమ్మంలో లక్షమందితో నిర్వహించా మన్నారు. భూమి, ఇళ్లస్థలాలు, పోడుభూమి, భూములు కోల్పోతున్నవారు, ఉపాధి హామీ పథకంపై పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించా మన్నారు. ఫలితంగా ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ విషయంలో పేదలకు న్యాయం చేయాలని డిమాండు చేస్తున్నట్లు తెలిపారు . ప్రభుత్వం అనేక ప్రాంతాల్లో పేదల భూములను పరిశ్రమల పేరుతో ప్రభుత్వం లాక్కుంటోందన్నారు. దీనిపైనా ఆందోళన చేపట్టామన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల ముందు పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు.

మత విద్వేషాలను తిప్పికొట్టండి మహాసభలో తీర్మానం

- ప్రవేశపెట్టిన తుషార్‌ఘోష్, బలపరిచిన పళనిస్వామి

జ్యోతిబసు నగర్ నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న మత విద్వేషాలను తిప్పికొట్టాలని వ్యవసాయ కార్మికసంఘం జాతీయ మహాసభ పిలుపునిచ్చింది. ఈ మేరకు ప్రతిపాదించిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ తీర్మానాన్ని సంఘం జాతీయ సహాయ కార్యదర్శి తుషార్‌ఘోష్ ప్రతిపాదించగా తమిళనాడు ప్రతినిధి పళనిస్వామి బలపరిచారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మికవర్గం ఎక్కడికక్కడ ఐక్యం కావాలని తీర్మానంలో పేర్కొన్నారు బీజెపి అధికారంలోకి వచ్చిన తరువాత లౌకికతత్వంపై దాడి పెరగడం ఆందోళనమని, మోడీ వచ్చిన తరువాత ఇది మరింత పెరిగిందని తెలిపారు. అధికారిక సంస్థలను ఉపయోగించడం ద్వారా దీన్ని ముందుకు తెచ్చారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా లౌకికతత్వం ప్రమాదంలోకి వెళ్లిందని తీర్మానంలో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో గ్రామాలు అతలాకుతలం

పోరాటాలు..సేవా ధృక్పథంతో సంఘ విస్తరణ : కార్యదర్శి నివేదికలో వెంకట్

- కొనసాగుతున్న వ్యవసాయ కార్మికసంఘం మహాసభ



జ్యోతిబసు నగర్ నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల కారణంగా గ్రామీణ భారతం అతలాకుతలమవుతోందనిఅఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ తెలిపారు. హౌరాలోని జ్యోతిబసునగర్(శరత్‌శ్చంద్ర ఆడిటోరియం)లో జరుగుతున్న 10వ మహాసభలో ఆయన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. కేంద్ర విధానాల కారణంగా వ్యవసాయ రంగం గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షోభంలో చిక్కుకుందని, దాని ఫలితం వ్యవసాయ కార్మికులపై తీవ్రస్థాయిలో పడుతోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కోల్పోయి, పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు పట్టణాల బాట పట్టాల్సివచ్చిందని చెప్పారు. కరోనా కాలంలో పట్టణాల్లో సైతం పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. అదే సమయంలో బిలియనీర్లు పెరిగారని, దీనికి ప్రభుత్వ విధానాలే కారణమని చెప్పారు. మరోవైపు ఫాసిస్టు దాడులూ పెరుగుతున్నాయని, దీనికి బలవుతోందని కూడా నిరుపేదలు, వ్యవసాయ కార్మికులేనని అన్నారు. భూమిలేని పేదల సంఖ్య క్రమంగా పెరుగుతోందని అన్నారు. వ్యవసాయ కార్మికులతోపాటు చిరు ఉద్యోగులూ ఉపాధిని కోల్పోయారని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేయడంతోపాటు, సేవా ధృక్పథంతో వ్యవసాయ కార్మికసంఘం వ్యవహరిస్తోందని, ఫలితంగా సంఘ సభ్యత్వం గణనీయంగా పెరుగుతోందని అన్నారు. 2020లో కన్నూరులో జరిగిన మహాసభ అనంతరం దేశ వ్యాప్తంగా ఉద్యమం ఊపందుకుందని తెలిపారు. కేరళలో 22 లక్షలు, బెంగాల్లో 19 లక్షల సభ్యత్వం ఉందని వివరించారు. అలాగే తమిళనాడు, తెలంగాణా, తమిళనాడు, త్రిపుర, బీహార్, అస్సాం ఇలా అన్ని రాష్ట్రాల్లోనూ క్రమంగా సభ్యతాన్ని పెంచుకుంటున్నామని వివరించారు. బెంగాల్ వంటి రాష్ట్రంలో ఒక్కరోజులోనే ఐదు లక్షల సభ్యత్వం చేర్పించారని, ఉద్యమం ప్రభావం, ఫలితం ఉండటంతోనే అనేకమంది సంఘంలో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని అన్నారు. కేరళ రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అక్కడ పేదలకు గృహ నిర్మాణంలో సంఘం కీలకపాత్ర పోషించిందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా వంటి రాష్ట్రాల్లో వందల సంఖ్యలో పేదలు నివశించే ప్రాంతాల్లో పర్యటించి వారి ఇబ్బందులు తెలుసుకోవడంతోపాటు వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణాలో వరంగల్ నగరంలో నిర్వహించిన ఉద్యమం మంచి స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ పేదల కాలనీల్లో పర్యటించి సర్వే చేశారని, దీని ఫలితంగా నిజమైన లబ్దిదారులు ఎవరో ప్రభుత్వానికి తెలిసొచ్చి న్యాయం జరుగుతోందని అన్నారు. కరోనా కాలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన నాయకత్వం సేవా కార్యక్రమాలు చేయడంతోపాటు నిధులు సేకరించి కోవిడ్ బారినపడిన వారికోసం సేవలందించిందని తెలిపారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకోవడంతోపాటు, కేంద్రానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించాల్సి ఉందని మహాసభ వేదికగా పిలుపునిచ్చారు.

తెలంగాణ

కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్రం

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

- ఆలేరు, మోటకొండూరు మండలాల్లో జీపీ కార్మికుల పాదయాత్ర
- విజయవంతంగా వంద కిలోమీటర్లు పూర్తి



నవతెలంగాణ -ఆలేరు రూరల్

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేస్తోందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన పాదయాత్ర గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతాపురి, దిలవారిపూర్ గ్రామాల్లో కొనసాగింది. దిలవారిపూర్ గ్రామంలో జరిగిన సభలో పంచాయతీ కార్మికులు పాదయాత్ర బృందానికి తమ బాధలను విన్నవించుకున్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నిర్ణయించాలని సుదీర్ఘకాలం పోరాటం చేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనా లేకుండా జీవో నెంబర్ 51 విడుదల చేసి.. 500 జనాభాకు ఒక కార్మికుడు చొప్పున లెక్కించి వేతనాన్ని రూ.8500 నిర్ణయించిందన్నారు. అదనంగా ఉన్న కార్మికులకు ఎలాంటి వేతనాలూ చెల్లించడం లేదన్నారు. ఒక కార్మికునికి ఇచ్చే వేతనాన్ని అక్కడ పనిచేసే కార్మికులందరూ పంచుకుంటున్నామని, ఫలితంగా రూ.3500 నుంచి 4,500 మాత్రమే వేతనాలు పొందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నా కారోబార్ బిల్ కలెక్టర్‌కు కేవలం రూ.6000 ఇస్తున్నారని కార్మికులు తెలిపారు. కుటుంబం గవడం కష్టంగా ఉందని, పెరిగిన ఖర్చులకు తగినట్టు వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకోసం తామూ పాదయాత్రలో భాగస్వాములం అవుతామని కార్మికులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తునికి మహేష్ వినోద్ కుమార్ బృందంగా పాదయాత్ర పాలకుర్తి నుంచి మొదలుకొని మొదలు పెట్టి హైదరాబాద్ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాదయాత్ర ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు ఇందిరాపార్క్ వద్ద ముగుస్తుందని తెలిపారు. అనంతరం పాదయాత్ర మోటకొండూరు మండలంలో కొనసాగింది. పాదయాత్రకు సంఘీభావంగా కలుగీత కార్మిక సంఘం రైతు సంఘం, సీపీఐ(ఎం), సీపీఐ, వివిధ సంఘాలు, పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం, కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి జగదీష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఇక్బాల్, సీఐటీయూ మోటకొండూరు మండల అధ్యక్షులు కొల్లూరు ఆంజనేయులు, నాయకులు సంగీ రాజు, ఆడెపు స్వామి, చెక్క దశరథ, అంజయ్య పాల్గొన్నారు.

సక్సెస్‌గా వంద కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి

పంచాయతీ కార్మికుల కోసం తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ చేస్తున్న పాదయాత్ర 100 కిలోమీటర్లకు చేరుకున్నది. పాదయాత్ర ఈ నెల 12న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభమైన విషయం తెలిసిందే. వరంగల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గానికి చేరుకున్నది. ఆ జిల్లాలోని మోటకొండూరు మండల కేంద్రంలో వంద కిలోమీటర్ల మైలురాయిని పాదయాత్ర చేరుకున్నది. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను నిరసిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రతినెలా జీతాలివ్వాలనే డిమాండ్‌తో కొనసాగుతున్నది. వారికిస్తున్న రూ.8,500 జీతాన్ని ఇద్దరు, ముగ్గురు కార్మికులు పంచుకుంటున్న తీరును పాదయాత్ర బృందం ఎత్తిచూపుతున్నది.



మాణిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి

నవతెలంగాణ-మంచాల

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి మాణిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి ఉపాధ్యాయులను కోరారు. గురువారం రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలు, కేజీబీవీ పాఠశాలల్లో మాణిక్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగార్థులను పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ ఎంతో కృషి చేస్తోందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం తమ సంఘంతోనే సాధ్యమని చెప్పారు. ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో ఉండే మాణిక్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సుగంధ, జిల్లా ఉపాధ్యక్షులు కల్పన, జిల్లా కార్యదర్శులు భువనేశ్వరి, రాములయ్య, కేజీబీవీ ఎస్ఓ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో 'లంపి స్కిన్' కలకలం

- వైరస్‌తో ఆవు దూడ మృతి

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

కామారెడ్డి జిల్లాలో లంపి స్కిన్ వైరస్ కలకలం రేపుతోంది. కామారెడ్డి మార్కెట్‌లో ఆవుకు లంపి స్కిన్ వైరస్ సోకడంతో రెండ్రోజుల కిందట మృత్యువాతపడింది. తాజాగా గురువారం మరో లేగ దూడ చనిపోయింది. లంపి స్కిన్ వైరస్ సోకిన వందలాది ఆవులు రోడ్లపైనే తిరుగుతుండటంతో స్థానికులు భయాందోళనకు లోనవుతున్నారు. లింపి స్కిన్ వైరస్ ఈగల కారణంగా పశువులకు వ్యాప్తి చెందుతున్నట్టు అధికారులు తెలిపారు. ఈ వైరస్ కారణంగా పశువుల చర్మంపై ఎర్రటి బొడిపెలు పుండ్లుగా మారి దేహమంతా వ్యాపిస్తాయని ఐవీఆర్ఐ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కేపీ సింగ్ తెలిపారు. దీంతో తీవ్ర జ్వరం వచ్చి.. పశువులు పాలు ఇవ్వడం, గడ్డి తినడం మానేస్తాయని తెలిపారు. లంపిస్కిన్ పశువుల నుంచి మానవులకు సంక్రమించినట్టు ఎటువంటి ఆధారాలూ లేవన్నారు.

ప్రయివేటు అధ్యాపకులకూ ఎగ్జామినర్లుగా అవకాశమివ్వాలి : టీపీటీఎల్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రయివేటు కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులకూ ఎగ్జామినర్లుగా అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ఎ విజయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ అధ్యాపకులను మాత్రమే ఎగ్జామినర్లుగా నియమిస్తున్నారని గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వారొక్కరికే ఈ పని కల్పించడం వల్ల అది వారికి కూడా భారమవుతున్నదని పేర్కొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

- ఇటుకుల పహాడ్‌లో ఇరు పార్టీల కార్యకర్తల తోపులాట
- చెప్పులు, కర్రలు విసురుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ -నకిరేకల్

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఇటుకలపాడు గ్రామంలో గురువారం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగి ఎంపీ కోమటిరెడ్డి పర్యటన ఉద్రిక్తంగా మారింది. గురువారం శాలిగౌరారం మండలంలోని ఇటుకుల పహాడ్‌లో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామంలో సీసీ రోడ్డు సక్రమంగా లేవని, రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అనడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారిగా మైకు కనెక్షన్లను ఊడదీసి తోపులాటకు దిగారు. ఆలయ ప్రాంగణంలోకి చెప్పులు విసిరేశారు.

పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలివ్వాలి

దరఖాస్తులను పున: పరిశీలించాలి

- 20న హైదరాబాద్‌లో ధర్నా: ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



'పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలివ్వాలి. గిరిజనుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను తిరిగి పరిశీలించాల'ని ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్‌లో సమన్వయ కమిటీ కన్వీనర్లు వేముల పల్లి వెంక్రామయ్య, కెచ్చెల రంగయ్య, అంజయ్య నాయక్ విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసే, అటవీ హక్కులను కాలరాసే 'అటవీ సంరక్షణ నియమాలు- 2022ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.. ఆ నియమాలను ఉపసంహరించాలని కోరుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నేతలు పాల్గొంటాయన్నారని తెలిపారు.. ఆదివాసులు, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ, ఈ నెల చివరినాటికి (11.5 లక్షల ఎకరాలకు) హక్కుపత్రాలు యిస్తామంటూ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటన చేయటాన్ని ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అయితే గతంలో కూడా అనేకసార్లు ఈ విధంగా వాగ్దానాలు చేసి అమలు చేయలేదని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రచారానికే పరిమితం కాకుండా హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అడవి బిడ్డలను ఆక్రమణదారులుగా పేర్కొనడం తగదని తెలిపారు. పోడు భూమిపై ఆదివాసులకు హక్కులేదని మాట్లాడటం సరికాదన్నారు. అటవీ హక్కుల చట్టం, 2006 ద్వారా 13.12.2005 వరకు పోడు భూములపై ఆదివాసులకు చట్టబద్ధ హక్కు లభించిందని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల్ని గుర్తించి, వారికి పట్టాలివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. చాలా చోట్ల ఆదివాసుల అర్జీలను తిరస్కరించారని తెలిపారు. కొన్ని చోట్ల సర్వేలు కూడా చేయలేదన్నారు. మరి కొన్ని చోట్ల అటవీ హక్కుల చట్టంలో లేని విధంగా, మంజూరు చేసిన అర్జీదారులకు సంబంధించిన (2005కు ముందు) ఆధార్ కార్డు చూపాలంటూ విషను షరతులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టంలో లేని సాక్ష్యాధారం - ఉపగ్రహఛాయా చిత్రాల పేరిట అనేక దరఖాస్తులు తిరస్కరించారని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా మైనర్లనీ, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఉందనే పేరుతో అర్జీలను తిరస్కరించారనీ, గిరిజనేతరుల దరఖాస్తులన్నింటినీ చట్ట వ్యతిరేకంగా తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. విలేకర్ల సమావేశంలో సమన్వయ కమిటీ నాయకులు మండల వెంకన్న, ప్రసాదన్న, మామిడాల భిక్షపతి, వి ప్రభాకర్, జక్కుల వెంకటయ్య కూడా మాట్లాడారు.

ట్రెజరీల్లో మంజూరు చేసిన

బిల్లులు చెల్లించాలి

- మూడు డీఏలను విడుదల చేయాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి వివిధ రకాల సప్లిమెంటరీ బిల్లులను ట్రెజరీల్లో ఆమోదించి ఈ కుబేర్‌లో నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం సరైంది కాదనీ, వాటిని వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ అంశంపై ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి కె రామకృష్ణారావుకు లేఖ రాశామని పేర్కొన్నారు. పీఆర్సీ బకాయిల విషయంలో సైతం 12 నెలలకు బిల్లులు చేస్తే కేవలం మూడు నెలలు చెల్లించారని గుర్తు చేశారు. తొమ్మిది నెలల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నెలల తరబడి మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్లు, జీపీఎఫ్, సరెండర్ లీవ్, టీఎస్‌జీఎల్ఐ, సెలవు వేతనాలు వంటి బిల్లులన్నీ ట్రెజరీల్లో ఆమోదం పొందినా ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ కావడం లేదని తెలిపారు. అందువల్ల ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లుల నగదును వెంటనే చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శాస్త్రీయ నృత్య గురువులకు కళాబంధు ప్రకటించాలి

- సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



నవతెలంగాణ-ముషీరాబాద్

శాస్త్రీయ నృత్య గురువులకు కళాబంధు ప్రకటించాలని ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రజాసంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం శాస్త్రీయ నృత్య గురువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి గౌరవవేతనం ప్రకటించాలన్నారు. లలిత కళాతోరణం, రవీంద్ర భారతి, తెలుగు విశ్వవిద్యాలయంలోని కళావేదికలను ఉచితంగా ఇవ్వాలన్నారు. మార్చి ఒకటో తేదీన నృత్య గురువుల సమ్మేళనం.. ప్రజాపాటలను శాస్త్రీయ నృత్య నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. తెలంగాణ ప్రజాసంస్కృతిక కేంద్రం రాష్ట్ర నాయకులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు రమేష్, సామాజిక కార్యకర్త సుజావతి, ముఖ్య గురువులు అనీష, మధుసూదన్ రావు, కృష్ణ, వాల్మీకి, నారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అఖిల భారత భాషా సాహిత్య సమ్మేళన సభలు

నవతెలంగాణ- హైదరాబాద్ బ్యూరో

అఖిల భారత భాషా సాహిత్య సమ్మేళన సభలు ఈనెల 17,18 తేదీల్లో భోపాల్‌లోని లయన్స్ క్లబ్‌లో జరగనున్నాయి.మధ్యప్రదేశ్ విద్యాశాఖ మంత్రి విశ్వాస్ సారంగ్ విశిష్ట అతిథిగా,సంస్థ జాతీయ అధ్యక్షులు డా.వీరేంద్ర సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు ఈ సభలకు హాజరుకానున్నారు. రఘుశ్రీ,నాగ పద్మిని, డా.రామకృష్ణలు భారత్ భాషా భూషణ్ అవార్డును అందుకోనున్నారు. సతీష్ చతుర్వేది లైఫ్ టైం లిటరరీ అవార్డును తంగిరాల చక్రవర్తికి ప్రదానం చేయనున్నారు. వీరితోపాటు తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు భాషా వేత్తలకు అవార్డులు అందజేయనున్నారు.

మీడియా స్వేచ్ఛను హరిస్తే సహించం

బీబీసీపై ఐటీ దాడులు ఆపకుంటే ఉద్యమం తీవ్రతరం

- టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే ధర్నాలో బసవపున్నయ్య హెచ్చరిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మీడియా స్వేచ్ఛను హరిస్తే సహించేది లేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీబీసీపై కేంద్రం నిర్వహిస్తున్న ఐటీ దాడులకు వ్యతిరేకంగా బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే, టీబీజేఏ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మీడియా స్వేచ్ఛను పరి రక్షించాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడు తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని విమర్శించారు. కొంత మంది కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడు తున్నదని చెప్పారు. కార్పొరేట్ల అక్రమాలపై ప్రజలను చైతన్యం చేస్తున్న మీడియా గొంతు నొక్కేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

మీడియాపై దాడి చేయడమంటే దేశ ప్రజలపై దాడి చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీపై వచ్చిన బీబీసీ డాక్యుమెంటరీని చూశారనే నెపంతో రాజస్థాన్‌లో 18 మంది విద్యార్థులను అరెస్టు చేసి జైలులో నిర్బంధించారంటే పరిస్థితి ఎంత దిగజారుతున్నదో అర్థం చేసుకోవచ్చన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి స్వతంత్ర సంస్థలు బీజేపీ వ్యతిరేకులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయని చెప్పారు. బీబీసీలో మోడీపై డాక్యుమెంటరీ వచ్చిన తర్వాతే ఐటీ దాడులు నిర్వహించిందంటూ, అంతకు ముందు ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి, రాష్ట్రపతి, గవర్నర్లు, పాలకులెవరైనా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని హితవు పలికారు.

బీబీసీ డాక్యుమెంటరీని నిషేధించాలంటూ హిందూ సేన వేసిన పిటిషన్ సుప్రీంకోర్టు తిరస్కరించడమంటే అది కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టడమేనన్నారు. మోడీ సర్కారుకు భయపడాల్సిన పని లేదనీ, వెనుదిరిగే ప్రసక్తే లేదనీ, మీడియా స్వేచ్ఛ పరిరక్షణ కోసం జరిగే పోరాటంలో జర్నలిస్టులందరు కదిలి రావాలని పిలుపునిచ్చారు. హెచ్‌యూజే అధ్యక్షులు బి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే మీడియా గొంతు నొక్కుతున్నదని విమర్శించారు. హెచ్‌యూజే ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగవాణి మాట్లాడుతూ బీబీసీపై జరుగుతున్న దాడిని ఖండించారు. మీడియా సంస్థలపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం సరైంది కాదన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్‌యూజే కార్యదర్శి బి జగదీశ్వర్, నాయకులు బి దామోదర్, పద్మరాజు, రామకృష్ణ, క్రాంతి, ప్రశాంత్, లలిత, విజయ, రేణయ్య, సుభాష్‌కృష్ణ, రవితేజ, సర్వేశ్వర్‌రావు, ఓగోటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 10న చలో హైదరాబాద్

వర్సిటీల నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి : తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి పదో తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్టు తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెట్టు రవి, నారాయణ ప్రకటించారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. వర్సిటీల్లోని నాన్ టీచింగ్, టైమ్ స్కేల్, డైలీవేజ్, ఎన్ఎంఆర్, కంటింజెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర సిబ్బందికి రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్న మూల వేతనాన్ని కనీస వేతనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల జీఓ 60 ప్రకారం కనీస వేతనాలివ్వాలని కోరారు. పదేండ్లు సర్వీస్ దాటిన వారిని టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అన్ని వర్సిటీల్లోనూ ఈపీఎఫ్ అమలు చేయాలని విన్నవించారు. కాంట్రాక్టర్ మారితే సిబ్బందిని తగ్గించే అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీసెస్ మానుకోవాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన సిబ్బందికి రూ.5 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. గుర్తింపు కార్డులు, బస్ పాస్ సౌకర్యం, గ్రాట్యుటీ, బీమా సౌకర్యం, మహిళా ఉద్యోగులకు 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లపై మార్చి మొదటి వారంలోగా యూనివర్సిటీల వారీగా సంతకాల సేకరణ, భోజనవిరామ సమయాల్లో నిరసనలు, డిమాండ్ బ్యాడ్జీలు ధరించడం తదితర రూపాల్లో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని నాన్ టీచింగ్ సిబ్బంది యూనియన్ల అనుబంధాల కతీతంగా మార్చి 10న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని కోరారు.

మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన

- హాజరైన మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అద్భుతమైన స్పందన లభించింది. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ ప్రత్యేక చొరవ తీసుకుని కొద్దిరోజులుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉద్యోగులను కలిసి అవగాహన కల్పించడంతోపాటు జిల్లా కార్యవర్గానికి ఎప్పటికప్పుడూ సూచనలు చేయడంతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. దాదాపు వెయ్యి మంది వరకు రక్తదానం చేసేందుకు ముందుకొచ్చారు. పలు కారణాలతో 700 మంది రక్తదానం చేశారు. బ్లడ్ క్యాంపు ద్వారా సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్తులకు, ఎంఎన్‌జేలోని క్యాన్సర్ రోగులకు, ఐపీఎం బ్లడ్ బ్యాంకులకు అందజేశారు. హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ, క్రీడలు, అబ్కారీ శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ వచ్చి రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ ఎమ్.సుభాషిని, హైదరాబాద్ డీఐజీ ట్వింకిల్ జాన్, డిస్ట్రిక్ రిజిస్టర్ సౌత్ వల్లి సుబ్బలక్ష్మి, ది న్యూస్ ఎడిటర్ చీఫ్ మొహమ్మద్ నిజాముద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, కార్యవర్గం, అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ ఆర్గనైజేషన్, ఎస్ఎస్-ఎస్ డిగ్రీ కాలేజ్, ఎన్‌సీసీ వాలియేటర్స్ పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల నుంచి వృత్తిపన్ను వసూలు దారుణం

- తక్షణమే ఉపసంహరించుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల నుంచి ప్రతి నెలా రూ.150 వృత్తిపన్ను వసూలు చేయడం దుర్మార్గమనీ, దాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్‌సీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేండ్లకు సంబంధించిన వృత్తి పన్ను వసూలు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఐదేండ్లుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ చూపకపోగా పన్నుల పేరుతో భారాలు మోపడం అన్యాయమని తెలిపారు. పర్మినెంట్ కార్మికులకు లేని వృత్తి పన్ను కాంట్రాక్టు కార్మికులకు ఎందుకని ప్రశ్నించారు. కోల్ బెల్ట్ ప్రాంతంలోని ఎమ్మెల్యేలు ఈ విషయంలో జోక్యం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల నుంచి వసూలు చేయాల నుకుంటున్న వత్తి పన్నును నిలుపుదల చేయించాలని డిమాండ్ చేశారు.

నారాయణమ్మ కాలేజీలో క్యాన్సర్, ఈఎన్టీ వైద్య ప్రదర్శనలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



సైనిక్‌పురిలోని రోటరీ క్లబ్, రోటరీ గ్లోబల్ ఆధ్వర్యంలో బుధవారం షేక్‌పేటలోని నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో ఎం.ఎన్.జె క్యాన్సర్ హాస్పిటల్, మా ఈఎన్టీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్, ఈఎన్టీ వైద్య పరీక్షలు సుమారు 300 మందికి ఉచితంగా నిర్వహించారు. ఈ పరీక్షలకు 200 మంది జీహెచ్ఎంసీ కార్మికులు, కాలేజీ అటెండర్లు, సిబ్బంది 100 మంది వరకు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు చేయించుకున్న వారికి డాక్టర్లు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ నెంబర్ ఏకాంబరెడ్డి, డాక్టర్లు, సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేష్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అవధాని, నరసింహా, సూర్యకుమారి, భరత్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రో రైలు పై బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాండింగ్

నవతెలంగాణ-అంబర్‌పేట



బ్యాంక్ ఆఫ్ బరోడా తమ సంస్థ బ్రాండింగ్ కోసం హైదరాబాద్ మెట్రో రైల్‌ను ఎంచుకుంది. రెండు మెట్రో రైళ్లపై బ్రాండింగ్‌ను ప్రారంభించింది. ఈ రైళ్లు నాగోల్ నుంచి రాయదుర్గం వరకు నడవనున్నాయి. ఈ కార్యక్రమంలో డీజీఎం సీహెచ్ రాజశేఖర్, ఎంవీఎస్ సుధాకర్, గోవింద్ ప్రసాద్, సివిఎస్ చంద్రశేఖర్ శర్మ, ఇతర బ్యాంక్ సిబ్బంది, హైదరాబాద్ మెట్రో రైలు ప్రతినిధులు పాల్గొన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రతి నిత్యం లక్షలాది మందికి సేవలను అందిస్తోందని చీఫ్ జనరల్ మేనేజర్ మోహన్ గుప్తా చెప్పారు. బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో మెట్రో రైల్ పై బ్రాండింగ్ చేస్తున్నామని తెలిపారు.

బీసీలకు బడ్జెట్ రూ.6,289 కోట్లు సరిపోదు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య
- బీసీ మంత్రి కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-బంజారాహిల్స్

బీసీల కోసం బడ్జెట్‌లో కేటాయించిన రూ.6,289 కోట్లు సరిపోవనీ, దీన్ని రూ.20వేల కోట్లకు పెంచాలనీ, ఈ రూ.6వేల కోట్లు రాష్ట్రంలోని 52 శాతం జనాభా గల బీసీలకు ఏ మూలన సరిపోవని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీలకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఖైరతాబాద్‌లోని బీసీ సంక్షేమ



శాఖ మంత్రి చాంబర్‌ను గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్‌తో కలిసి ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరం గురించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటులో బీసీలకు సంక్షేమానికి రూ.6,229 కోట్లు సరిపోవన్నారు. బడ్జెటులో కొత్త స్కీములు ఏమీ లేవన్నారు. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్స్, మెస్ చార్జీలు పెంచే ప్రస్తావన లేదనీ, కాలేజీ కోర్సులు చదివే విద్యార్థులకు మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి బడ్జెట్ కేటాయింపులో లేదన్నారు. ఈ విద్యా సంవత్సరం కొత్తగా 119 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో కేటాయించలేదన్నారు. కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న 5 లక్షలా 47 వేల దరఖాస్తుదారులకు రుణాలు ఇవ్వడానికి కూడా ఈ బడ్జెటు సరిపోదనీ, బీసీ స్టడీ సర్కిల్‌కు కూడా ఈ బడ్జెట్ సరిపోదన్నారు.

సంక్షేమ పథకాల రారాజు కేసీఆర్

- స్వయం పాలనలో ఆత్మగౌరవంతో ముందుకెళ్తున్న రాష్ట్రం
- బీఆర్ఎస్‌తో దేశ రాజకీయాల్లో ప్రకంపనలు
- నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత

నవతెలంగాణ-ఓయూ



సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల రారాజు అనీ, ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది. స్వయం పాలనలో రాష్ట్రం ఆత్మగౌరవంతో ముందుకు వెళ్తుంది. బీఆర్ఎస్‌తో దేశ రాజకీయాల్లో ప్రకంపనలు తథ్యం' అని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా 'నవతెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

నవతెలంగాణ : సీఎం కేసీఆర్ పాలన ఎలా ఉంది..?

డిప్యూటీ మేయర్ : సీఎం కేసీఆర్ పాలనతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుంది. రాష్ట్రం అనేక రంగాల్లో అగ్రగామిగా ముందు వరుసలో నిలిచింది. దీనికి కారణం సీఎం కేసీఆర్ పాలనా నైపుణ్యమే.

నవతెలంగాణ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలపై మీ ఉద్దేశం?

డిప్యూటీ మేయర్ : సీఎం కేసీఆర్ 75 ఏండ్లలో ఏ రాష్ట్రం ప్రభుత్వమూ చేపట్టని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. సుమారు 360 పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారు. రైతుబంధు, రైతుబీమా, వృద్ధాప్య పింఛన్ రూ.200 నుంచి రూ.2వేలకు పెంచి అమలు చేసినట్టు తెలిపారు. ఒంటరి మహిళల పింఛన్, రూ.5 భోజనం, గర్భిణులకు కేసీఆర్ కిట్, పౌష్టికాహారం, ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు పారించి బీడు భూములను సశ్యశ్యామలం చేస్తున్నారు. దళితబంధు, నగరంలో బస్తీ దవాఖానలు, డబుల్ బెడ్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ : గ్రేటర్ అభివృద్ధిలో సీఎం కేసీఆర్ కృషి ఎలా ఉంది?

డిప్యూటీ మేయర్ : ప్రజల అవసరాలకు అనుగుణంగా 40 పై ఓవర్స్ ఏర్పాటు చేసి 20 పూర్తి చేశారు. మరో 20 నిర్మాణం పూర్తి దశలో ఉన్నాయి. అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, పేదల కోసం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ ఏర్పాటు చేశాం. బస్తీల్లో కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేశాం. దూరదృష్టితో ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు ద్వారా డ్రైన్ బాక్స్ నిర్మాణం చేసి, పెద్ద నాలలకు రిటర్నింగ్ వాల్స్ ఏర్పాటు చేసి, ముప్పు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వరద ముప్పు నుంచి విముక్తి కల్పించారు. రోడ్డు విస్తరణ చేపట్టి, ప్రతి స్లమ్ సీసీ అండ్ బీటీ రోడ్స్ ఏర్పాటు చేశారు. నగర వాసులకు ఉచితంగా మంచినీరు ఇస్తున్నారు. సంస్కృతి సంప్రదాయలకు చొరవ చూపిస్తున్నారు. రూ.వెయ్యి కోట్లతో యాదాద్రిని అభివృద్ధి చేస్తున్నారు. కొండగట్టుకు కూడా రూ.100 కోట్ల నిధులు ఇచ్చారు.

ఓయూ పీహెచ్డీ అడ్మిషన్ ప్రక్రియలో విద్యార్థులకు అన్యాయం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ పీహెచ్డీ అడ్మిషన్ ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అన్యాయం జరిగిందనీ, విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయ్యాలని ఓయూ పీహెచ్డీ అభ్యర్థులు గురువారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అన్ని యూనివర్సిటీలకు భిన్నంగా పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు 45శాతం క్వాలిఫై మార్క్స్ పెట్టి ర్యాంక్స్ ప్రకటించడం సరైన పద్ధతి కాదన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్‌ను వైలేషన్ చేస్తూ వీసీ నిర్ణయం తీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇతర యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కేవలం పీహెచ్డీ ప్రవేశ పరీక్ష రాసిన వారందరూ అర్హులు, బీసీ విద్యార్థులకు 20శాతం అర్హత శాతం, ఓసీ విద్యార్థులకు 25శాతం అర్హత శాతం పెట్టాలని కోరారు. పరిశోధన విలువలు పాటించకుండా పరిశోధనా మెథడాలజీ ప్రశ్నలు లేకుండా, ఎస్సీ, ఎస్టీ, బీసీ వికలాంగులకు ఒకే రిజర్వేషన్ పద్ధతి పెట్టి బలహీన వర్గాలను ఉన్నత విద్య ను దూరం చేసే కుట్ర చేస్తున్న ఓయూ వీసీపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీసీ అనాలోచిత నిర్ణయాల వల్ల పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించింది కేవలం 20శాతం మాత్రమే అన్నారు. ఓయూలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వాళ్ళకి 45శాతం ఓసీ వారికి 50శాతం అర్హత శాతం ఈ విధంగా ఉండటం మూలాన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులమైన తాము ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అర్హత శాతాన్ని ఇతర యూనివర్సిటీల వలే ప్రకటించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

విమానాల కొనుగోలు కార్యక్రమంలో మోడీ పాల్గొనడం సిగ్గుచేటు

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎయిర్ ఇండియాను అతి తక్కువ ధరకు టాటా సంస్థలకు అప్పచెప్పిన మోడీ టాటా కంపెనీ 250 విమానాలు ఫ్రాన్స్ కు సంబంధించిన ఎయిర్ సంస్థ నుండి కొనుగోలు చేసే కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొనడం సిగ్గుచేటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. వ్యాపారం చేయటం ప్రభుత్వ విధానం కాదనీ, ప్రైవేటు వారు చేస్తారని చెప్పిన దానికి నిదర్శనంగా ఉందన్నారు. ఒప్పంద కార్యక్రమంలో సాక్షిగా పాల్గొనడం జరిగిందా లేక వ్యాపారంలో భాగంగా పాల్గొనడం జరిగిందా అనేది మోడీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 17 ఏండ్లుగా ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎయిర్ ఇండియాను ఎలాంటి కొత్త విమానాలు కొనకుండా, పెట్టుబడులు ఇవ్వకుండా నష్టాలకు గురికావటానికి మోడీ విధానాలే ప్రధాన కారణమన్నారు. ఈ ఒప్పందంలో టాటా కంపెనీ నుంచి ఇద్దరు పాల్గొనడం, ఫ్రాన్స్ దేశం నుంచి ఒక్కరు పాల్గొనడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానితో సహా ముగ్గురు మంత్రులు పాల్గొనడం, ప్రభుత్వ కార్పొరేట్ సంస్థల యెడల మోడీకి ఉన్న ప్రేమ, అభిమానం తేటతెల్లమవుతుందన్నారు. ఇలాంటి అనేక ఒప్పందాల్లో ఆదానీ వ్యాపారానికి లాభం చేకూరే విధంగా మోడీ గతంలో చేసిన కార్యక్రమాలు దేశం గమనిస్తుందనీ, ఆదానీ అక్రమ వ్యాపారం మూలంగా దేశానికి జరిగిన ఆర్థిక నష్టం, పోయిన ప్రతిష్ఠపై నరేంద్ర మోడీ ఇప్పటి వరకు మాట్లాడకపోవటం విడ్డూరమన్నారు. మోడీ దేశానికి ప్రధాన మంత్రినా లేక కార్పొరేట్ సంస్థలకు ప్రధాన మంత్రినా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. 250 విమానాలు కొనుగోలు చేస్తున్న టాటా సంస్థలు ఎంత డబ్బు వెచ్చిస్తున్నారో, ఆ డబ్బు ఎక్కడి నుంచి సమకూరుస్తున్నారో, ఏ బ్యాంకుల నుండి అప్పులు తీసుకుంటున్నారో, ఈ ఒప్పందం ప్రకారం టాటా గ్రూపు అప్పులు చెల్లించకపోతే ప్రభుత్వానికి ఉన్న బాధ్యత ఏమిటన్నది దేశ ప్రజలకు ప్రధాని స్పష్టంగా తెలియజేయవల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా దేశ ప్రధానిగా నరేంద్రమోడీ దేశానికి నష్టం జరిగే కార్పొరేట్ విధానాలను విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు.

జియాగూడ అగ్ని ప్రమాదంపై విచారణ జరపాలి

- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్

నవతెలంగాణ-ధూల్‌పేట్

జియాగూడ దుర్గానగర్ బస్తీలో కుర్చీల కార్ఖానాలో జరిగిన అగ్ని ప్రమాదంపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) సౌత్ జిల్లా నాయకులు అగ్ని ప్రమాదం సంభవించిన స్థలాన్ని గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గానగర్ బస్తీలో నిర్వహిస్తున్న కుర్చీల కార్ఖానా లో చెలరేగిన మంటలపై ఉన్నతాధికారులు విచారణ జరపాలన్నారు. ఘటనకు కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పక్కనే నివాసం ఉంటున్న ప్రజలంతా ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురయ్యారన్నారు. ఈ ఘటనలో 4 ఫైరింజన్లతో స్థానిక పోలీసులు, డీఆర్ఎఫ్ సిబ్బంది సహకారంతో 4 గంటలు



శ్రమ పడిన మంటలను అదుపులోకి రాకపోవడం ఆందోళనకు గురయ్యారన్నారు. గురువారం ఉదయం వరకు కూడా పొగలు చెలరేగాయన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై కేక్ కట్ చేసి మాట్లాడారు. సినిమా కార్మికుల కోసం ఫెడరేషన్ భవనం ఏర్పాటుకు స్థలం కేటాయించేలా ఎమ్మెల్యే కృషి చేయాలని సినీ ప్రముఖులు గాయకులు కార్మికులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. తమ వంతు సహాయం తప్పకుండా చేసి ఫెడరేషన్ భవనానికి స్థలం కేటాయించుటకు ప్రయత్నం చేస్తానని వారికి హామీనిచ్చారు. తెలుగు టీవీ మల్టీమీడియా కార్మికులు



అందరూ ఎమ్మెల్యేకు అండగా ఉంటామనీ, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపరుస్తామని అందరూ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, యూసఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి : అరవింద్ శర్మ

నవతెలంగాణ-సరూర్‌నగర్



ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అణచివేతకు గురవుతుండటంతో ఇంకా ఎన్ని రోజులు ఆంధ్ర పాలనలో ఉండాలనే ఉద్దేశంతో 2001లో నీళ్లు, నిధులు, నియామకాలు అనే తెలంగాణ రాష్ట్ర సమితి ని స్థాపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ దేశాన్ని తెలంగాణ దిక్సూచిగా చేశారని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచిగా మారాయి అన్నారు. రాష్ట్రంలో అమలువుతున్న దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి పథకాలతో బంగారు తెలంగాణ కల సాకారం అయ్యిందన్నారు. దళిత బంధు లాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదు అని, దళిత బంధుతో దళితుల రూపురేఖలు మారిపోయాయి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో ఏ మారుమూల చూసినా బీడులు బారిన భూమి ఉండదని, 2014 అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ లోని ఏ మారుమూలకుపోయినా, ఏ పల్లె చూసినా పచ్చటి పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధును పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి ఎకరాకు పదివేల రూపాయలను పెట్టుబడి సహాయం కింద అందజేస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఒక గుంట భూమి ఉన్న రైతు ప్రమాదవశాత్తు మరణించినా ఐదు లక్షల రైతు బీమా పథకాన్ని వర్తింపజేస్తూ వారి కుటుంబాన్ని ఆదుకుంటున్నారన్నారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు 3016 రూపాయలు ఎక్కడా లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాలకు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలతో ఆడపిల్లలు కన్నా కుటుంబాల్లో పెద్దమామగా నిలిచిన ఘనత కేసీఆర్‌కి దక్కిందన్నారు. దేశంలో బీజేపీ చేస్తున్న అరాచకాలను చూసి, టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందించి తెలంగాణ పథకాలు దేశం మొత్తం అందించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని దేశంలోని అన్ని పార్టీలు, ప్రజలు స్వాగతించాయి అని అన్నారు.

తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అభివృద్ధి ప్రదాతగా సీఎం కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు పులిమామిడి నారాయణ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ఋ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కాలాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించాలని ఆకాంక్షించారు. కార్మిక ఉద్యోగ జీతాలు వారి ప్రయోజనాలు పెంచడంలో దేశంలో అగ్రభాగాలు నిలిచిన నేత కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, విజయ్ కుమార్, మారుతి ప్రసాద్, వీరేశం పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక బాధ్యత అవసరం



నవతెలంగాణ-ముషీరాబాద్/అంబర్‌పేట

విద్యార్థులకు క్రమశిక్షణ చదువుతోపాటు సామాజిక బాధ్యత అవసరమని రోజ్ బర్డ్స్ హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బాగలింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో రోజ్ బర్డ్స్ హై స్కూల్స్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ పేరు రూపారెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు పాఠశాల స్థానం నుంచి క్రమశిక్షణ అలవర్చుకుంటే ఎంచుకున్న లక్ష్యాన్ని సులభతరంగా చేరుతారని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.చంద్రశేఖర్ రెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులే విద్యలో కీలకం : జాఫర్ జావిద్



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యార్థినులే విద్యలో కీలకమని సుల్తాన్ ఉల్ ఉలుం ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ జాఫర్ జావిద్ అన్నారు. పాతబస్తీ ప్రెసిడెన్సీ గర్ల్స్ హై స్కూల్ 25 వసంతాల వార్షికోత్సవం సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫలక్నుమాలోని పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులు స్వాగతం పాటల నృత్యంతో అలరింపజేశారు. పాఠశాల విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యకు మొదటి గురువు తల్లియేననీ, తల్లి పాత్ర కీలకమని అన్నారు. అబ్దుల్ ఖయ్యుం ఖాన్ 1997లో 80 మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించారన్నారు. ప్రస్తుతం 1100 మంది పైచిలుకు విద్యార్థినులతో పాఠశాలను దిగ్విజయంగా కొనసాగిస్తున్నారన్నారు. ఎందరికో ఉన్నత శిఖరాలకు అధిరోహింపజేశారన్నారని గుర్తు చేశారు. అతిథులుగా పాల్గొన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.స్వామి, సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కౌరెడ్డి, బి.వి.మిశ్రా మాట్లాడుతూ పాఠశాలలో ఉన్నత విద్యనందిస్తూ ఎందరినో తీర్చిదిద్దుతూ విద్యనందించిన వ్యక్తులకు ఉంటుందనీ, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఎల్లప్పుడు గుర్తింపు విజయాలను సాధించాలన్నారు. తీగలకుంట కార్పొరేటర్ అన్సాన్‌తోపాటు టీచర్లు, విద్యార్థినులు, ఫర్వేజ్, సుల్తాన్ ఉల్-ఉలూం ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ డాఫర్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట డివిజన్ వాణినగర్‌లో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పర్యటించారు. డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి వాణి నగర్ స్థానికంగా ఉన్న డ్రయినేజీ సమస్యను పరిశీలించి, సంబంధిత వాటర్ వర్క్స్ అధికారి ఏఈ మజీద్ తో మాట్లాడి వెంటనే నూతన డ్రయినేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించాలని స్థానిక బస్తీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ దీపాలు పని చేయని చోట కొత్తవి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పాక సంతోష్, శ్రీనివాస్ గుప్తా, వేణు, వంజరి నాగరాజు, గుర్రం సాయి,



స్థానిక బస్తీ ప్రజలు శ్రీధర్, శ్రీను, కిషన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహీంద్రా మెగా ఫ్రీ సర్వీస్ క్యాంప్

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేటలో ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహీంద్రా మెగా ఫ్రీ సర్వీస్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించి మాట్లాడారు. అన్ని మహీంద్రా వాహనాలకు ఈ ఫ్రీ చేకప్ శిబిరం నిర్వహిస్తున్నాం అని తెలిపారు. వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సర్వీస్ జనరల్ మేనేజర్ సుభాన్, సర్వీస్ మేనేజర్ ప్రసాద్ రావు, వంగాల శ్రీకాంత్, కాళిదాసు, మాచర్ల వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ

సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఓయూలో ఓయూ ప్రధాన కార్యదర్శి మిథున్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చిత్రపటంలో లేని రాష్ట్రానికి ఊపిరి పోసి అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన మహనీయుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని సాధించిన ధీరోదాతుడు మాన్య ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ముఖ్యమంత్రి దేశం అభివృద్ధి కోసం కంకణ బద్ధులైతున్నారని తెలిపారు. దేశం కూడా వారి నాయకత్వాన్ని బలంగా కోరుకుంటుందని తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థుల తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె ప్రవీణ్ రెడ్డి, వలమల కృష్ణ బండారు, బండారు వీరబాబు, ఓయు పాలక మండలి సభ్యులు పెర్క శ్యామ్, పడాల సతీష్, వెంకట్ గౌడ్, కర్నాకర్‌రెడ్డి, అవినాష్ జంగం, కృష్ణ మెక్కల రవి, శ్రీకాంత్, రాజు, జిల్లా నాగయ్య, రవి, జంగన్న, శ్యామ్ సుందర్, నరేష్, అవినాష్, శ్రీకాంత్, అనిల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఐటెల్ బ్రాండ్ అంబాసిడర్‌గా హృతిక్ రోషన్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రముఖ మొబైల్ కంపెనీ ఐటెల్ తాజాగా బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌ను తమ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకున్నట్లు ఐటెల్ సంస్థ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. రికార్డు స్థాయి రిపీట్ కస్టమర్‌లతో కళకళలాడుతున్న మొబైల్ కంపెనీ ఐటెల్ కేవలం రూ.8 వేలకే సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తీసుకు వచ్చిన ఐటెల్ తమ మార్కెట్‌ను మరింత పెంచుకునేందుకు నడుం బిగించింది. ఐటెల్ మొబైల్ ఇండియాతో తమ అనుబంధం గురించి, భారతీయ వినియోగదారుల ఆకాంక్షలు, అవసరాలకు తోడ్పడుతున్న ఐటెల్ మొబైల్ మిషన్‌ను హృతిక్ రోషన్ అభినందించారు. ఆధునాతనమైన, నూతన తరపు, సరసమైన స్మార్ట్‌ఫోన్‌లతోఐటెల్ మొబైల్ మెరుగైన జీవితాన్ని గడపటానికి తోడ్పడుతుందన్నారు. ఐటెల్‌తో డిజిటల్‌గా ప్రగతిశీల, సాధికారిత కలిగిన భారతదేశపు దిశగా నడిపించే అద్భుత ప్రయాణంలో భాగం కావడానికి ఆసక్తిగా ఉన్నానని పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ తీరుపై విద్యార్థుల ఆవేదన

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఇంటర్నల్ ప్రాక్టికల్స్‌కి ఎగ్జామినర్స్‌గా స్కూల్ పీఈటీలు ఉంటారనీ, అర్హులైన అభ్యర్థులను వేయకుండా ప్రిన్సిపాల్ సత్యనారాయణ స్కూల్ పీఈటీలను, డీపీఈడీ, బీపీఈడీ ఫ్యాకల్టీని ఎగ్జామినర్స్‌గా వేసి ఉస్మానియాలో ఎంపీఈడికి ఉన్న విలువను సమాజంలో తగ్గించే విధంగా చేస్తున్నదాన్ని బీపీఈడీ విద్యార్థులు ఒక ప్రకటనలో వినోద్, సతీష్, జగదీష్, రాజేష్, అశోక్, మహేశ్ ఆందోళన వ్యక్తం చేశారు.

మెగా బ్లడ్ డోనేషన్ క్యాంపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం కేసీఆర్ జన్మదినానిష్న్న పురస్కరించుకుని గురువారం టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో చేపట్టిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపునకు జిల్లా రవాణాశాఖ ఉద్యోగులు హాజరై రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఆర్టీఏ యూనిట్ అధ్యక్షుడు ఎ.అరుణేందర్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు మహ్మద్ పర్వేజ్, ప్రచార కార్యదర్శి కె.కార్తీక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నవీన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ పాల్గొన్నారు.



న్యాక్ ఆధ్వర్యంలో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కోర్సు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మాదాపూర్‌లోని న్యాక్ ఆధ్వర్యంలో 'ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కోర్సును అందిస్తున్నామని ఆ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య గురువారం తెలిపారు. నేషనల్ అకాడామి ఆఫ్ కన్‌స్ట్రక్షన్(న్యాక్), జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చరల్ మరియు ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ(జేఎన్ఎఫ్ఏయూ) సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కోర్సును అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ కాలం ఏడాది పాటు ఉంటుందన్నారు. సివిల్, మెకానికల్, ఆర్కిటెక్చర్ లేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణతతోపాటు రెండు సంవత్సరాల అనుభవం గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. 2023-2024 విద్యా సంవత్సరం ప్రవేశం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఞఞఞ.ఋఞ.వఞఋ.ఋఅ వెబ్‌సైట్‌లోగానీ లేదా 9247440628, 9676287287లో సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ
మల్కాజిగిరి
శుక్రవారం 17 ఫిబ్రవరి 2023

పద్మావతి జ్యూవెలరీ షాప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలో పద్మావతి జ్యూవెలరీ షాపును స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింహ చారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల బాల్ రెడ్డి , రాజేశ్వర్ రెడ్డి ,బత్తుల శ్రీకాంత్ యాదవ్, బొడిగె ప్రభు గౌడ్, నరసింహ వంశరాజ్, నర్సింగరావు, సాయిబాబాగౌడ్, రాజు గౌడ్ ,రామకష్ణ ,విశ్వనాథ్, శేఖర్ నాయక్ ,సదానందం తదితరులు పాల్గొన్నారు

కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారిని కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

చిన్న చెర్లపల్లి మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న 20 మందికి వెంటనే ఆస్పత్రికి పంపించి ఆపరేషన్లు చేయించారు. ఈ మేరకు కంటి ఆపరేషన్లు చేయించుకున్న 20 మందిని మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆస్పత్రికి వెళ్లిపలకరించి, వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అలాగే వారికి పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. పలకల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

8 వేల డ్రైవింగ్ లైసెన్సులు రద్దు

- పెరుగుతున్న డ్రంక అండ్ డ్రైవ్ కేసులు
- గతేడాదిలో 5819 లైసెన్స్‌లు సస్పెండ్
- ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే చర్యలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర పరిధిలో మహానగరంలో ఏటేటా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కట్టడికి రవాణాశాఖ, పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దుకు రవాణాశాఖకు సిఫార్సు చేస్తోంది. గ్రేటర్ పరిధిలో రెండేండ్ల కాలంలో దాదాపు 8418 మంది లైసెన్సులను సస్పెండ్ చేశారు. జిల్లాలో 2021 సంవత్సరంలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన 2,599 మంది డ్రైవింగ్ లైసెన్సులను జిల్లా రవాణాశాఖ రద్దు చేసింది. అయితే ఒకవైపు పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేసినా.. నగరవ్యాప్తంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉంది. దీనికితోడు హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయడం, రాంగ్‌రూట్, ర్యాష్ డ్రైవింగ్ వంటి వాటి పట్ల ఆర్టీఏ, పోలీసు అధికారులు కఠినమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవడంతో 2022 సంవత్సరంలో సుమారు 5,819 మంది డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేసినట్టు హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ)



జె.పాండురంగ నాయక్ తెలిపారు. వాహనదారులు ఇకపై అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించినా.. తాగి వాహనం నడిపినా రవాణాశాఖ, పోలీసులు సంయుక్తంగా వాహనదారులపై కొరడా ఝుళిపిస్తామని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే ఆరు నెలల వరకు డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్, ఘోర తప్పిదాలకు కారణమైన వారి లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేస్తామని ఆయన చెప్పారు.

ట్రాఫిక్ అదనపు సీపీతో జేటీసీ భేటీ



నగర అదనపు పోలీసు కమిషనర్(ట్రాఫిక్) జి.సుధీర్‌బాబుతో గురువారం హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ భేటీ అయ్యారు. నగర పరిధిలో ఏటేటా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కట్టడికి తీసుకుంటున్న చర్యలు.. వస్తున్నా సత్ఫలితాలపై ఈ సందర్భంగా వారు చర్చించుకున్నారు. అయితే నగరంలో డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో ప్రతిరోజు పదుల సంఖ్యలో పట్టుబడుతున్నారని.. కానీ ఆ కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న లైసెన్సుల వివరాలను ఎప్పటికప్పుడు రవాణాశాఖకు చేరవేయడంలో జాప్యం జరుగుతోందని, దాని నివారణకు చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు



నవతెలంగాణ -నాచారం

సులువుగా డబ్బు సంపాదిస్తూ జల్సాలకు అలవాటు పడిన ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డ సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏసీపీ నరేష్ రెడ్డిలు నాచారం పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలను వెల్లడించారు. అస్సాం రాష్ట్రంలోని దుబ్బాక నాగన్‌కు చెందిన మహమ్మద్ అబ్ బుక్కర్ సిద్ధిక్ వత్తిరీత్యా డ్రైవర్. అతను సుహానా బేగంతో కలిసి నాచారం బాబానగర్‌లో ఓ ఇంటిని అద్దెకి తీసుకొని సహజీవనం కొనసాగిస్తున్నాడు. అలాగే గంజాయి సరఫరా చేస్తూ గతంలో పలు కేసుల్లో నేరస్తుడిగా ఉన్న మరో నిందితుడు సల్మాతో కలిసి వీరు గంజాయి విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో సిద్ధిక్, సుహానా బేగంలు అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి ఇంట్లో మూడు కేజీల గంజాయి లభ్యమయింది. గంజాయిని, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు డీసీపీ వెల్లడించారు. సల్మా పరారీలో ఉన్నాడు.సమావేశంలో నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై లు సారంగపాణి, కుమారస్వామి, మహిళా కానిస్టేబుల్ లు శ్రీదేవి, లలిత పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థులకు గంజాయి అలవాటు చేస్తున్న వ్యక్తి అరెస్టు

- పాఠశాలను సందర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

ఎల్లేష్ అనే వ్యక్తి పాఠశాలలో విద్యార్థులకు గంజాయి అలవాటు చేస్తూ వారిని గంజాయికు బానిస చేస్తున్నాడని కొందరు కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్‌కు సమాచారం అందించడంతో నాయకులు కనక రాజ్ గౌడ్, స్థానిక వాసులు రెక్కీ నిర్వహించి అతన్ని పట్టుకుని పోలీసులకు పట్టించారు. అనంతరం పాఠశాలకు వెళ్లిన కార్పొరేటర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావుతో మాట్లాడి విద్యార్థులకు గంజాయి వల్ల కలిగే అనార్థలపై అవగాహన కల్పించాలని, గేట్ దగ్గర సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు.కుషాయిగూడ సీఐ వెంకటేశ్వర్లుతో మాట్లాడి పాఠశాల చుట్టూ పక్కల పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల బాల్ రెడ్డి , కనకరాజు గౌడ్, నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్,ధనుంజయ గౌడ్, నరసింహ వంశరాజ్, నర్సింగరావు, సాయిబాబాగౌడ్ , ,రామకష్ణ ,విశ్వనాథ్, శేఖర్ నాయక్ ఉన్నారు.

భావి తరాలకు ఆదర్శ నాయకుడు కేసీఆర్

- బీజేపీని ఎదుర్కొనేది కేవలం బీఆర్ఎస్
- బీఆర్ఎస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

భావితరాలు ఆదర్శంగా తీసుకునే నాయకుల్లో కేసీఆర్ ఒకరని, దేశంలో బీజేపీ అవలంబిస్తున్న ఫాసిస్ట్ విధానాలను తిప్పి కొట్టే సమర్థత కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీకే ఉందని బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా " నవతెలంగాణ ప్రతినిధి" తో ఆయన ముచ్చటించారు. ఆయన అభిప్రాయాలు ఆయన మాటల్లోనే



దేశానికి దిక్సూచి కేసీఆర్...

'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి జరుగు తున్న అన్యాయంపై లెక్కలతో సహ వివరించి సొంత పార్టీపై పోరాటం చేయడమే కాకుండా పదవీని త్యజించి టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేసి పద్నాలుగు సంవత్సరాల పాటు అలుపెరుగని పోరాటం చేసి చివరకు డిల్లీ పాలకుల మెడలు వంచి ప్రత్యక్ష రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్. నేడు తెలంగాణ కు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా సేవ చేయడమే కాకుండా దేశంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారు. అదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో పార్టీని విస్తరించి దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక కోసం కష్టపడుతున్నారు. తెలంగాణ ను ఎలా అభివృద్ధి చేశారో దేశాన్ని కూడా అదే విధంగా అభివృద్ధి చేయాలనేది కేసీఆర్ లక్ష్యం.

బీజేపీ ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్ కే ఉంది...

కేంద్రంలో రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడీ సంక్షేమ పాలన అందించకపోవడంతో పాటు ప్రభుత్వ రంగాలను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేయడం అందరం చూస్తున్నాం. బీజేపీని ఎదుర్కొని ప్రతిఘటించాల్సిన కాంగ్రెస్ సమర్ధవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో విఫలం అయ్యిందనే చెప్పాలి. భవిష్యత్తులో బీజేపీని ఎదుర్కొవాడం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

నిరాడంబరంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు....

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బోడుప్పల్ కార్పొరేషన్‌లో నిరాడంబరంగా జరిపేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం. దీనికి పాలక వర్గ సభ్యులు కూడా వారి వారి డివిజన్లలో కేసీఆర్ జన్మదిన వేడుకల ఏర్పాట్లు చేస్తున్నారు.

కేసీఆర్ బాటలోనే నడుస్తా..

- బీఆర్ఎస్ నాచారం అధ్యక్షులు ముత్యంరెడ్డి



నవతెలంగాణ-నాచారం

సీఎం కేసీఆర్ అడుగుల్లో అడుగులేస్తూ ముందుకు సాగుతూ ప్రస్తుత బీఆర్ఎస్ నాచారం డివిజన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న మేకల ముత్యంరెడ్డి.. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. 'ఏమని చెప్పను ఎంతని చెప్పను నా కేసీఆర్ శోధించి సాధించిన విజయాలను.,, ఉద్యమ ప్రస్థానంతో మొదలైన నా ప్రయాణం 60 ఏండ్లు దాటిన అభిమాన నాయకుడు కేసీఆర్ అడుగుజాడల్లోనే ఎత్తిన జెండా దించలేదు. ఉద్యమ ఉత్సాహం సన్నగిల్లలేదు. ఊపిరి ఉన్నంతవరకు కేసీఆర్ బాటలోనే నడుస్తానని శపథం చేస్తున్నాను. 22 ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో అవమానాలు, నిర్బంధాలు, జైలు జీవితాలు గడిపిన సంఘటనలు గుర్తు చేసుకుంటే కన్నీళ్లు ఆగవు. స్వరాష్ట్ర సాధన కోసం. ప్రాణమిచ్చే నాయకుడి కోసం సర్వం కోల్పోయిన ఇంటిల్లాదులం పస్తులుండైనా నాటి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊది. కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రాన్ని సాధించుకున్న సంతోషం. జీవితంలో మరిచిపోని మరపురాని ఘట్టం. అంతటి త్యాగాలకు ప్రతిఫలంగా ముఖ్యమంత్రి కేసీఆర్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సైతం ముత్యం నాచారం కేసీఆర్ అంటూ సంబోధిస్తారు. అదిష్టానం ఆశీస్సులతోనే పార్టీ బలోపేతానికి పని చేస్తున్నానే తప్ప పార్టీ పదవులను అడ్డం పెట్టుకొని గ్రూప్ ఇజం కానీ స్వార్థ ప్రయోజనాలు కానీ ఏనాడు ఆలోచించలేదని వెల్లడించారు.

విద్యార్థులు ప్రతిభను చాటేందుకు విజ్ఞాన ప్రదర్శన

- కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఎంతగానో తోడ్పడుతుందని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను సందర్శించి అనంతరం పాఠశాలలో సైన్స్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సైన్స్‌పై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నెల్సన్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో ప్రతినిధులు అమర్నాథ్, సబిత, శేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అస్మత్ పేట్ చెరువు కట్టమీద నిరుద్యోగ యువకులు ఏర్పాటుచేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను గురువారం డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ భాయ్, నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ అజాద్ , ఆబిద్ భాయ్, మైనార్టీ ప్రెసిడెంట్ జహంగీర్, సలీం, ఇబ్బు కార్యకర్తలు పాల్గొన్నారు

లలిత బ్రాండ్ రైస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభం

నవతెలంగాణ- నేరేడ్ మెట్

శ్రీ బేకరీ దగ్గరలో శ్రీ లలిత బ్రాండ్ రైస్ ఎంటర్‌ప్రైజెస్‌ను గురువారం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నిర్వాహకుడు పి.రఘురాం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు మాట్లాడుతూ.. స్వచ్ఛమైన నాణ్యతతో కూడిన బియ్యం, మైదా రవ్వ, బాస్మతి రైస్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. తదనంతరం అభిమానుల కోరిక మేరకు మైనంపల్లి హనుమంతరావు వివాహ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దశరథ రెడ్డి, వెంకటేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.



డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన పత్తి కుమార్

నవతెలంగాణ-కాప్రా



జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం చైర్మెన్ పత్తి కుమార్ గురువారం కలిసి కాప్రా సర్కిల్ పారిశుధ్య విభాగానికి సంబంధించి వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకుంటే తాను అడిగిన సమాచారానికి బదులు సంబంధం లేని సమాచారం ఇచ్చారని తెలిపారు. ఈ విషయంపై మరల అప్పిలేట్ అధికారి -2కు నేడు మరల సమాచారం కావాలని దరఖాస్తు చేసినట్టు చెప్పారు. ఇట్టి విషయంపై డిప్యూటీ కమిషనర్ కి వివరించడం జరిగిందని..తప్పుడు సమాచారం ఇచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని సరైన సమాధానం ఇవ్వగలరని కోరాననన్నారు.

కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- పూజలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి
- క్రీడోత్సవాలు ఘనంగా జరుపుకోవాలి : మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వేదపండితుల మంత్రోచ్చరణలతో వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆలయంలో ఉదయం విఘ్నేశ్వర పూజతో వేదపండితులు బ్రహ్మోత్సవాలను అంకురార్పణ చేశారు .ఆలయ మండపంలో ఆలయ చైర్మెన్ తటాకం రమేష్ శర్మ దంపతులతో వేదపండితులు పుణ్యాహవచనం,ఋత్విక్ వరణము ,యాగశాలా ప్రవేశం ,అఖండ జ్యోతి ప్రతిష్ఠాపనము,అగ్ని ప్రతిష్ఠాపన ,భేరిపూజ ,ధ్వజారోహణ ,మంత్ర పుష్పం,పరాకస్తనం తీర్థప్రసాద పూజలు కార్యక్రమాలు ఘనంగా నిర్వాహించారు.

పూజలో పాల్గొన్న మంత్రి

బ్రహ్మోత్సవాలలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ చామకుర మల్లారెడ్డి విచ్చేయడంతో ఆలయా చైర్మెన్ తటాకం రమేష్ శర్మ, ఈఓ సుధాకర్ రెడ్డి లు వేదపండితులతో కలిసి



పూర్ణకుంభంతో ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం మహామండపంలో స్వామివారి ఆశీర్వచనలను ,మహాప్రసాదాలను వేదపండితులు అందజేశారు. కార్యకమంలో ఆలయ ధర్మకర్తలు ,ఆర్‌డిఓ రవి , జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్ ,ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ ,కీసర సర్పంచ్ నాయ కపు మాదురి వెంకటేష్ ,ఉప సర్పంచ్ లక్ష్మణ్ శర్మ , బీఆర్ఎస్ కీసర మండల అధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్ రెడ్డి , బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.



క్రీడోత్సవాలు ఉత్సహంగా జరుపుకోవాలి..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వాహిస్తున్న జాతర క్రీడాలు ఉత్సహంగా క్రీడాకారులు జరుపుకోవాలని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కీసరగుట్టలోని జాతర క్రీడా ప్రాంగణంలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లాలో ప్రసిద్దిగాంచిన కీసరగుట్ట జాతర ఉత్సవాలు వైభవంగా జరిగేలా అధికార యాంత్రాంగం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కేసరిగిరి క్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నడం చాల సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలల్లో రాణించాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత గ్రామాలల్లో పాఠశాలలు పెరిగాయన్నారు.ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ పలితాలు సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే కష్టపడితే చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుదని తెలియజేశారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన మంత్రి మల్లారెడ్డి

బహ్మోత్సవాల్లో పాల్గోనేందుకు వచ్చిన మంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారు. అధికారులు విద్యార్థుల క్రీడావందనం కోసం ఏర్పాటు చేసిన వేదిక దగ్గరకు మంత్రి మల్లారెడ్డి వచ్చి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కేసీఆర్ జిందాబాద్ అంటూ వేదిక దగ్గర మంత్రి నినాదాలు చేయగా అధికారులు చెప్పిన మంత్రి పెడచెవిన పెట్టడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు .

వంశరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం

బ్రహ్మోత్సవాల్లో ప్రతియేటా భక్తులకు ఉచితంగా వంశరాజ్ సంక్షేమసంఘం నిర్వాహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు . వంశరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంశరాజ్ మల్లేష్ ఆధ్వర్యంలో ఎంతో మంది భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వాహించడం చాల సంతోషమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వంశరాజ్ మల్లేష్ మాట్లాడుతూ అన్నిదానల్లోకెల్లా అన్నదానం ఎంతో గోప్పదన్నారు.భక్తులకు ప్రతియేటా ఉచితంగా అన్నదానం చేస్తున్నమని



పేర్కోన్నారు. భక్తుల అభిమానాన్ని మరింతగా పోంది మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తమన్నారు.కార్యక్రమంలో చర్లపల్లి కార్పోరేటర్ బోంతు శ్రీదేవి పాల్గోన్నారు.

వాసవి ఆర్య వైశ్య నిత్యాన్నదానంలో పాల్గోన్న మంత్రి మల్లారెడ్డి

రామలింగేశ్వరస్వామి ఆలయ సమీపంలోని శ్రీ వాసవి ఆర్య వైశ్య నిత్యాన్నదాన సత్రంలో ప్రతి యేటా మహ శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఉచితంగా నిర్వాహిస్తున్న అన్నదానంలో మంత్రి మల్లారెడ్డి పాల్గోన్నారు. మంత్రి మల్లారెడ్డికి వాసవి ఆర్య వైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు బెలిదె రమేష్ గుప్తా , ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా , ఉత్సవ కమిటీ చైర్మెన్ ఆర్.తిరుమలేష్ గుప్తాలు శాలువతో ఘనంగా సన్మానించారు. భక్తులకు ఉచితంగా అన్నదానం నిర్వాహించడం చాల సంతోషం అన్నారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆర్.శ్రావణ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.



రైతు వేదికలో హరితహారం కట్టెలు దగ్ధం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు రైతు వేదికలో పెట్టిన హరితహారం ఎవెన్యూ ప్లాంటేషన్ సంబంధించిన కట్టెలకు నిప్పు అంటుకొని గురువారం దగ్ధం అయ్యాయి. కాగ నిప్పు ఎలా అంటుకుంది ఎవరు పెట్టారు అనే వివరాలు తెలియాల్సి ఉంది. సంబంధిత శాఖ అధికారులు విచారణ చేసి ఎంత నష్టం వచ్చిదనే వివరాలు వెల్లడించాల్సిసి ఉంది.

తప్పిపోయిన చిన్నారిని తల్లి వద్దకు చేర్చిన హెడ్ కానిస్టేబుల్



నవతెలంగాణ - కూకట్ పల్లి

ఇంటి నుంచి తప్పిపోయి రోడ్డుపై తిరుగుతున్న పాపను కూకట్ పల్లి పోలీసులు తల్లి వద్దకు చేర్చారు. వివరాల్లోకెళ్తే. కూకట్ పల్లి బాగ్ అమీర్ కాలనీలో రోడ్డు పై ఒంటరిగా భయంతో అనుమానాస్పదంగా తిరుగుతున్న మూడేండ్ల చిన్నారిని పెట్రోల్ మొబైల్ విధుల్లో ఉన్న కూకట్ పల్లి హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ రావు గమనించారు. పాపను కాలనీలో అలాగే ఆటో స్టాండ్‌లలో విచారించి ఆమె తల్లి దుర్గ వివేకానందనగర్‌లో ఉంటుందనే సమాచారం తెలుసుకుని తల్లికి అప్పగించారు.

ఒకరికి ఆదాయం.. మరొకరికి ప్రాణ సంకటం

- నివాస గృహాల మధ్యే తిను బండారాలు, పిండి వంటల తయారీ
- పొగ, ఘాటైన వాసనలతో ఇబ్బంది పడుతున్న స్థానికులు
- ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని ఆవేదన

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మనిషి మానవత్వపు విలువలు తుంగలో తొక్కి ముందుకు సాగుతున్న రోజులివి. తమ వల్ల ఎదుటి వారికి హానీ కలుగుతుందని తెలిసి కూడా కొందరు డబ్బు సంపాదనకే తమ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. తమ వల్ల సాటి మనుషులు రోగాల భారీన పడుతున్న వ్యాపారస్తులు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. తినుబండారాల తయారి కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల స్థానిక ప్రజలు నిత్యం పొగ, ఘాటైన వాసనలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వద్దులు, చిన్నారులు సైతం అస్తమా, శ్వాస కోశ వ్యాధులతో భాధపడుతున్నారు. స్థానికులను అనారోగ్యానికి గురి చేస్తున్న తినుబండారాల తయారి కేంద్రంపై "నవ తెలంగాణ " ప్రత్యేక కథనం.

వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్‌లోని నాగార్జున విద్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఓ తిను బండారాల తయారీ కేంద్రం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు



తున్నారు. నిత్యం ఘాటైన వాసనలు, దట్టమైన పొగవల్ల తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ తినుబండారాల తయారీ కేంద్రాన్ని నివాస గహాల మధ్య నుంచి తరలించాలని సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్వహకులను స్థానిక నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్యాటరింగ్ కేంద్రం నుంచి వెలువడే



ఘాటైన వాసనల వల్ల , పొగ వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నిర్వహకులను ప్రశ్నిస్తే స్థానికులపై దాడులు చేస్తున్నారని వాపోయారు. ఎన్నో సార్లు పోలీసులకు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాహకులకు స్థానిక నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రెండు సార్లు అగ్ని ప్రమాదం ...

క్యాటరింగ్ కేంద్రంలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గతంలో రెండు సార్లు భారీ అగ్ని ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల ఎప్పుడు ఎలాంటి సంఘటనలు ఎదుర్కోనవలసి వస్తుందోనని బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఉన్నతాధికారులు, తినుబండారాల తయారు కేంద్రాన్ని ఇక్కడి నుంచి తరలించడంతో పాటు నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో స్థానికులందరూ కలిసి ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేయడంతో పాటు పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ మొద్దు నిద్ర వీడి చర్యలు తీసుకుంటారో .. లేదో వేచి చూడాలి ... మరి..!

పాలసీ పేరుతో రూ. 1.60 కోట్లు మోసం

- ఐదుగురు నిందితులు అరెస్టు



నవతెలంగాణ-హయత్‌నగర్

హెల్త్ పాలసీ పేరుతో భారీ మోసాలకు పాల్పడిన సైబర్ నేరగాళ్లను రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం ముర్సీద్ అన్సారీ అలియాస్ ఏరియాన్, వికాస్ సింగ్, తరుణ్ శర్మ, మనీష్ తంగర్, లలిత్ కుమార్ వీరంతా ఘజియాబాద్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర వాసులు. అందులో ముగ్గురు బీమా పాలసీ వ్యక్తులను ఎలా మోసం చేయాలో సిద్ధ హస్తులుగా ఉన్నారు. కొందరు నకిలీ కాల్ సెంటర్‌లో ఉత్తరప్రదేశ్‌లో పనిచేసేవారు. ఆ తరువాత సొంతంగా కాల్ సెంటర్ ప్రారంభించడానికి ప్రయిత్నించారు. ఇదిలా ఉండగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఈసీఐఎల్‌లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉద్యోగి అయిన 2016లో పాలసీ చేయించుకున్నాడు. మొత్తం అతనితో పాటుగా 11మంది పేరిట పాలసీ చేసాడు. ఈ మేరకు ఉద్యోగి బ్యాంక్ లో అట్టి డబ్బులు కూడా వచ్చాయి. దాంతో అతని వివరాలు సేకరించిన సైబర్ నిందితులు దానికి సంబంధించిన రూ. 2కోట్లు, 5 కోట్ల రూపాయల చెక్కులు వచ్చాయని బాధితుడికి వాట్సప్ లో పంపారు. అందుకు సంబంధించిన డబ్బు విడుదల కావాలి అంటే రూ. 1.60కోట్లు జీ ఎస్ టీ చెల్లించాలని చప్పగా అతను అట్టి డబ్బును ఆన్‌లైన్ రూపంలో చెల్లించాడు. అట్టి విషయం బాధితుడి కుటుంబ సభ్యులకు తెలియగా ప్రస్తుతం డబ్బు విషయంలో జరిగిన దంతా చీటింగ్ అని తెలిసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 7ఫోన్లు,14సిమ్ కార్డులు,లాప్ టాప్,హార్డ్ డిస్క్,ఎస్ ఎస్ డీ కార్డ్,1 ,50,000 నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.

సుభాష్ నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే కేపీ వివేకానంద, తెలంగాణ శాసనమండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సహకారంతో సుమారు రూ.1 కోటితో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. గురువారం సిమెంట్ రోడ్డు వేయించిన కార్పొరేటర్‌కుసుభాష్ నగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు బస్తీ వాసులు మాట్లాడుతూ.. తమకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్న సురేష్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా కలిసికట్టుగా బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వైద్య విద్యార్థులను ఆదుకున్న ఉజ్బెకిస్థాన్



- ప్రత్యేకంగా 2వేల ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు
- హైదరాబాద్‌లో టీఎంఏ దక్షిణాసియా ప్రాంతీయ కార్యాలయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో ఉక్రెయిన్ నుంచి వైద్యవిద్య మధ్యలో వదిలిపెట్టి వచ్చేసిన భారతీయ విద్యార్థులు ఎంబీబీఎస్ కొనసాగించేందుకు వీలుగా, ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ తమ దేశంలో 2వేల మెడికల్ సీట్లను కేటాయించింది. ఉక్రెయిన్‌లో తమ మునుపటి చదువులను కోల్పోకుండా సరసమైన ఖర్చుతో 500 మంది మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును ఉజ్బెకిస్థాన్ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి, తాష్కెంట్ మెడికల్ అకాడమీ రెక్టార్ కలిసి.. ఎంహెచ్‌ఐఏ ఆరోగ్య మంత్రిత్వ శాఖ భారతీయ ప్రతినిధి, డైరెక్టర్ నియో డాక్టర్ దివ్య రాజ్ సహాయంతో కాపాడారు. 1000 మంది విద్యార్థులను బుఖారా స్టేట్ మెడికల్ ఇన్ స్టిట్యూట్, 500 మంది విద్యార్థులను ఉజ్బెకిస్థాన్ లోని ఇతర సంస్థలు చేర్చుకున్నాయి. టీఎంఏ, బుఖారా అనేవి ఆధునిక మౌలిక సదుపాయాలు, అదనపు శిక్షణ కోసం భారతీయ, అంతర్జాతీయ ప్రొఫెసర్లతో కూడిన... అధునాతన మల్టీ-స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రులు సైతం ఉన్న అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు. పరిమిత సీట్లు, అధిక ఫీజుల కారణంగా, భారతదేశానికి చెందిన మధ్యతరగతి విద్యార్థులు విదేశాలలో ఎంబీబీఎస్ చదువుతారు. కానీ, కొందరు మధ్యదళారులు విద్యార్థులను తప్పుదోవ పట్టించి, మోసం చేస్తున్నారు. దీన్ని నివారించడానికి ఉజ్బెకిస్థాన్‌కు చెందిన టీఎంఏ తన వ్యూహాత్మక భాగస్వామి నియో ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ లిమిటెడ్‌తో కలిసి హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో తమ దక్షిణాసియా ప్రాంతీయ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించింది. దీని ద్వారా.. పారదర్శకమైన, సత్వరసేవలతో నేరుగా ప్రవేశాలను అందించడం ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది. ఉక్రెయిన్ నుంచి తిరిగొచ్చిన భారతీయ విద్యార్థుల ధైర్యాన్ని రెక్టార్ ప్రశంసించారు. సమాచారం, సేవలు నేరుగా పొందడానికి హైదరాబాద్‌లోని టీఎంఏ ప్రాంతీయ కార్యాలయాన్ని సంప్రదించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు.

టీఎంఏ, ఉజ్బెకిస్థాన్ ప్రతినిధి బందం నియో గ్రూపుతో మంత్రి హరీశ్‌రావును కలిసి, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత భారతీయ విద్యార్థులకు కేటాయించిన 2000 కోటాలో 500 మంది విద్యార్థులను టీఎంఏ, 1000 మందిని బుఖారా, మిగిలిన 500 మందిని ఇతర సంస్థలు చేర్చుకున్నాయని ఆయనకు చెప్పారు. భారతదేశానికి చెందిన తెలుగు విద్యార్థులు, ఇతర విద్యార్థుల క్షేమ సమాచారం గురించి అడిగిన మంత్రి.. వారిలో తెలివైన మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు, వైద్యులు, చికిత్సల విషయంలో ఉజ్బెక్-తెలంగాణ ఉమ్మడి సహకారం గురించి కూడా చర్చించారు. ఇతర దేశాలతో పోలిస్తే అతి తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన చికిత్సను అందించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం వైద్య పర్యాటకానికి కూడా ప్రసిద్ధి చెందిందని మంత్రి వారికి తెలిపారు. తెలంగాణ విద్యార్థుల తరలింపులో డాక్టర్ దివ్య చేస్తున్న కషిని మంత్రి అభినందించారు. తెలంగాణ నుంచి అల్లోపతితో పాటు ఆయుష్ చికిత్సలనూ ఉజ్బెకిస్థాన్‌లో ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను అందించాల్సిందిగా తెలంగాణ ఆరోగ్య శాఖ కార్యదర్శిని ఆదేశించారు.

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



- పూడూరు సొసైటీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- మేడ్చల్

రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పూడూరు సొసైటీ చైర్మెన్ ఎస్.సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం సొసైటీ 44వ సర్వసభ సమావేశం చైర్మెన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ లావుడియా శ్యామ్ లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొదట రూ.25 వేల వరకు రుణ మాఫీ చేసిందని తరువాత రూ.25 నుంచి రూ.50 వేల లోపు ఉన్నవారికి మాఫీ వచ్చిందన్నారు. సొసైటీలో ఫ్రూట్స్, వెజిటేబుల్ క్లస్టర్ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఇది కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎంఎస్ఎంఈ వారి సహకారంతో నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఇది రైతులకి సువర్ణ అవకాశంగా మారనుందని సొసైటీ చైర్మెన్ నల్లబాపని సుధాకర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, మాజీద్ పూర్ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రఘు,ఎండీ సూర్య నారాయణ, మాజీ సర్పంచ్ నర్సింహ రెడ్డి,మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మాజీ ఎంపీపీ, టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ఘనంగా గురువారం 11వ రోజు జరిగింది. కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్, ద్వారకా నగర్ , మధుసూదన్ రెడ్డి నగర్, డీ నగర్, ఏఎంజి కాలనీ, ప్రతాప్ ఎస్టేట్స్, అంబేద్కర్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో కాంగ్రెస్ జెండాను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి ఎగరేశారు. గడప గడపకు హాత్ సే హాత్ జో అభియాన్ స్టిక్కర్ వేసి, కరపత్రాలను పంచారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు అన్యాయం చేశారంటూ వివరిస్తూ... కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కోసం చేసిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ హయంలో జరిగిన అభివద్ధిని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ , ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు ఆవిజే జెమ్స్, ఆనంద్ రావు, ఏ బ్లాక్ సెక్రెటరీ బాలయ్య ,ఎక్స్ వార్డ్ నంబర్ ఎండీ జాకీర్, జేస్సి పాల్ , హాఫీజ్ , ఆగమయ్య , సిద్దయ్య ,ఈశ్వర్, బాలరాజు, మంగమ్మ వనజ ,సాయి పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన ఓం శాంతి బ్రహ్మ కుమారీస్ సిస్టర్స్

నవతెలంగాణ-దుండిగల్



మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని ఓం శాంతి బ్రహ్మ కుమారీస్ సిస్టర్స్ కిషోరి, లావణ్య లావణ్య లక్ష్మీలు మర్యాద పూర్వకంగా కలిసి శుక్రవారం బాచుపల్లి నందు వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ దివ్య దర్శన మహోత్సవం ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరారు.

భగత్ సింగ్ , పెంచల్ రెడ్డి దిమ్మెల నిర్మాణాలకు శంకుస్థాపన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్, భగత్ సింగ్ నగర్ ప్రాంతంలో స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, భగత్ సింగ్ నగర్ ప్రాంత వ్యవస్థాపకులు దివంగత యాలమూరి పెంచలరెడ్డిల విగ్రహాలు స్థాపించుట కోసం దిమ్మెల నిర్మాణానికి(మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో) మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తంగ లక్ష్మారెడ్డి స్థానికులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ వంటి మహనీయుడి పేరు తమ ప్రాంతానికి పెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ ప్రాంతంలో అందరం సోదర భావంతో ఉంటామని ఆయన తెలిపారు. స్థానికులు బాలు నేత తదితరులు పాల్గొన్నారు.

సాయిలును పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్

ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తండ్రి శెనిగెల సాయిలును ఎమ్మెల్యే కేపీ వివేకానంద సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలు వారి నివాసం వద్ద కలిసి పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి, మనోధైర్యాన్ని కోల్పోకుండా భరోసా ఇవ్వడం జరిగింది. పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ప్రణయా ధనరాజ్ యాదవ్ ,సురేష్ రెడ్డి, గాజుల సుజాత, బాలాజీ నాయక్, శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీమ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ , వెంగయ్య చౌదరీ , చంద్రగిరి సతీష్, శ్రీనివాస్ , ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ జాయింట్ సెక్రటరీ దండుగుల స్వామీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడి, మహేందర్ రెడ్డి, 14వ డివిజన్ అధ్యక్షుడు బొబ్బా శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

పోచమ్మ విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ

నవతెలంగాణ-కూకట్ పల్లి ...

కూకట్‌పల్లి నల్ల చెరువు వద్ద శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పున్ణ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కార్పొరేటర్‌లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారిని శాలువాతో సత్కరించి





జ్ఞాపికలు అందజేశారు. అలాగే ఆలయ చైర్మెన్ నాయినేని తులసిరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యారావు, సీనియర్ నాయకులు కాంతారావు,వడ్డేపల్లి రాజేశ్వరరావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఆలయకమిటీ వారిని శాలువాతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, సంతోష్, విక్కి, రమనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన తహసీల్దార్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని తహసీల్దార్ సరిత గురువారం సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కౌడే మహేష్, పానుగంటి సుహాసిని మోహన్,బత్తుల శివ కుమార్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మెన్ ధాత్రిక కాశీనాథ్ వంజరి, సర్వేయర్ సదానందం, సీనియర్ అసిస్టెంట్ అనూష, అర్చకులు అయ్యప్ప, కార్తీక్, రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాజు, శివ గురు స్వాములు రుద్ర జనార్దన్,అత్వెల్లి శ్రీనివాస్ గౌడ్,ఎదుగని శ్రీనివాస్, సత్యనారాయణచారి, రెవెన్యూ సిబ్బంది,శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జగద్గిరిగుట్ట 126 డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తమ డివిజన్ల అభివద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ మమతని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టాక్ లక్ష్మణ్, సంతోష్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/ కుత్బుల్లాపూర్



అసెంబ్లీ సమావేశాల్లో దివ్యాంగుల సమస్యలు లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల పక్షపాతి అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే 3 వేలకు పైగా పెన్షన్ అందజేస్తూ అందరికీ అండగా ఉంటున్నారని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం సభ్యులు బీసు వెంకటేష్ గౌడ్, శ్రావణ్ కుమార్, ఏసు బాబు, భ్రమరాంబ, మంజుల, రమ, సమీర్ తదితరులు పాల్గొన్నారు .

కారు చీకట్లలో ఎగసిన కాంతి రేఖ కేసీఆర్

- ఆయన ప్రస్థానం ఆసాంతం ఒక త్యాగం.. ఒక చరిత్ర
- దేశానికే దిశానిర్దేశం చేసే సత్తా కలిగిన రాజకీయ దురంధరుడు
- ప్రపంచాన్నే తెలంగాణవైపు చూసేలా తీర్చిదిద్దిన దీక్షాదక్షుడు
- బూర్జువా, మతోన్మాద పార్టీలకు ప్రత్యామ్నాయంగా రూపుదిద్దిందే బీఆర్ఎస్
- 'నవతెలంగాణ'తో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

"ఉమ్మడి రాష్ట్రంలో కారుచీకట్లు కమ్ముకున్నాయి. నేడు 24 గంటలు విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్నాయి. నాడు తాగునీరు లేదు. నేడు ఇంటింటికీ రక్షిత తాగునీరు అందుతుంది. నాడు సాగునీరు లేదు, నేడు కాళేశ్వరంతోపాటు మిషన్ కాకతీయ ద్వారా యావత్తు తెలంగాణ ఆకుపచ్చని మాగాణంగా మారింది. నాడు వ్యవసాయం దండగ అన్నారు.. కేసీఆర్ త్యాగాలు, నిర్ణయాల వల్ల ఇపుడు పండుగలా తయారైంది. వరి పండిస్తున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది" అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ ఉత్పత్తులలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని, ఐటీ, పురపాలక మంత్రి కేటీఆర్ రాష్ట్రంలో సాంకేతిక విప్లవం తెచ్చి, నూతన ఆవిష్కరణల హబ్‌గా మార్చిందని ఆయన కొనియాడారు. పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, ఉపాధి కల్పనలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. రైతుబంధు, రైతుబీమా ఇచ్చి అన్నదాతలను ఆదుకుంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, రుణమాఫీ, ఉచిత విద్యుత్, దళితబంధు, కంటి వెలుగు, కేసీఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, హరితహారం, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గొర్రెల పంపిణీ, పట్టణ ప్రగతి, విదేశీ విద్యా పథకం, బతుకమ్మ చీరెలు.. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు వందల పైచిలుకు పథకాలను అమలు చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా గతంలో 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణ నేడు 33 జిల్లాలను ఏర్పాటు చేసి కొత్తగా సమీకృత కాలెక్టరేట్ కాంప్లెక్స్‌లను నిర్మించి ప్రజలకు పరిపాలన కేంద్రాలను చేరువ చేశారని, తెలంగాణ నేడు దేశానికే ఒక మోడల్ రాష్ట్రం అని అభివర్ణించారు. సీఎం కేసీఆర్ బర్త్ డే నేపథ్యంలో నవతెలంగాణతో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ముచ్చటించిన ప్రత్యేక అంశాలివి..!!

నవతెలంగాణ : కేసీఆర్ గురించి మీ మాటల్లో..?

జక్క : ఒక త్యాగం, ఒక చరిత్ర, ఒక సెక్యూలర్, సుపరిపాలకుడు, తెలంగాణకు చల్లని చంద్రుడు, తెలంగాణ వ్యతిరేకుల పట్ల భగ భగ మండే సూర్యుడు కలిస్తే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. నిండైన రాజనీతికి నిలువెత్తు సాక్ష్యం మా కేసీఆర్ సర్.

నవతెలంగాణ : ప్రత్యర్థులు పదేపదే చేస్తున్న కుటుంబ పాలనపై కామెంట్స్..?

జక్క : ప్రతిపక్షాలది గురువింద నీతి. కాంగ్రెస్‌లో నాటి నెహ్రూ నుంచి నేటి రాహుల్ గాంధీ వరకు ఒక్కటే కుటుంబానిది పెత్తనం. ఇటీవల మల్లిఖార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయినా పెత్తనం మాత్రం సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలదే. అలాగే బీజేపీలో కేంద్ర మంత్రి అమిత్ షా కొడుకు ఏ అర్హతలు లేకుండా బీసీసీఐ అధ్యక్షుడు కావచ్చు. రాజ్‌నాథ్ సింగ్ కొడుకు పంకజ్ సింగ్ నోయిడా ఎమ్మెల్యే కావచ్చు, దేవేంద్ర ప్రదాన్ కొడుకు ధర్మేంద్ర ప్రదాన్ కేంద్ర మంత్రి కావచ్చు, నారాయణ్ రాణే కొడుకు నీలేష్ రాణే ఎంపీ కావొచ్చు, గంగాధర్ ఫడ్నవిస్ కొడుకు దేవేంద్ర ఫడ్నవిస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి కావచ్చు, అలాగే సింధియాలది కుటుంబం కాదా, మేనకా గాంధీది కుటుంబం కాదా? జతిన్ ప్రసాద్‌దీ కుటుంబం కాదా? లాల్జీ టాండన్ది కుటుంబం కాదా? సుష్మాస్వరాజ్ ది కుటుంబం కాదా..? ఇలా చెప్పుకుంటూ పోతే వందల సంఖ్యలో వారసులున్నారు. బీజేపీలో వారి తండ్రులు, తల్లులు, మేనత్తలు, తనయులు, ఇలా వారసులందరూ పోటీ చేయవచ్చు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు కావచ్చు, వాళ్లది కుటుంబ పాలన కానప్పుడు కేసీఆర్‌ది మాత్రమే కుటుంబ పాలన ఎట్లా అవుతుంది..? కేసీఆర్ కుటుంబం నాడు తెలంగాణ ఉద్యమం చేస్తుంటే మీ కుటుంబమే ఎందుకు ఉద్యమం చేస్తుంది అని ఎవ్వరూ కూడా అడగలేదు ఎందుకు..?

తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రధాన ప్రత్యర్థి ఎవ్వరు..?

జక్క : తెలంగాణలో కేసీఆర్‌కు, దేశంలో బీఆర్ఎస్‌కు ఎదురులేదు. గతంలో కేవలం ప్రజల అండతోనే తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టాడు. ప్రజల మెప్పుకోసం కేసీఆర్ పనిచేస్తున్నాడు. కానీ ఎవ్వరో ఒకరి అండకోసమో, ఎవ్వరో ఒకరి మెప్పుకోసం కాదు.

వామపక్షాలతో పొత్తుపై..?

జక్క : ప్రజలలో ఉంటూ ప్రజా ఉద్యమాలను నిర్మించే వామపక్షాలు నేడు ఒక ప్రగతిశీల భావాలతో పనిచేస్తున్న ప్రభుత్వంతో కలిసి రావడం హర్షించదగ్గ పరిణామం.

దేశ రాజకీయాల్లో కేసీఆర్ ప్రభావం ఎలా ఉండబోతుంది..?

జక్క : కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్. ఆరు దశాబ్దాల పాటు ఈ దేశాన్ని ఏలిన కాంగ్రెస్ దేశాన్ని అంధకారంలోకి నెట్టింది. అలాగే హిందువులు ప్రమాదంలో ఉన్నారని రెండు దఫాలు అధికారంలోకి వచ్చిన బీజేపీ నేడు దేశాన్నే ప్రమాదంలో నెట్టింది. దేశ సంపదను అదానీ, అంబానీ కంపెనీలకు దోచిపెట్టి నేడు దేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశారు. ఈ పరిస్థితిల్లో కొత్త రాష్ట్రంగా ఏర్పడిన ఎనమిది యేండ్లలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో యావత్తు దేశంలోని మిగిలిన 28 రాష్ట్రాలకు ఒక దిక్సూచిలా మారింది. దేశంలోని అనేక రాష్ట్రాల ప్రజలు మాకు కేసీఆర్ లాంటి నాయకుడు ఉంటే బాగుండు అనుకుంటున్నారు. కావున దేశ రాజకీయాల్లో కేసీఆర్ ఒక నిర్ణయాత్మక శక్తిగా మారుతారనే విశ్వాసం మాకుంది.

పీర్జాదిగూడలో అభివృద్ధి పనుల తీరు ఎలా ఉంది?

జక్క : నేడు రాష్ట్రంలోని, దేశంలోని మున్సిపాల్టీలకు, మున్సిపల్ కార్పొరేషన్‌లకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో ఒక ఐకాన్. ఈ క్రమంలోనే దేశంలోని అనేక స్థానిక సంస్థల ప్రతినిధులతో పాటు మాల్దీవ్స్ దేశ ప్రతినిధులు కూడా పీర్జాదిగూడలో జరుగుతున్న అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. కేవలం మూడేండ్లలోనే సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సహకారంతో రూ.264.97 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి అభివృద్ధి ఒక జాడగా పీర్జాదిగూడను మార్చినం. మొత్తం 26 డివిజన్లలో సుమారు రూ.90.90లక్షల నిధులు వెచ్చించి పార్కులను నిర్మించాం. తడి, పొడి చెత్త సేకరణ 100 శాతం జరుగుతుంది. రూ.3.80కోట్లతో సమీకత వ్యర్థ పదార్థాల పార్కును, రూ.1.03 కోట్ల నిధులను వెచ్చించి ఎఫ్ఎస్‌టీపీ (ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)ను, ప్రజల, బాటసారుల సౌకర్యార్థం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ పీర్జాదిగూడ కార్యక్రమంలో భాగంగా రూ.114.5 నిధులతో సుమారు 13 (48 సీట్లు) పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించాం. ఇందులో ప్రత్యేకంగా మహిళలకు షీ టాయిలెట్‌ను కూడా నిర్మించడం జరిగింది. ప్రజలందరికీ రక్షిత తాగునీరు అందించాలనే సంకల్పంతో రూ.39.10 కోట్లతో రిజర్వాయర్లను నిర్మించడంతో పాటు వరద నీటికి శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.110కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

కార్పొరేషన్ ప్రత్యేకతలు ఏమిటీ..?

జక్క : కోవిడ్-19 మహమ్మారి విలయతాండవం చేస్తున్న సమయంలో దేశంలోనే ప్రప్రథమంగా ఒక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోవిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి కోవిడ్ రోగులకు మెరుగైన చికిత్స అందించిన ఘనత పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్‌కు దక్కింది. అలాగే ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసిన సమయంలో నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించాలనే సంకల్పంతో ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను నిర్వహించి వందల మంది యువతకు శిక్షణ అందించారు. అలాగే గతంలో ట్విన్ సిటీస్‌కే పరిమితమైన సెట్విన్ సేవలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో ఇప్పటివరకు 1200 పైచిలుకు మహిళలు, యువతీ,యువకులు స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ పొంది ప్రస్తుతం స్వయంగా ఉపాధి పొందుతున్నారు. ఇలా అనేక ఆదర్శవంతమైన అభివద్ధి కార్యక్రమాలను కేవలం మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేశాం. మరో రెండు సంవత్సరాల్లో ఇంకా అనేక అబివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మెట్రో నగరాలకు ధీటుగా పీర్జాదిగూడను అభివృద్ధి చేస్తాం.



సేవా దృక్పథం చాటేలా సీఎం బర్త్ డే వేడుకలు

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చాలా అట్టహాసంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాము. ముఖ్యంగా అనాథ పిల్లలకు అవసరమైన భోజన ఏర్పాట్లు, నిత్యావసర వస్తువులను అందించడం జరుగుతుంది. వృద్ధాశ్రమాలలో భోజనాల పంపిణీ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు అందించడం లాంటి కార్యక్రమాలతో పాటు మా కార్పొరేషన్‌కు చెందిన కార్పొరేటర్లు వారి వారి డివిజన్లలో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



హీరో సుమన్‌తో షీల్డ్‌తో పాటు మెడల్స్ అందుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-హయత్‌నగర్

ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ పోటీలో హయత్ నగర్ వినాయక నగర్ కాలనీకి చెందిన విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. మామిడిపల్లి హితేజ్ ముదిరాజ్. సిద్విక్ వర్ధన్. శశివర్ధన్. విగ్నేష్. అభిలాష్. రాకేష్.మనీష్.సంజయ్ కార్తిక్ లు గోల్డ్ తో పాటు సిల్వర్ మెడల్స్ ను సాధించినట్లు షాట్ కరాట్ అకాడమీ మాస్టర్స్ కృష్ణ గౌడ్ జంగయ్య తెలిపారు. సినీ హీరో సుమన్ తల్వార్ చేతుల మీదుగా విద్యార్థులు మెడల్స్ అందుకున్నట్లు తెలిపారు.



నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలను ఈనెల 17వ తేదీన ఉదయం 10గంటలకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో పీవీమార్గ్‌లోని సంజీవయ్య పార్క్ పక్కన ఉన్న థ్రిల్ సిటీలో నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, మంత్రులు మహమూద్అలీ, మల్లారెడ్డి, ఇతర మంత్రులలతో పాటు ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మెన్‌లు పాల్గొంటారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కళాకారులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా భారీ కేక్ కటింగ్ కూడా ఉంటుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.

తెలంగాణ జాతిపితకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ - మీర్‌పేట్

తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ జాతిపిత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, బేర బాలక్రిష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లెలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీ నర్సింహారెడ్డి, అంజయ్య, మీర్‌పేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బడంగ్‌పేట్ అధ్యక్షులు రాంరెడ్డి, కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయందర్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు జల్లెల లక్ష్మయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సంయుక్త మీనన్, త్రివిక్రమ్, ధనుష్

నవచిత్రం

సార్.. ఫలితంపై ఎంతో నమ్మకంగా ఉన్నాం

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం 'సార్' (తెలుగు)/ 'వాతి' (తమిళం). శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నేడు (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని మేకర్స్ ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో సినీ ప్రముఖులు, అభిమానుల సమక్షంలో ఈ వేడుక ఎంతో వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, 'గురువుల గురించి సినిమా తీసిన వెంకీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వెంకీ చెప్పిన కథని నమ్మి ఈ సినిమా చేసిన ధనుష్‌కి ధన్యవాదాలు. నిర్మాతల్లో ఒకరైన నా భార్య ఈ సినిమా చూసి.. కథగా విన్నప్పుడు కంటే, సినిమాగా చూసినప్పుడు ఇంకా బాగుంది అని చెప్పింది. నేను కూడా ఈ సినిమా చూశాను. నాకు చాలా బాగా నచ్చింది. ప్రతి కథకి ఒక ఆత్మ ఉంటుంది. ఈ కథ తాలూకు ఆత్మ ఏంటంటే.. విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాలు డబ్బుతో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉండాలనేది ప్రపంచం మనకి నేర్పుతున్న పాఠం. కానీ వాటినే సామాన్య జనాలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారు. ప్రపంచం మొత్తం చూసే స్థాయికి తీసుకెళ్లగలిగేది చదువు. అంత గొప్ప ఆయుధాన్ని కేవలం డబ్బు మీకు లేదని ఒక కారణం మూలంగా వాళ్ళకి దూరం చేయడం ఎంతవరకు రైట్?. ఈ ప్రశ్నే ఈ సినిమాలో వెంకీ అడిగే ప్రయత్నం చేశాడు. అలాగే టీచర్, స్టూడెంట్‌కి మధ్య ఉండే రిలేషన్ చాలా పవిత్రమైనది. మనం ఎంత దూరం ప్రయాణం చేసినా కూడా మన గురువులు మనతో పాటే ఉంటారు. అలాగే ఈ 'సార్' సినిమా కూడా మనతో పాటు చాలాకాలం పాటు ప్రయాణించే సినిమా అవుతుంది' అని తెలిపారు.

'2002లో నా మొదటి తమిళ సినిమా విడుదలైంది. ఇప్పుడు 2023లో నా మొదటి తెలుగు సినిమా విడుదలవుతోంది. అప్పుడు ఎలాంటి ఫీలింగ్ కలిగిందో.. ఇప్పుడు కూడా నాకు అలాంటి ఫీలింగే కలుగుతుంది. ఇది అద్భుతమైన ఎమోషన్స్, మెసేజ్‌తో కూడిన సింపుల్ సినిమా. మేం ఒక అర్థవంతమైన సినిమా చేశాం. ప్రేక్షకులకు మామూలుగా వాళ్ళ కథలతో ఎక్కువగా కనెక్ట్ అవుతారు. ఇది మీ అందరి కథ. దర్శకుడు వెంకీకి, హీరోయిన్ సంయుక్త మీనన్, నిర్మాత వంశీకి ధన్యవాదాలు' అని హీరో ధనుష్ అన్నారు.

> ఈ సినిమా విజయం పట్ల మేం చాలా నమ్మకంగా ఉన్నాం. అందుకే ముందురోజే ప్రీమియర్లు వేయాలని నిర్ణయించుకున్నాం. ఆన్ లైన్‌లో పెట్టిన కాసేపటికే ప్రీమియర్ షోల టికెట్లు బుక్ అవ్వడం చూశాక.. ఈ సినిమా మీద మేమెంత నమ్మకం పెట్టుకున్నామో, ప్రేక్షకులు కూడా ఈ సినిమా మీద మంచి అంచనాలు పెట్టుకొని ఎదురుచూస్తున్నారని అర్థమైంది. ఈ సినిమా మిమ్మల్ని అసలు నిరాశపరచదు. ఖచ్చితంగా ఈ సినిమా మిమ్మల్ని అలరిస్తుంది.
>
> - నిర్మాత సూర్యదేవర నాగవంశీ

'ఇది 'తొలిప్రేమ' తర్వాత నేను చాలా నమ్మకంగా ఉన్న సినిమా. ఇది ఒక వీకెండ్ మాత్రమే చూసే సినిమా కాదు.. కనీసం నాలుగు వీకెండ్‌లు చూసే సినిమా. ఈ సినిమా తెలుగులో కనీసం నాలుగు వారాలు, తమిళ్‌లో కనీసం ఎనిమిది వారాలు ఆడుతుంది. ధనుష్ ఒక నాగస్వరం. ఆయన నటిస్తుంటే.. ఆయన ఒక్కడే కనిపిస్తాడు, ఆయన ఒక్కడే వినిపిస్తాడు. అలాంటి నటుడితో సినిమా చేసే అవకాశం రావడం గర్వంగా ఉంది' అని దర్శకుడు వెంకీ అట్లూరి అన్నారు. కథానాయిక సంయుక్త మీనన్ మాట్లాడుతూ, 'సినిమా ప్రివ్యూ చూశాక ఫలితంపై నా కాన్ఫిడెన్స్ రెట్టింపు అయింది. ముఖ్యంగా నిర్మాత వంశీ ఈ సినిమా విజయం పట్ల చాలా నమ్మకంగా ఉన్నారు. దర్శక, నిర్మాతలకు, త్రివిక్రమ్‌కి ధన్యవాదాలు' అని తెలిపారు.

ఇదొక సరదాల గోల..


నాగబాబుతో 'శ్రీదేవి శోభన్‌బాబు' చిత్ర బృందం

సంతోష్ శోభన్, గౌరి జి.కిషన్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'శ్రీదేవి శోభన్‌బాబు'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని సుష్మిత కొణిదెల, విష్ణు ప్రసాద్ నిర్మిస్తున్నారు.

ఈ సినిమాను ఈనెల 18న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మేకర్స్ రిలీజ్ ట్రైలర్‌తోపాటు బిగ్ టికెట్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, 'మా సుష్మిత త్వరలోనే మెగా ప్రొడ్యూసర్ అవుతుంది. తనతో పాటు విష్ణుకి అభినందనలు. డైరెక్టర్ ప్రశాంత్ నెరేషన్ వినగానే ఎమోషనల్ అయ్యాను. స్క్రీన్‌మీదకు అలాగే తీసుకు వస్తాడా? అని అనిపించింది. ఇప్పుడుట్రైలర్ చూస్తే తను చక్కగా డైరెక్ట్ చేశాడనిపించింది. హీరో సంతోష్ నటుడిగా రాణిస్తున్నాడు. ఇక గౌరి చక్కగా నటించింది' అని తెలిపారు.

'ఈ సినిమా సరదాగా గోల గోలగా ఉంటుంది. అచ్చమైన తెలుగు సినిమా. ఈనెల 18న వస్తున్న ఈ సినిమాను మీ అందరూ ఫ్యామిలీస్‌తో ఎంజాయ్ చేస్తారు. సుష్మిత అక్కకి థ్యాంక్స్' అని హీరో సంతోష్‌శోభన్ అన్నారు.

నిర్మాత విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ, "ఈ సినిమా ఫన్నీగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. ఈనెల 18న ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేయండి. ఈ జర్నీలో ఇప్పటి వరకు సపోర్ట్ చేసిన అందరికీ కృతజ్ఞతలు' అని చెప్పారు.

'మన లైఫ్‌లో మనం ఎక్స్‌పీరియెన్స్ చేసే ట్రూ ఎమోషన్స్, రియల్ లైఫ్ ఫీలింగ్స్, మన అమ్మ, నాన్నతో గడిపే క్షణాలు, స్నేహితులు సరదాగా ఉన్న సమయం. ప్రేమలో ఉన్నప్పుడు ఉండే బ్యూటీఫుల్ మూమెంట్స్ అన్ని ఈ సినిమాలో ఉంటాయి. వీటన్నింటితో పాటు ఫెంటాస్టిక్ డ్రామా ఉంటుంది. డైరెక్టర్ ప్రశాంత్ సిన్సియర్‌గా మనసు పెట్టి సినిమాను చేశారు. తనతో పాటు ఈ సినిమాకు పని చేసిన నటీనటులు, టెక్నీషియన్స్ అందరూ అంతేలా మనసు పెట్టి పని చేశారు. సంతోష్, గౌరి నాకు ఫ్యామిలీ మెంబర్స్‌లా సపోర్ట్ చేశారు. మా డీఓపీ సిద్ధార్థ్, మ్యూజిక్ డైరెక్టర్ క్రమాన్ సహా అందరూ వారి బెస్ట్ ఇచ్చారు. ఇది మా బ్యానర్‌లో వస్తున్న ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్. నాన్న చిరంజీవి ఆశీస్సులతో మా చిత్రాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాం' అని నిర్మాత సుష్మిత కొణిదెల తెలిపారు.

హీరోయిన్ గౌరి జి.కిషన్ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో శ్రీదేవిగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన డైరెక్టర్ ప్రశాంత్‌కి థ్యాంక్స్. '96' సినిమా నాకు యాక్టర్‌గా లైఫ్ చేంజింగ్ మూవీ. అలాగే ఇప్పుడు తెలుగులో ఈ సినిమా లైఫ్ చేంజింగ్ మూవీ అనే చెప్పాలి' అని చెప్పారు.

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్


సాయిరామ్ శంకర్, యాశ శివకుమార్

సాయిరామ్ శంకర్, యాశ శివకుమార్ జంటగా నటిస్తున్న చిత్రం 'వెయ్ దరువెయ్'. ఈ చిత్ర టీజర్‌ను హీరో సాయిధరమ్ తేజ్ రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ సినిమా టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. అంతేకాదు సినిమా చూడాలి అనే కుతుహలాన్ని రేపుతోంది. సినిమా ఖచ్చితంగా సక్సెస్ అయి సాయికి, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌కి మరిన్ని అవకాశాలు రావాలని ఆశిస్తున్నాను' అని చెప్పారు.

'మా సినిమా నుంచి ఇది వరకే రెండు సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి విశేష స్పందన వచ్చింది. యూట్యూబ్‌లో ట్రెండ్ అవ్వడమే కాకుండా కోటికి పైగా వ్యూస్ రావటం చాలా ఆనందంగా ఉంది. పాటలు ఎలా అయితే నచ్చాయో సినిమా టీజర్ అంతకు మించి ఉంది. సినిమా చాలా బాగా వచ్చింది' అని హీరో సాయి రామ్ శంకర్ అన్నారు. దర్శకుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ, 'మా సాంగ్స్‌కి మంచి రీచ్ ఇచ్చిన ప్రేక్షకులకి నా శతకోటి నమస్కారాలు. టీజర్ కూడా బాగా నచ్చుతుంది అని ఆశిస్తున్నాను' అని తెలిపారు.నిర్మాత దేవరాజ్ మాట్లాడుతూ, 'సాయిధరమ్ తేజ్ చేతుల మీదుగా మా సినిమా టీజర్ రిలీజ్ కావడం ఆనందంగా ఉంది. మేము అనుకున్నట్టే చాలా బాగా వచ్చింది సినిమా, హీరో కెరీర్‌లో మరొక మంచి సినిమా అవుతుంది అని మేమంతా గట్టిగా నమ్ముతున్నాం' అని అన్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సమ్మర్ స్పెషల్‌గా మార్చిలో ఈ సినిమా రిలీజ్‌కి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సాయి రామ్ శంకర్ , యాశ శివ కుమార్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో సునీల్, కాశీ విశ్వనాథ్, పోసాని కృష్ణ మురళి,పృథ్వీ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి డైరెక్టర్ : నవీన్ రెడ్డి, ప్రొడ్యూసర్ : దేవరాజు పొత్తూరు, మ్యూజిక్ డైరెక్టర్ : భీమ్స్, కెమెరా మెన్ : ముత్యాల సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : జనగాని కార్తీక్ , శ్రీపాల్ చొల్లేటి.


టెస్టు నం.100 : కెరీర్ వందో టెస్టు ఆడనున్న చతేశ్వర్ పుజారా

వంద వీరుడు

టెస్టు స్పెషలిస్ట్ బ్యాటర్ చతేశ్వర్ పుజార కెరీర్ మైలురాయి మ్యాచ్‌కు సిద్ధమవుతున్నాడు. నేడు ఆస్ట్రేలియాతో న్యూఢిల్లీ టెస్టులో పుజార కెరీర్ 100వ టెస్టు మ్యాచ్ ఆడనున్నాడు. భారత్‌కు వంద టెస్టులు ఆడిన దిగ్గజాల క్లబ్‌లో పుజార చేరనున్నాడు. సచిన్ (200), ద్రవిడ్ (163), లక్ష్మణ్ (134), కుంబ్లే (132), కపిల్‌దేవ్ (131) భారత్‌కు అత్యధిక టెస్టులు ఆడిన టాప్-5 జాబితాలో ఉండగా.. భారత్‌కు టెస్టుల్లో 100 మ్యాచులు ఆడిన 13వ క్రికెటర్‌గా పుజార నిలువనున్నాడు. ప్రస్తుత టెస్టులో విరాట్ కోహ్లి (105) ఒక్కడే వంద టెస్టుల అనుభవం కలిగి ఉన్నాడు. ఆస్ట్రేలియాతో 2010 బెంగళూర్ టెస్టులో అరంగేట్రం చేసిన పుజార.. ఇప్పుడే అదే జట్టుపై న్యూఢిల్లీలో వందో టెస్టుకు సై అంటున్నాడు. 99 టెస్టుల్లో 169 ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేసిన పుజార.. 44.15 సగటు, 44.44 స్ట్రయిక్‌రేట్‌తో 7021 పరుగులు సాధించాడు. 19 శతకాలు, 34 అర్థ సెంచరీలు బాదిన పుజార.. 84 బౌండరీలు, 15 సిక్సర్లు సంధించాడు. ద్రవిడ్ తర్వాత టీమ్ ఇండియా ది వాల్‌గా నిలిచిన పుజార కెరీర్‌లో 15797 బంతులు ఎదుర్కొన్నాడు. టెస్టుల్లో పుజార అత్యధిక స్కోరు అజేయ 206 పరుగులు.

టెస్టు నిపుణుడిగా జట్టులో కొనసాగుతున్న పుజార.. అందుకు తగిన ప్రదర్శన చేస్తూనే ఉన్నాడు. ఓ సమయంలో స్ట్రయిక్‌రేట్ అంశంలో జట్టు మేనేజ్‌మెంట్ నుంచి ఒత్తిడి ఎదుర్కొన్న పుజార ఆ సమస్యను అధిగమించాడు. ఇటీవల ఇంగ్లీష్ కౌంటీ సీజన్‌లో ధనధన్ విశ్వరూపం సైతం ఆవిష్కరించాడు. ఆస్ట్రేలియాలో వరుస టెస్టు సిరీస్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా గత పర్యటనలో యువ క్రికెటర్లకు తోడుగా నిలుస్తూ.. గబ్బా, సిడ్నీ టెస్టుల్లో విజయాలు సాధించిన తీరు అమోఘం. కెరీర్ మైలురాయి మ్యాచ్‌లో మరుపురాని ఇన్నింగ్స్ ఆడేందుకు పుజారా ఎదురుచూస్తున్నాడు.

ఎల్బీలో నేడు మెగా చెస్ టోర్నీ

- 33 జిల్లాల్లో కెసిఆర్ ఛాంపియన్‌షిప్



హైదరాబాద్ : సీఎం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా నేడు శాట్స్ మెగా చెస్ టోర్నీ నిర్వహిస్తోంది. గురువారం 33 జిల్లాల్లో మహిళల విభాగంలో జరిగిన చెస్ పోటీల్లో 40 వేల మంది పోటీపడ్డారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు నేడు ఎల్బీ ఇండోర్ స్టేడియంలో జరిగే ఫైనల్లో ఎత్తులకు పైఎత్తులు వేయనున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా చెస్ పోటీలను శాట్స్ యంత్రాంగంతో కలిసి ఛైర్మెన్ ఆంజనేయ గౌడ్ ప్రారంభించారు. జిల్లా స్థాయి విజేతలకు స్థానికంగా మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. అన్ని జిల్లాల నుంచి చెస్ క్రీడాకారులు ఏకకాలంలో సిఎం కెసిఆర్‌కు సామూహిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బెంగళూర్ దూకుడు

ప్రైమ్ వాలీబాల్ లీగ్

హైదరాబాద్ : ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో బెంగళూర్ టార్పెడోస్ దూకుడు చూపించింది. గచ్చిబౌలిలో స్టేడియంలో గురువారం చెన్నై బ్లిట్జ్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూర్ విజయం సాధించింది. 15-, 8-5, 15-10, 15-3తో నాలుగు సెట్లు పూర్తయ్యేలోపే గెలుపు ఖరారు చేసుకుంది. బెంగళూర్ ఆటగాళ్లు జోస్ ఐబిన్, శెట్టి శ్రజన్, ముజీబ్‌లు రాణించారు. చెన్నై బ్లిట్జ్ సీజన్‌లో వరుసగా రెండో పరాజయం చవిచూసింది.

బెంగాల్ 174 ఆలౌట్

సౌరాష్ట్రతో రంజీ ఫైనల్

కోల్‌కత : సౌరాష్ట్ర పేసర్లు జైదేవ్ ఉనద్కత్ (3/44), చేతన్ సకారియ (3/33) నిప్పులు చెరగటంతో రంజీ ట్రోఫీ ఫైనల్లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 174 పరుగులకే కుప్పకూలింది. షాబాజ్ అహ్మద్ (69), అభిషేక్ పోరెల్ (50) అర్థ సెంచరీలతో 6/65తో ఉన్న బెంగాల్‌ను ఆదుకున్నారు. సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 81/2తో ఆడుతోంది. గోహిల్ (6), విశ్వరాజ్ (25) విఫలమయ్యారు. ప్రస్తుతం సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 93 పరుగుల వెనుకంజలో నిలిచింది.

ఆటలు

భారత్‌కు ఎదురుందా?



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమరం ఫిరోజ్ షా కోట్లకు చేరుకుంది. జామ్తాలో జాతర చేసిన టీమ్ ఇండియా.. ఇప్పుడు కోట్లలో సిరీస్‌పై తిరుగులేని పట్టు సాధించటంపై కన్నేసింది. స్పిన్ మంత్రతో కంగారూలను ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న రోహిత్‌సేన.. న్యూఢిల్లీలోనూ ఆస్ట్రేలియాకు స్పిన్ ట్రాక్‌తో స్వాగతం పలుకుతోంది. టీమ్ ఇండియా టెస్టు యోధుడు చతేశ్వర్ పుజార కెరీర్ వందో టెస్టుకు రంగం సిద్ధం చేసుకున్న వేళ.. భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు పోరు నేటి నుంచి ఆరంభం.

నవతెలంగాణ-న్యూఢిల్లీ

- ఆస్ట్రేలియాతో రెండో టెస్టు నేటి నుంచి
- 2-0 ఆధిక్యంపై రోహిత్‌సేన గురి
- ఢిల్లీలో మరో స్పిన్ ట్రాక్ సిద్ధం

ఉదయం 9.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

టాప్ నిలబడేనా?!

టెస్టుల్లో భారత్ జోరు సాగుతున్నా.. పరిష్కారం లభించాల్సిన సమస్యలు లేకపోలేదు. ప్రధానంగా టాప్ ఆర్డర్ వైఫల్యం భారత్‌కు నిత్యకృత్యమైంది. నాగ్‌పూర్ టెస్టులో రోహిత్ శర్మ మినహాయిస్తే.. మరో టాప్ ఆర్డర్ బ్యాటర్ రాణించలేదు. కెఎల్ రాహుల్, చతేశ్వర్ పుజార, విరాట్ కోహ్లి నిరాశపరిచారు. టెయిలెండర్లు, ఆల్‌రౌండర్ల అండతో భారత్ బయటపడింది. తోక సాయం దక్కకుంటే నాగ్‌పూర్‌లో పరిస్థితి భిన్నంగా మారేది. స్పిన్ పిచ్‌లపై టాప్ ఆర్డర్ నిలిచి పరుగులు చేయకుంటే అది భారత్ రివర్స్ పంచ్ అవుతుంది. కెఎల్ రాహుల్ 46 టెస్టులు ఆడినా సగటు 34 దాటలేదు. బెంచ్‌పై ప్రతిభావంతుడైన యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. పరుగుల వేట సాగించకుండా రాహుల్ ఎంతోకాలం తుది జట్టులో నిలువలేడు. ఇక గత రెండేండ్లుగా టెస్టుల్లో అదరగొడుతున్న శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ సాధిస్తే నేరుగా తుది జట్టులోకి రానున్నాడు. సూర్యకుమార్ యాదవ్ బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్ ఇద్దరూ తుది జట్టులో ఉండాల్సిన పరిస్థితి తలెత్తితే.. తెలుగు క్రికెటర్ కె.ఎస్ భరత్‌పై వేటు పడొచ్చు. మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి పేస్ బాధ్యతలు చూసుకోనుండగా.. స్పిన్ త్రయం అశ్విన్, జడేజా, అక్షర్‌లు అటు బ్యాట్‌తో, ఇటు బంతితో మాయజాలానికి సిద్ధమవుతున్నారు.


మరో స్పిన్ టెస్టు : ప్రాక్టీస్ సెషన్లో ఆస్ట్రేలియా క్రికెటర్లు

పుంజుకుంటారా?!

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ఆస్ట్రేలియా మానసికంగా ఓటమికి సిద్ధపడే వచ్చింది. ఆ జట్టు శిబిరంలో ఆ ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అరంగేట్ర స్పిన్నర్ టాడ్ మర్ఫీ మాయ తప్పితే.. నాగ్‌పూర్ టెస్టులో ఆస్ట్రేలియాకు ఊరటనిచ్చే అంశం ఒక్కటీ లేదు. టాప్ ఆర్డర్‌లో డెవిడ్ వార్నర్ వైఫల్యం ఆ జట్టుకు ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల కెరీర్ వందో టెస్టులో ద్వి శతకం బాది ఊపందుకున్న డెవిడ్ వార్నర్ విఫలమవుతున్నాడు. ఉస్మాన్ ఖవాజ రెండు ఇన్నింగ్స్‌ల్లో ప్రభావం చూపలేకపోయాడు. మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్‌లు భారత బౌలర్లను ప్రతిఘటించే ప్రయత్నం చేశారు. ఈ జోడీ నేడు కోట్లలో భారత్‌కు సవాల్ విసిరే ప్రమాదం కనిపిస్తోంది. ఫిట్‌నెస్ సాధిస్తే కామెరూన్ గ్రీన్ సైతం తుది జట్టులో నిలిచే వీలుంది. మాట్ రెన్షా, పీటర్ హ్యాండ్స్‌కాంబ్, అలెక్స్ కేరీలు జట్టులో తమ ఉనికి నిలుపుకోవాల్సిన అవసరం ఏర్పడింది. స్పిన్నర్లు టాడ్ మర్ఫీ, నాథన్ లయాన్‌లపై వికెట్ల బాధ్యత ఉంది. కెప్టెన్ పాట్ కమిన్స్‌కు తోడుగా పేస్ బాధ్యతలు ఎవరు పంచుకుంటారనేది ఆసక్తికరం. స్పిన్ ట్రాక్‌పై రివర్స్ స్వింగ్‌తో భారత్‌ను దెబ్బకొట్టేందుకు ఆస్ట్రేలియా సరికొత్త ప్రణాళిక రచిస్తోందని అనిపిస్తుంది.

పిచ్, వాతావరణం

ఫిరోజ్ షా కోట్ల మైదానం సైతం జామ్తా పిచ్ తరహాలోనే ఉండనుంది. తొలి రోజు పిచ్‌పై తేమ ఉండనుంది. కానీ ఆ తర్వాత పిచ్ జీవం లేకుండా తయారవుతుంది. స్పిన్ స్వర్గధామ పిచ్‌పై ఐదు రోజులు ఆడితే అద్భుతమే అని చెప్పాలి. టాస్ నెగ్గిన తొలుత బ్యాటింగ్ ఎంచుకునేందుకు మొగ్గు చూపనుంది. టెస్టు మ్యాచ్‌కు పెద్దగా వర్షం సూచనలు కనిపించటం లేవు. ఇక్కడ తొలి టెస్టు 1948లో జరుగగా, చివరి టెస్టు 2017లో జరిగింది. 1993 నుంచి కోట్లలో భారత్‌కు ఓటమి లేదు. 1959 టెస్టులో ఆస్ట్రేలియా ఇక్కడ ఇన్నింగ్స్ 127 పరుగులతో గెలుపొందింది. 2008 భారత్, ఆసీస్ టెస్టు డ్రాగా ముగిసింది.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), కెఎల్ రాహుల్, చతేశ్వర్ పుజార, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, రవిచంద్ర అశ్విన్, కె.ఎస్ భరత్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్.

ఆస్ట్రేలియా : డెవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజ, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, మాట్ రెన్షా, పీటర్ హ్యాండ్స్‌కాంబ్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), టాడ్ మర్ఫీ, నాథన్ లయాన్, మిచెల్ స్టార్క్/కామెరూన్ గ్రీన్.



హ్యాండ్‌బాల్ చాంప్ భారత్

- ఆసియా ప్రెసిడెంట్ కప్ కైవసం
- విజేతలను అభినందించిన జగన్

న్యూఢిల్లీ : హ్యాండ్‌బాల్‌లో టీమ్ ఇండియా అమ్మాయిల మరో చరిత్ర. ఆసియా ప్రెసిడెంట్ కప్‌ను భారత మహిళల జట్టు తొలిసారి సొంతం చేసుకుంది. ఆసియా హ్యాండ్‌బాల్ సమాఖ్య జోర్డాన్‌లో నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో భారత జట్టు అజేయంగా నిలిచింది. టోర్నీలో ఆరు మ్యాచుల్లోనూ విజయాలు నమోదు చేసింది. డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్దతిలో జరిగిన పోటీల్లో తొలుత కువైట్‌పై 41-15, 40-12తో, ఇరాక్‌పై 31-27, 20-20తో, జోర్డాన్‌పై 37-21, 28-21తో మెరుపు విజయాలు సాధించింది. 12 పాయింట్లతో భారత్ చాంపియన్‌గా నిలువగా, 8 పాయింట్లతో జోర్డాన్ రన్నరప్‌గా నిలిచింది. ఆసియా ప్రెసిడెంట్ కప్ విజేతలుగా నిలిచిన అమ్మాయిల జట్టును భారత హ్యాండ్‌బాల్ సంఘం (హెచ్‌ఎఐ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు, ఐఓఏ మాజీ కోశాధికారి ఆనందీశ్వర్ పాండేలు ఘనంగా సన్మానించారు. 'జాతీయ హ్యాండ్‌బాల్ చీఫ్‌గా బాధ్యతలు అందుకున్నప్పుడే ఒలింపిక్స్‌లో పతకంపై దృష్టి పెట్టాను. వరుస విజయాలతో ఆ లక్ష్యానికి చేరువగా వెళ్తున్నాం. ఒలింపిక్స్‌లో పతకం దిశగా రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నాం. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రత్యేకంగా శిక్షణ శిబిరం ఏర్పాటు చేయటంతో అద్భుత ఫలితాలు వస్తున్నాయని' జగన్‌మోహన్ రావు తెలిపారు.

ముగిసిన కెసిఆర్ సేవాదళం క్రికెట్ టోర్నీ



హైదరాబాద్ : కెసిఆర్ సేవాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా క్రికెట్ పోటీలు గురువారం ఎల్బీ స్టేడియంలో ముగిశాయి. ఫైనల్లో రాయల్ హిట్టర్స్ క్లబ్‌పై ఎంఐసీసీ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. రాయల్ హిట్టర్స్ క్లబ్ తొలుత 53/4 పరుగులు చేయగా.. ఛేదనలో 4.5 ఓవర్లలోనే ఎంఐసీసీ 56/4తో విజయం సాధించింది. విజేతలకు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ బహుమతులు ప్రదానం చేశారు. విజేతకు రూ.లక్ష, రన్నరప్‌కు రూ.50 వేలు నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో ఆర్టీఐ కమిషనర్ మహ్మద్ అమీర్, శాట్స్ ఛైర్మెన్ ఆంజనేయ గౌడ్ సహా తదితరులు పాల్గొన్నారు. ముగింపు వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



తెలంగాణ ఉక్కుమనిషి

- ఎన్నో ఆటుపోట్ల మధ్య ముందడుగు
- వరుస విజయాలు
- ఒక్కేఒక్కడు... దేశ చరిత్రలో సంచలనాలు
- ఇప్పటికి పచ్చడితోనే మొదటి ముద్ద

ఇ. రత్నాకర్

పట్టుబటి.. ప్రాణాలను తెగించి తెలంగాణను సాధించిన అలుపెరగని యోధుడు .. తెచ్చుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణకు తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్న ప్రగతి శీల నాయకుడు.. ఎగువన ఉన్న తెలంగాణ భూములకు నీళ్లు, 24 గంటల కరెంటా అని ఎద్దేవా చేసినోళ్లకు ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలను నీళ్లతో ముద్దాడించిన అపర భగీరథుడు.. 24 గంటల వెలుగు దివ్వెలను అందిస్తున్న సూరీడు.. ఆకు పచ్చని తెలంగాణగా తీర్చిదిద్దుతున్న హరిత ప్రేమికుడు.. కేసీఆర్..

తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా (ప్రస్తుతం సిద్ధిపేట జిల్లా) చింతమడక గ్రామంలో 1954 ఫిబ్రవరి 17న రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మించారు. రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు



పదకొండుమంది సంతానం. అందులో ఐదుగురు కుమార్తెల తర్వాత కుమారుడు రంగారావు, ఆ తర్వాత ముగ్గురు కుమార్తెల అనంతరం కేసీఆర్ జన్మించారు. ఆ తర్వాత మరో కూతురు ఉన్నారు. పదో సంతానమే తెలంగాణ ఉక్కుమనిషి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట్ మండలం నర్మల గ్రామంలో మానేరు నదిపై (1945-48) నిర్మించబడిన జలాశయం. ఈ ఎగువ మానేరు డ్యామ్ నిర్మాణంలో కేసీఆర్ కుటుంబం భూమి కోల్పోయి చింతమడక గ్రామానికి వచ్చి స్థిరపడింది. కేసీఆర్‌కు 1969 ఏప్రిల్ 23న శోభతో వివాహం జరిగింది. దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె. కుమారుడు కల్వకుంట్ల తారక రామారావు, కుమార్తె కల్వకుంట్ల కవిత. కేసీఆర్ ఎంతగానో అభిమానించే నందమూరి తారక రామారావు పేరును తన కుమారునికి నామకరణం చేశారనేది చర్చఉంది. అతనే మంత్రి కేటీఆర్.

అందరి పిల్లల్లానే పెరిగిన కేసీఆర్

చిన్నతనంలో అందరి పిల్లల్లానే పెరిగిన కేసీఆర్, సొంత గ్రామంలో బడి లేకపోవడంతో ప్రాథమిక విద్యకోసం దగ్గరలోని దుబ్బాకలో చదివారు. తన గురువు రాఘవరెడ్డి ఇంట్లో విజ్ఞానాన్వేషణలో ప్రస్థానం మొదలు పెట్టారు. విన్న ప్రతీ పాఠాన్ని గుర్తుపెట్టుకునే వారు. చదువుల్లో ఎప్పుడూ ఫస్టే వచ్చేవారు. సిద్ధిపేట డిగ్రీ కళాశాలలో చరిత్ర, రాజనీతి శాస్త్రం, తెలుగు సాహిత్యం సబ్జెక్టు లుగా బి.ఎ. పూర్తిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఎ (తెలుగు సాహిత్యం) చదివారు. అత్యంత క్లిష్టమైన పద్యాలను సైతం అలవోకగా అప్పగించేవారు. దాంతో కేసీఆర్ గురువు మృత్యుంజయశర్మతోపాటు ఆనాటి గురువులు మురిసిపో యేవారు. ఇప్పటి గురువులను కేసీఆర్ అమితంగా ప్రేమిస్తారు. పాదాభివందనం చేస్తారంటే కేసీఆర్‌లోని గురువు భక్తి ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.

పచ్చడే మొదటి ముద్ద

పంచభక్ష పరమాన్నం పెట్టినా కేసీఆర్ పచ్చడినే ఎక్కువగా ఇష్టపడ్తారు. చిన్నప్పటి నుంచి కేసీఆర్ అన్నం తినే సమయంలో మొదటి ముద్ద పచ్చడితోనే ప్రారంభించేవారు. అలాగే నేటికీ మొదటి ముద్ద పచ్చడితోనే భోజనం చేస్తారు.



ఆ గదిలో దుస్తులకన్నా.. పుస్తకాలే ఎక్కువ

కేసీఆర్ చదరంగాన్ని ఇష్టంగా ఆడేవారు. ఆ రోజుల్లో కేసీఆర్ గదిలో ఆయన దుస్తులకన్నా.. పుస్తకాలే ఎక్కువ ఉండేవని చెబుతారు. కేసీఆర్‌కు సాహిత్యంపై మమకారం అధికం. అదే ఆయన మేథోసంపత్తిని, అవగాహన శక్తిని పెంచింది. ఇప్పటికీ రోజూ కనీసం రెండుగంటలపాటైనా అన్నిరకాల పత్రికలను చదువుతారని చెబుతారు. ప్రపంచ చరిత్రలు, ప్రముఖులు రచించిన పుస్తకాలు చదువుతారు. కేసీఆర్‌కు పుస్తకాల పురుగని పేరుంది. కేసీఆర్‌కు పుస్తకాలిస్తే ఎవరి జోలికిపోరనీ స్నేహితులు అనేవారు.

గాయకుడు.. రచయిత

సిపాయిల తిరుగుబాటు విఫలమైందనుకుంటే వచ్చేదా స్వాతంత్ర్యం... అంటూ స్ఫూర్తిగీతాలు రాసినా.. గారడి చేస్తుండ్రు.. గడబిడ చేస్తుండ్రు అంటూ ప్రజాబాహుళ్యాన్ని తాకేలా పాట రాసినా.. అది కేసీఆర్‌కే చెల్లింది. ఒకటీ రెండూ కాదు.. కేసీఆర్ రాసిన పాటలు వందల్లోనే ఉంటాయి.. ఆయన ఓ కవి, గాయకుడు, రచయిత, భాషాభిమాని, సాహిత్య పిపాసి..

దానగుణంలో మేటి...

దానగుణంలో కేసీఆర్‌ను మించినవారుండరు. ఉదారంగా.. మానవీయ కోణంలో ఆలోచిస్తారనటానికి నిదర్శనమే చింతమడకలోని తన వారసత్వ ఆస్తులను ప్రజావసరాలకు అప్పగించడం. అలాగే తన ఇంటిని ప్రభుత్వ పాఠశాల, ఆస్పత్రి, పశువుల వైద్యశాల, వాటర్ ట్యాంకు కోసం ఇచ్చేశారు.

చరిత్ర పుటల్లో చింత మడక

సిద్ధిపేట జిల్లా, నారాయణరావుపేట మండలంలో చింతమడక ఓ కుగ్రామం, ఏ మాత్రం పేరులేని ఆ ఊరిపేరును కేసీఆర్ చరిత్ర పుటల్లో లిఖింపజేశారు. ఆ ఊరులో ప్రతీ కుటుంబానికి ఇండ్లు నిర్మించారు. వారికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రూ.10లక్షలు అందజేశారు. అంతేకాకుండా నారాయణరావుపేట మండలంలోని పలు గ్రామాలల్లో ఇండ్లను నిర్మిస్తున్నారు.

విద్యార్థి దశలోనే రాజకీయాలపై మక్కువ



కొడుకు ఏ ఇంజినీరో డాక్టరో కావాలని తండ్రి రాఘవరావుకు ఉండేది కానీ.. కేసీఆర్ ఆలోచన శైలి వేరు, ప్రజా సేవ చేయాలనే బలమైన కోరికనే విద్యార్థి దశలోనే రాజకీయాల వైపు తిప్పింది. కేసీఆర్‌కు అప్పటి కాంగ్రెస్ నాయకుడు అనంతుల మదన్ మోహన్ రాజకీయ గురువు. కేసీఆర్ సోదరుడు రంగారావు కాంగ్రెస్ పెద్దలతో సన్నిహితంగా ఉండేవారు. ఆయన సూచనలతో కాంగ్రెస్‌వైపు కేసీఆర్ అడుగులేశారన్న ప్రచారం ఉంది. కేసీఆర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్య క్షుడిగా ప్రస్థానం మొదలు పెట్టారు. 1982లో తాను ఎంతగానో అభిమానించే నందమూరి తారక రామారావు పార్టీ పెట్టడంతో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, తెలుగుదేశం పార్టీలో చేరారు. 1983 ఎన్నికల్లో తన రాజకీయ గురువు మదన్ మోహన్‌పైనే పోటీచేసి గట్టి పోటీనిచ్చి 877 స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత వరుస విజయాలతో విజయఢంకా మోగించారు.

వరుస విజయాలే ....

1985లో తెలుగుదేశం తరఫున ఎన్నికల్లో పోటీచేసి రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. ఇది కేసీఆర్ రాజకీయ జీవితంలో తొలి విజయం. ఆ తరువాత 1989, 1994, 1999, 2001 (ఉప ఎన్నిక)లో వరుసగా గెలుపొందారు. 1987-88 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. 1997-98లో కేసీఆర్ తెలుగు దేశం ప్రభుత్వంలో క్యాబినెట్ హోదా కలిగిన రవాణా శాఖ మంత్రి పదవీబాధ్యతలు చేపట్టారు. 1999-2001 కాలంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవి నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపనకు అడుగులు

1999లో చంద్రబాబు నాయుడి మంత్రివర్గంలో కేసీఆర్‌కు స్థానం దక్కలేదు. దాంతో 2001 ఏప్రిల్ 21న తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేశారు. 2001 ఏప్రిల్ 27న నూతనంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నినాదంతో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశాడు.

జలదృశ్యం 2001 ఏప్రిల్ 27...

2001 ఏప్రిల్ 27న కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలో టీఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకుంది. సుమారు ఏడాదికిపైగా జలదృశ్యంలోనే టీఆర్ ఎస్‌పార్టీ కార్యకలాపాలు సాగాయి. ఆ తర్వాత బంజారాహిల్స్‌కు మార్చారు.

స్ట్రీట్ ఫైట్ స్థానంలో స్టేట్ ఫైట్

2001 మే 17న కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభ ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో పెను మార్పులకు బీజం వేసింది. పార్టీకి సైద్ధాంతిక భూమిక కల్పించడం దగ్గరి నుంచి తెలంగాణ ఉద్యమం వరకు కేసీఆర్ రూపకల్పన చేశారు. 'స్ట్రీట్ ఫైట్ స్థానంలో స్టేట్ ఫైట్' ఉండాలని ఆలోచించిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని తీర్చిదిద్దారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో తెలంగాణ రాష్ట్ర సమితి పొత్తు, నాటి కాంగ్రెస్ అధినేత్రి సోనియాతో కరీంనగర్‌లో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని ప్రకటింపజేయడం, రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అంశాన్ని చేర్చడంలో విజయం సాధించారు.

నిరాహార దీక్ష, పోరాటం, రాష్ట్ర సాధన

2009 నవంబరు 29న కేసీఆర్ తెలంగాణ సాధన లక్ష్యంగా ఆమరణ



నిరాహారదీక్ష చేపట్టారు. కరీంనగర్ నుంచి సిద్ధిపేట దీక్షాస్థలికి బయలుదేరు తుండగా మధ్యలో కరీంనగర్ దగ్గరలోని అలుగునూరు వద్ద పోలీసులు అరెస్టుచేసి ఖమ్మం పట్టణానికి తరలించారు. అదే రోజున పోలీసులు దీక్ష భగ్నం చేసి ఖమ్మం సబ్ జైలుకు తరలించి 29, 30 తేదీల్లో బంధించారు. 30న జైల్లోనే నిరాహార దీక్ష కొనసాగించడంతో అక్కడ నుంచి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

'కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో'



'కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో' అంటూ కేసీఆర్ 2009 నవంబరు 29 ఆమరణ నిరహార దీక్షతో తెలంగాణలో ఉద్యమం మరిం త ఉధృత మైంది. దాంతో దిగివచ్చిన యూపీఏ2 ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు దిశగా ప్రక్రియ ప్రారంభిస్తా మంటూ 2009 డిసెంబర్ 9న ఒక ప్రకటన చేసింది. తెలంగాణ ఏర్పాటుపై అందరి అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ దశలో టీఆర్ఎస్ మిగిలిన పార్టీలతో కలిసి తెలంగాణ పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడింది. 2010 డిసెంబర్ 16న వరంగల్‌లో టీఆర్ఎస్ తలపెట్టిన మహా గర్జనకు 20 లక్షల మంది హాజరయ్యారు. శ్రీకృష్ణ కమిటీ నివేదిక సమర్పణ తర్వాత 2011 జనవరి నుంచి టీఆర్ఎస్ అనేక ఆందో ళన కార్యక్రమాలు చేపట్టింది. ఈ క్రమంలో ఎన్నో ఆటుపోట్లను చవిచూశారు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా...

తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకుగాను టీఆర్ఎస్ 63, 11లోక్‌సభ స్థానాలను గెలుపొందింది. జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో పాటు అదే రోజు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. తిరిగి 2018 డిసెంబరు 7న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయం సాధించింది. టీఆర్ఎస్ 88 స్థానాల్లో గెలుపొంది రెండో సారి అధికారంలోకి రావడంతో డిసెంబరు 13 గురువారం రాజ్ భవన్‌లో కేసీఆర్ రెండోసారి పదవీబాధ్యతలు చేపట్టాడు. ప్రస్తుతం టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్పు చేసి కేంద్ర రాజకీయాలపై కేసీఆర్ దృష్టి సారించారు.

ఒకేఒక్కడు...

1985-2004 : ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సభ్యుడు (4 సార్లు)
1987-88 : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో సహాయ మంత్రి
1992-93 : అధ్యక్షుడు, కమిటీ ఆన్ పబ్లిక్ అండర్ టేకింగ్స్
1997-99 : ఆంధ్ర ప్రభుత్వంలో కేబినెట్ మంత్రి
1999-2001 : ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో ఉప సభాపతి
2001 ఏప్రిల్ 21 : డిప్యూటి స్పీకర్ పదవికి రాజీనామా
2001 ఏప్రిల్ 27 : తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన
2004 : 14 వ లోక్ సభ సభ్యునిగా ఎన్నిక
2004-06 : కేంద్ర కార్మిక , ఉపాధి, రేవులు, నౌకాయానం, జలరవాణా శాఖ మంత్రి
2006 సెప్టెంబరు 23 : లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా
2006 డిసెంబరు 7 : 14వ లోక్ సభ ఉప ఎన్నికలో మరల ఎన్నిక
2008 మార్చి 3 : లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా
2009 : 15వ లోక్ సభ సభ్యునిగా ఎన్నిక (2వ సారి)
లోకసభలో తెలంగాణ రాష్ట్రసమితి పార్లమెంటరీ పార్టీ నాయకుడు
2009 ఆగస్టు 31 : కమిటీ ఆన్ ఎనర్జీలో సభ్యులు
2009 సెప్టెంబరు 23 : రూల్స్ కమిటీలో సభ్యులు
2014 : 16 వ లోక్ సభ సభ్యునిగా ఎన్నిక
2014 : గజ్వేల్ శాసనసభ్యునిగా ఎన్నిక
2014 : తెలంగాణ రాష్ట్రం శాసన సభా పక్ష నాయకునిగా ఎన్నిక.
2014 జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం.
2018 : డిసెంబరు 13న రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండవసారి ప్రమాణ స్వీకారం.
2022 : టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ మార్చి జాతీయ రాజకీయాల వైపు అడుగులు..
2022 : టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ మార్చి జాతీయ రాజకీయాల వైపు అడుగులు..

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

తూచ్.. ఆడిట్ లేదు..

- గ్రాంట్ థార్టన్ నియామకం పుకారు
- అదానీ గ్రూపు వెల్లడి



న్యూఢిల్లీ: అదానీ కంపెనీల్లో అకౌంటెన్సీ సంస్థ గ్రాంట్ థార్టన్‌తో స్వతంత్రంగా ఆడిటింగ్ చేయనున్నట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని అదానీ గ్రూపు స్పష్టం చేసింది. అదానీ గ్రూపు తీవ్ర ఎకౌంట్స్ అక్రమాలకు పాల్పడుతూ, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటుందని హిండెన్‌బర్గ్ రిపోర్ట్ నేపథ్యంలో అదానీ గ్రూపు లావాదేవీల ఆడిటింగ్‌కు ముందుకు వచ్చిందని.. దీంతో ఆ కంపెనీ తన పారదర్శకతను నిరూపించుకోనుందని రెండు రోజుల క్రితం వార్తలు వచ్చాయి. తమ సంస్థ ఎలాంటి విషయాలను దాచి పెట్టలేదని... ఆర్బీఐ ఇతర రెగ్యులేటరీ సంస్థలకు తమ పారదర్శకతను నిరూపించుకోవడానికి అదానీ గ్రూపు సిద్ధపడిందని రిపోర్టులు వచ్చాయి. దీనిపై అదానీ గ్రూపు గురువారం బీఎస్ఈకి వివరణ ఇస్తూ.. అలాంటిదేమీ లేదని తోసిపుచ్చింది. తాము ఎలాంటి ఆడిట్ సంస్థనూ నియమించుకోలేదని స్పష్టం చేసింది. అదంతా మార్కెట్ పుకార్లని తెలిపింది. తమ లావాదేవీలను ఎప్పటిలానే సెబీతో పంచుకుంటామని తెలిపింది.

డీబీ పవర్‌తో తెగిన ఒప్పందం

హిండెన్‌బర్గ్ రిపోర్ట్ నేపథ్యంలో అదానీ కంపెనీలతో పలు విదేశీ సంస్థలు ఇప్పటికే తమ ఒప్పందాలను రద్దు చేసుకున్నాయి. తాజాగా డీబీ పవర్‌కు చెందిన థర్మల్ విద్యుత్ ఆస్తుల కొనుగోలుకు అదానీ పవర్ 2022 ఆగస్టులో కుదుర్చుకొన్న ఒప్పందం సమయం ముగిసింది. ఒప్పందంలో నిర్ణయించిన తేదీ నాటికి లావాదేవీ పూర్తికాకపోవడమే ఇందుకు కారణం. రూ.7,017 కోట్ల విలువ చేసే ఈ ఒప్పందాన్ని 2022 అక్టోబర్ 31 నాటికి పూర్తి చేసుకోవాల్సి ఉంది. తర్వాత ఈ గడువును నాలుగు విడతలు పొడిగించి 2023 ఫిబ్రవరి 15 వరకు పెంచినప్పటికీ.. ఈ గడువు ముగియడంతో ఒప్పందం రద్దయ్యింది.

గవర్నర్ రాజకీయ రంగ ప్రవేశం చేయకూడదు

- సీజేఐ డివై చంద్రచూడ్



న్యూఢిల్లీ : గవర్నర్ రాజకీయ రంగ ప్రవేశం చేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గతేడాది మహారాష్ట్రలో శివసేన కూటమి ఉద్ధవ్‌ఠాక్రే ప్రభుత్వాన్ని కూలదోసి... ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ రాజకీయ సంక్షోభానికి సంబంధించిన కేసును సుప్రీంకోర్టు విచారించింది. ఈ కేసులో ఉద్ధవ్ ప్రభుత్వ పతనానికి కారణమైన కేసును కోర్టు విచారిస్తున్నది. మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోషియారీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టులో వాదనలు వినిపించారు. 'మనకు రెండు పార్టీల వ్యవస్థ లేదు. భారతదేశం బహుళ పార్టీల ప్రజాస్వామ్యం. బహుళపార్టీ ప్రజాస్వామ్యం అంటే.. మనం పొత్తుల యుగంలో వున్నాం. అయితే, ఎన్నికల ముందు కూటమి అనేది... ఆయా పార్టీల రాజకీయ సిద్ధాంతాలను బట్టి ఉంటుంది. బీజేపీ - శివసేన పార్టీల మధ్య ఎన్నికలకు ముందు పొత్తు వుంది. ఎన్నికల్లో పార్టీలు ఓటర్ల ముందుకెళ్లాంటే.. స్వతంత్రంగా కాకుండా.. కూటమి పార్టీల భాగస్వామ్య రాజకీయ ఎజెండాగానే వెళతాయి. ఓటరు కూడా.. వ్యక్తిగా కాకుండా రాజకీయ సిద్ధాంతాలకు, పార్టీ ప్రాజెక్టులకే ఓటు వేస్తాడు. గుర్రపు వ్యాపారం అనే మాట వింటుంటాం. ఈ మాటకు తగ్గట్టుగానే.. ఎవరికి వ్యతిరేకంగా (కాంగ్రెస్, ఎన్‌సీపీ) ఉద్ధవ్ వ్యతిరేకంగా పోటీ చేశారో.. చివరకు ఆ పార్టీల పొత్తుతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అందుకే ఆ ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలే వ్యతిరేకంగా ఓటు వేశారు' అని కోర్టులో వాదించారు.కాగా, తుషార్ మెహతా వాదనలపై.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్ మాట్లాడుతూ... గవర్నర్ కార్యాలయం నుంచి ఇలాంటి ప్రకటనలు రాకూడదని అన్నారు. 'గవర్నర్ ఇదంతా చెబితే ఎలా వినగలరు? ప్రభుత్వ ఏర్పాటుపై గవర్నర్ ఇలా ఎలా చెబుతారు? వారు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినప్పుడు విశ్వాస ఓటు వేయమని గవర్నర్ అడిగారు. గవర్నర్ రాజకీయ రంగ ప్రవేశం చేయకూడదు అని మాత్రమే మేము చెబుతున్నాము' అని వ్యాఖ్యానించారు. ఈ కేసులో చాలా తీవ్రమైన రాజ్యాంగపరమైన ప్రశ్నలు ఉత్పన్నమయ్యే అవకాశముందని బెంచ్‌లోని న్యాయమూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణమురారి, జస్టిస్ హిమా కోహ్లి.. అభిప్రాయపడినట్టు ది ట్రిబ్యూన్ తెలిపింది. ఈ కేసు నబమ్ రెబియా కేసును తలపిస్తుందని బెంచ్ అభిప్రాయపడింది.

వంద కోట్లు అప్పు చేసింది మీరు.. మాపై విమర్శలా...? : ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వంద కోట్లకు పైగా అప్పులు చేయటం ద్వారా దేశాన్ని తిప్పలు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం... రుణాల విషయంలో తిరిగి తెలంగాణను విమర్శించటం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. ఇలాంటి వైఖరి సరికాదంటూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సూచించారు. దేశంలోని ఒక్కో వ్యక్తిపై ప్రధాని మోడీ మూడు రెట్ల అప్పును మోపారని ఆమె గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. మరోవైపు పేదలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరు గార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పథకానికి సంబంధించిన జాబ్ కార్డుల సంఖ్యను తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ప్రజా ధనాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని వాపోయారు. నిజామాబాద్ నగరంలో ఏర్పాటవుతున్న ఐటీ హబ్ పనులు చివరి దశకు చేరుకున్నాయని కవిత తెలిపారు.

మీకు లిక్కర్ పాలసే కరెక్టు : కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆప్, బీఆర్ఎస్‌లకు ఇరిగేషన్ పాలసీ కాదు లిక్కర్ పాలసీనే కరెక్టు అని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ పర్యటన కేసీఆర్ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికేనని విమర్శించారు. వారిద్దరు ఒకరినొకరు పొగుడుకోవటం కోసం క్విడ్ ప్రో కో చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ద్వారా జాతీయ రాజకీయాలు నడుపుతా అని కేసీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మద్యానికి దూరంగా ఉన్న ప్రజలకు ఇంటిఇంటికీ మద్యం ఏరులై పారేలా ఆప్ సర్కారు చేసిందని విమర్శించారు. భగవంత్‌మాన్‌కు మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ నిర్వాసితులను, పడావుబడ్డ డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను చూపిస్తే బాగుండేదని సూచించారు.

బీసీలకు రిజర్వేషన్ల అవసరాన్ని కేంద్రానికి తెలపాలి : దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో బీసీలు అభివృద్ధి సాధించాలంటే చట్టసభల్లో ప్రవేశించాలనీ, అందుకు పార్లమెంటులో అవసరమైన రాజ్యాంగ సవరణను చేపట్టాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ కోరారు. అందుకనుగుణంగా కేంద్రానికి సిఫారసు చేయాలంటూ జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ చైర్మెన్, కేంద్ర మంత్రి హన్సరాజ్ గంగారాంకు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు గురువారం సురేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ వర్గాల, చేతి వృత్తుల , కులవృత్తుల వివరాలతో పాటు అనేక ఆర్థిక, వాణిజ్య అంశాలు జనగణన ప్రభుత్వానికి ఉపకరిస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో,విద్య, ఉద్యోగ అవకాశాల్లో 27 శాతం రిజర్వేషన్లు క్షేత్ర స్థాయిలో పూర్తిగా అమలు కావటం లేదని పేర్కొన్నారు. దీంతో బీసీలు పెద్ద ఎత్తున అవకాశాలకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు దొంత ఆనందం, రాష్ట్ర కమిటీ సభ్యులు చాపర్తి కుమార్ గాడ్గే తదితరులు పాల్గొన్నారు.

పోడుపై ఆదివాసీల ఉద్యమానికి మద్దతు

తెలుగుదేశం తెలంగాణ శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వం



నవతెలంగాణ - హైదరాబాద్

పోడు భూములపై హక్కు పత్రాలు ఇవ్వాలని ఆదివాసీలు చేపట్టిన ఉద్యమానికి తమ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని తెలుగుదేశం తెలంగాణ శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ చెప్పారు. ఈ విషయంలో అనవసర జాప్యం జరగకుండా ఆదివాసీలకు తక్షణమే న్యాయం చేయాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని వ్యాఖ్యానించారు.

గురువారం ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నాయకులు కాసానితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పోడు సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలనీ, అటవీ సంరక్షణ నియమాలు - 2022ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలనే డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 20వ ఆందోళన చేయనున్నట్టు తెలిపారు. దీనికోసం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని కాసానిని ఆహ్వానించారు. ఈ భేటీ సందర్భంగా కమిటీ సభ్యులు పోడు భూములకు సంబంధించి ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు.

ఇందుకు కాసాని స్పందిస్తూ అనాదిగా అడవులను నమ్ముకుని జీవిస్తున్న అర్హులైన ఆదివాసీలకు పోడు భూములపై హక్కు పత్రాలను తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు భూములకు సంబంధించి ప్రభుత్వం చెబుతున్న దానికి భిన్నంగా క్షేత్రస్థాయిలో సమస్యలు ఉన్నాయని వివరించారు.

ఆదివాసీలకు చట్టంలో పెట్టిన 14 హక్కులు పదహారు సంవత్సరాలుగా తెలంగాణతో సహా దేశంలో ఎక్కడా అమలు కాకపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2006 చట్టం ద్వారా డిసెంబర్ 13, 2005 వరకు పోడు భూములపై ఉన్న ఆదివాసీలకు చట్టబద్ధ హక్కు లభించిందనీ, ఆ మేరకు వెంటనే అర్హులైన ఆదివాసీలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్లు వేముల వెంకట్రామయ్య, తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధి ప్రొ. తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర నాయకులు అట్లూరి సుబ్బారావు, మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, నాయకులు షేక్ ఆరిఫ్, యానాల అనంతరెడ్డి, పోలంపల్లి అశోక్, మెట్టుకాని శ్రీనివాస్, కసిరెడ్డి శేఖర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లలో నేరస్తుల కదలికలపై కన్నేసి ఉంచాలి

- రాష్ట్ర స్థాయి రైల్వే సెక్యూరిటీ కమిటీ సమావేశంలో డీజీపీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రైల్వే స్టేషన్‌లలో నేరస్థుల కదలికలు, వారి కుట్రలపై భద్రతా అధికారులు ఎల్లప్పుడు అప్రమత్తంగా మెలిగి వారి కుయుక్తులను పటాపంచలు చేయాలని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ పిలుపు నిచ్చారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి రైల్వే భద్రతా కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా నడుస్తున్న రైళ్లపై రాళ్ల దాడి, రైళ్లలో దొంగతనాలు, మహిళల అక్రమ రవాణ నిరోధం, సీసీ కెమెరాల ఏర్పాటు, రైల్వే పోలీసు, జీఆర్పీ పోలీసు మధ్య సమన్వయం, రైల్వే పట్టాల భద్రత తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.

రైళ్లలో జరుగుతున్న చైన్ స్నాచింగ్‌లు, సెల్‌ఫోన్‌ల చోరీలు, రైలు పట్టాల వద్ద చోటు చేసుకునే ప్రమాదాలు మొదలుకుని రైల్వే లైన్ల వద్ద నివసించే వారి భద్రత తదితర అంశాలపై షార్ట్ ఫిలింను చిత్రించి ప్రజలకు అవగాహన కల్పించాలని డీజీపీ సూచించారు. అలాగే రైల్వే యాక్సిడెంట్లు జరిగే బ్లాక్ స్పాట్‌లను గురించి వాటి వద్ద తగిన నివారణ చర్యలు తీసుకునేలా చర్యలు సాగాలని ఆయన కోరారు. జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులకు చెందిన సీసీ కెమెరాల మధ్య కూడా సమన్వయాన్ని పెంచడం ద్వారా రైల్వే స్టేషన్‌లలో నేరాల అదుపునకు కృషి చేయాలని ఆయన చెప్పారు.

ఐఆర్‌సీటీసీ గుర్తింపు లేకుండా ఆన్‌లైన్‌లో రైల్వే టిక్కెట్‌లను బుకింగ్ చేసే మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైళ్లలో గంజాయి, ఇతర మాదక పదార్థాలను రవాణా చేసే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు సాగాలని ఆయన అధికారులను కోరారు. రైల్వే ట్రాక్‌లు, ప్లాట్ ఫామ్‌ల వద్ద గుర్తు తెలియని శవాలకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియ చేసేలా ప్రకటలు చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా భద్రతా కమిటీ చేసిన పలు సూచనలు అమలు జరిగేలా అధికారులు నిశితమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైల్వే పోలీసు అదనపు డీజీ శివధర్‌రెడ్డి, శాంతి భద్రత ల విభాగం అదనపు డీజీ సంజయ్ జైన్‌తో పాటు రైల్వే విభాగం భద్రతాధికారులు, జీఆర్పీ అధికారులు , రైల్వే ఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టును ఆయుధంగా వాడుకుంటున్న భారత వ్యతిరేక శక్తులు

- ఎడిటోరియల్‌లో ఆరెస్సెస్ ఆరోపణ

ఢిల్లీ : భారత్‌లో సమాజశ్రేయస్సు కోసం ప్రజాస్వామ్యయుత పద్ధతిలో పోరాడుతున్న హక్కుల కార్యకర్తలు, సామాజికవేత్తలు, పర్యావరణవేత్తలను ఆరెస్సెస్ తన ఎడిటోరియల్‌లో దేశవ్యతిరేక శక్తులుగా అభివర్ణించింది. వీరంతా భారత సుప్రీంకోర్టును ఒక ఆయుధంగా వాడుకుంటూ దేశ ప్రగతి ని అడ్డుకుంటున్నారని పేర్కొన్నది. ఆరెస్సెస్ అనుబంధ మ్యాగజైన్ పాంచ జన్యలో వచ్చిన ఎడిటోరియల్‌లో ఈ విధంగా ప్రస్తావించింది. "మానవ హక్కుల పేరుతో ఉగ్రవాదులను రక్షించిన ప్రయత్నాల తర్వాత.. పర్యావర ణ: పేరుతో ఇప్పుడు భారత వృద్ధిని అడ్డుకుంటూ ఇబ్బందులు కలగజేస్తు న్నారు" అని ఆరెస్సెస్ ఆరోపించింది. ఇటీవల దేశం లో సంచలనం సృష్టిం చిన మోడీపై బీబీసీ డాక్యుమె ంటరీని కేంద్రం కట్టడి చేసిన విషయం తెలి సిందే. దీనిపై సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీ చేసిన అంశానికి సం బంధించి ఎడిటోరియల్‌లో సంఘ్ పైవిధంగా పేర్కొనడం గమనార్హం. దేశ వ్యతిరేకశక్తులు మన ప్రజాస్వామ్యంలోని నిబంధనలను అనుకూలంగా మార్చుకుంటున్నాయని తెలిపారు. బీబీసీ డాక్యుమెంటరీ ఒక కల్పితగాధ అనీ, భారత ప్రతిష్ఠను దిగజార్చే చర్య ఇది అని ఎడిటోరియల్‌లో వివరిం చింది.

కాంగ్రెస్ వాది, పేదల పెన్నిధి బి.యాదయ్య మరణం తీరని లోటు

- ఎం సూర్యనాయక్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పేదల పెన్నిధి బి. యాదయ్య మరణం పార్టీకి తీరని లోటని ట్రైఫెడ్ మాజీ సభ్యులు, సీనియర్ నేత ఎం. సూర్యనాయక్ తెలిపారు. నాటి కాంగ్రెస్ పాలకులతో మాట్లాడి హైదరా బాద్ నగరంలో ఆయన పేదల కోసం ఎన్నో గుడిసెలు వేయించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌గా, భాగ్యనగర్ బ్యాంక్ చైర్మెన్‌గా సేవలందించారని కొనియాడారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేసిన ఆయన... దామోదర్ సంజీవయ్య హయాంలో ఎస్సీ, ఎస్టీ విభాగం చైర్మెన్‌గా అనేక కార్యక్రమాలు నిర్వహించారని తెలి పారు. సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించి, పేదల మెప్పుపొందా రని గుర్తు చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, ఆయన మరణం పట్ల సంతాపాన్ని తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నలుగురు నామినేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి తొలిరోజు నలుగురు అభ్యర్థులు ఆరు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఈ మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రియాంక అలా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. నలుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఆరు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. వారిలో కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి రెండు సెట్లు, అన్వర్ ఖాన్ రెండు సెట్లు, బి భుజంగరావు, గుర్రం చెన్నకేశవరెడ్డి ఒక్కో సెట్ నామినేషన్లను సమర్పించారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొదటి రోజు నామినేషన్లు దాఖలు కాలేదని తెలిపారు.

శాస్త్రవేత్తల్లో మరింత సృజనాత్మకత పెంచాలి

- కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శాస్త్రవేత్తలు మరింత సృజనాత్మకతను, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ కోరారు. ప్రజలకు కొత్త ఆలోచనా నైపుణ్యాలను అందించేందుకు అన్ని విధాలా వారు కృషి చేయాలన్నారు. అందుకు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల సహకారాన్ని పెంచాల్సిన అవసరముందని తెలిపారు. ఇందులో భాగంగా సమర్థవంత మైన నాయకత్వానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా బెల్లా విస్టా క్యాంపస్‌లో నాయకత్వంపై నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లా డారు.దేశంలోని శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు కొత్త ఆవిష్కరణల కోసం పని చేస్తున్నప్పుడు వారికి నిర్మాణాత్మక శిక్షణ అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా పలు కోర్సులను మంత్రి ప్రారంభించారు.

బీజేపీని పాతిపెట్టేందుకు ప్రజలు సిద్ధం

- ప్రభుత్వ విప్‌లు గువ్వల బాలరాజు,రేగా కాంతారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీని పాతిపెట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వ విప్‌లు గువ్వల బాలరాజు, రేగా కాంతారావు హెచ్చరించారు. సచివాయల గుమ్మటాలను కూల్చాలంటూ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి పిలుపునివ్వొచ్చా..? అంటూ వారు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ... బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎం కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారంటూ విమర్శించారు. వార్తల్లో ఉండటం కోసమే వారు ఆ విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయటాన్ని కూడా బండి సంజయ్ తప్పుపట్టటం విడ్డూరంగా ఉందన్నారు.ఆయనతోపాటు రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని తిట్టటంలో పోటీ పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి తిట్ల పురాణాలతో అధికారం రాదని ఎద్దేవా చేశారు.

చేనేత అవార్డుల కోసం దరఖాస్తులు పంపండి..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ చేనేత దినోత్సవం (ఆగస్టు 7) సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అవార్డులను ప్రదానం చేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ నిర్ణయించింది. ఈ అవార్డుల కోసం అర్హులైన చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆ శాఖ అదనపు సంచాలకులు వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే చేనేత కళాకారుల వయస్సు 31.12.2022 నాటికి 30 యేండ్లు నిండి ఉండాలనీ, వృత్తిలో 10 సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. చేనేత డిజైనర్లకు 31.12.2022 నాటికి 25 యేండ్లు నిండి ఉండాలనీ, వృత్తిలో ఐదు సంవత్సరాలు అనుభవం ఉండాలని సూచించారు. దరఖాస్తులను 15.04.2023 లోగా ఆయా జిల్లాల చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులకు సమర్పించాలని పేర్కొన్నారు.

బీజేపీకి కన్నా లక్ష్మీనారాయణ బైబై

అమరావతి : బీజేపీ సీనియర్ నేత, పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ రాజీనామా చేశారు. గురువారం గుంటూరులోని తన నివాసంలో ముఖ్య అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో తన రాజీనామాను ప్రకటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు తన రాజీనామా లేఖను ఫాక్స్ ద్వారా పంపించినట్టు తెలిపారు. 2014లో మోడీ నాయకత్వంపై ఆకర్షితుడినై బీజేపీలోకి వచ్చానని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర బీజేపీలో పరిణామాలు కలచివేస్తున్నాయన్నారు. సోము వీర్రాజు అధ్యక్షుడైన తర్వాత పార్టీ పరిస్థితులు మారాయి. పార్టీలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కేవలం సోము వీర్రాజు వల్లే బీజేపీకి రాజీనామా చేస్తున్నానంటూ తెలిపారు. పార్టీలో చర్చించకుండా ఎంపీ జీవీఎల్ సొంతంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆడియో వీడియో విడుదల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మెన్ రామకృష్ణగౌడ్ ప్రత్యేక గీతాన్ని రూపొందించారు. సంబంధిత ఆడియో, వీడియోను రాష్ట్ర మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ గురువారం హైదరాబాద్‌లో ఆవిష్క రించారు.

రైల్‌పోస్ట్ గతిశక్తి ఎక్స్‌ప్రెస్ కార్గో సర్వీసు ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతీయ రైల్వేలు, ఇండియా పోస్ట్ సంయుక్తంగా వినియోగదారుల ఇంటివద్దకే పార్శిల్ సేవలను అందించేందుకు కార్యాచరణ రూపొందించాయి. గతిశక్తి కార్గో ఎక్స్‌ప్రెస్ సమయ సూచికను దృష్టిలో ఉంచుకుని రేణిగుంట నుంచి క్యాడ్‌బరీ చాక్లెట్‌లను లోడ్ చేశాయి. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, భారత పోస్ట్‌తోపాటు రైల్ పోస్ట్ గతి శక్తి ఎక్స్‌ప్రెస్ కార్గో సర్వీసును గురువారం హైదరాబాద్‌లోని కాచిగూడలో ప్రారంభించారు. అక్కడి నుంచి హజ్రత్ నిజాముద్దీన్‌కు మొదటి పార్శిల్ రైలు ద్వారా సేవలు ప్రారంభమయ్యాయని వివరించారు. వినియోగదారులకు డోర్ టు డోర్ పార్శిల్ సేవలను అందిదించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇంటివద్ద నుంచి పార్శిల్ లోడింగ్ చేసే స్థలం వరకు, పార్శిల్ లోడింగ్ చేస్తే స్థలం నుంచి వినియోగదారుల ఇంటికి తపాలా శాఖ సేవలను అందిస్తుందని పేర్కొన్నారు.

రైల్ నిలయంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్

- సమాచార విశ్లేషణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ సమాచార విశ్లేషణ కేంద్రాన్ని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ గురువారం హైదరాబాద్‌లోని రైల్ నిలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (సీఆర్ఐఎస్) మేనేజింగ్ డైరెక్టర్ డికె సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైన్ మాట్లాడుతూ సమాచార విశ్లేషణ అనేది సీఆర్ఐఎస్ రూపొందించిన ముఖ్యమైన ప్రక్రియ అని చెప్పారు. ఇది భారతీయ రైల్వేకు సంబంధించి కార్యకలాపాలు, సేవలను మరింత పెంపొందించడంలో సహాయపడుతుందని వివరించారు. ప్రయాణికుల అనుభవాలను బట్టి సేవలను మరింత మెరుగైన రీతిలో రైల్వేల సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది దోహదపడుతుందన్నారు. సీఆర్ఐఎస్ మేనేజింగ్ డైరెక్టర్ డికె సింగ్ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత, రక్షణకు ఇది దోహదపడుతుందని వివరించారు.

వ్యవ'సాయం'కరువు



కేంద్ర బడ్జెట్‌లో కోతలు

- పథకాలకు కేటాయింపుల్లో కత్తిరింపులు
- గ్రామీణ భారతానికి ఎదురుదెబ్బ
- మోడీ సర్కారు ఉదాసీన వైఖరిపై రైతు సంఘాల ఆగ్రహం

కేంద్రంలో మోడీ సర్కారు ప్రతి బడ్జెట్‌లోనూ వ్యవసాయం రంగంపై చిన్న చూపు చూస్తున్నది. ఏటికేడు ఈ రంగానికి బడ్జెట్ కేటాయిపుల్లో కోతలు విధిస్తున్నది. ఈ ఏడాదీ అదే దారిలో నడిచింది. గతేడాది బడ్జెట్‌తో పోల్చుకుంటే ఈ ఏడాది బడ్జెట్ అంచనాలు ఐదు శాతం తగ్గాయి. దీంతో కేంద్ర బడ్జెట్‌పై దేశంలోని రైతులు, రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ : దేశంలోని రైతన్నల ఆదాయం రెట్టింపు చేస్తానని 2014లో తొలిసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కారు ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఆ తర్వాత రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వివాదాస్పద సాగుచట్టాలు తీసుకొచ్చి రైతన్నల మరణాలకు కారణమైంది. ఇప్పుడు దేశంలోనే కీలక రంగమైన వ్యవసాయానికి బడ్జెట్‌లో కోతలు విధించిందని రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ రంగ నిపుణులు తెలిపారు. దేశంలోని రైతుల పట్ల మోడీ సర్కారుకు ఏ మాత్రమూ గౌరవం లేదనడానికి ఇవి ప్రత్యక్ష ఉదాహరణలని చెప్పారు.

కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణ భారతానికి ఎదురు దెబ్బ తగిలింది. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో 52 శాతం మందికి పైగా వ్యవసాయ రంగంపై ఆధారపడే ఆదాయాన్ని గడిస్తారు. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో వ్యవసాయమూ, దాని అనుబంధ రంగాలకు జరిపిన కేటాయింపులు 2021-22 ఏడాది బడ్జెట్‌తో పోల్చుకుంటే 27 శాతం తక్కువగా ఉన్నాయి. అలాగే గతేడాది బడ్జెట్ అంచనాలతో పోల్చుకుంటే ఐదు శాతం తక్కువ. 2022 వరకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని 2016లో మోడీ ఇచ్చిన హామీ నీటి మీద రాత వంటిదేనని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, రైతుల ఆదాయంపై ప్రభుత్వ గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని నిపుణులు అన్నారు.

ఆ పథకాలకు బడ్జెట్‌లో సున్నా

తోటల పెంపకం రైతులకు మద్దతునిచ్చే ధరల నియంత్రణ పథకం (పీఎస్ఎస్), మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం (ఎంఐఎస్) కు ఈ ఏడాది బడ్జెట్‌లో జరిగిన కేటాయింపులు సున్నా. 2021-22 ఏడాదిలో ఈ కేటాయింపులు రూ. 2,288 కోట్లు కాగా తర్వాతి ఏడాదికి అది రూ. 1500 కోట్లకు పడిపోవడం గమనార్హం. అలాగే, నూనె గింజలు, పప్పులకు కనీస మద్దతు ధరను కల్పించే పీఎం-ఆశ పథకానికి కూడా కేటాయింపులు విస్మరించబడ్డాయి. మొత్తం బడ్జెట్‌లో ప్రభుత్వం వ్యవసాయ రంగానికి జరిపిన కేటాయింపులు 3.84 శాతం నుంచి 3.20 శాతానికి తగ్గాయని వ్యవసాయ రంగ విశ్లేషకులు దేవిందర్ శర్మ అన్నారు. కార్పొరేటు రంగాలు, బడా వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలకు అండగా నిలుస్తున్న మోడీ ప్రభుత్వం కొన్నేండ్లుగా వ్యవసాయ రంగానికి కేటాయింపులను తగ్గిస్తున్నదని తెలిపారు. పంట బీమా, ప్రత్యక్ష ఆదాయ మద్దతు వంటి పథకాలకూ బడ్జెట్‌లో కేటాయింపులు పడిపోయాయి. రైతులకు ఏడాదికి రూ. 6 వేల ఆదాయ మద్దతునిచ్చే ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి కేటాయింపులు 13 శాతం తగ్గాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు కూడా గతేడాది బడ్జెట్ కేటాయింపులతో పోల్చుకుంటే 12 శాతం పడిపోయాయి. గ్రామీణాభివృద్ధి పథకాలకు జరిపిన కేటాయింపులు 2022 బడ్జెట్ సవరణ అంచనాలో 5.81 శాతం ఉండగా అది ఈ ఏడాది బడ్జెట్ అంచనా ప్రకారం మొత్తం బడ్జెట్‌లో 5.29 శాతానికి పడిపోవడం గమనార్హం. పీఎం- ప్రణామ్, టీపీకే వంటి పథకాలు వ్యవసాయ రంగానికి దీర్ఘకాలంలో మంచి ఫలితాలను ఇస్తాయనీ, ఇన్‌పుట్ ఖర్చులను తగ్గిస్తాయనీ.. అయితే మోడీ ప్రభుత్వం ఇలాంటి పథకాలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోతలు విధించటం రైతులపై అదనపు భారాన్ని మోపుతాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రామీణ బడ్జెట్‌లో కోతలు (గణాంకాలు రూ. కోట్లలో)

	2022-23 (బడ్జెట్ అంచనాలు)	2023-24 (బడ్జెట్ అంచనాలు)	తగ్గుదల
మొత్తం వ్యవసాయ, అనుబంధ రంగాలు	1,51,521	1,44,214	5 శాతం
మొత్తం బడ్జెట్‌లో శాతం	3.84 శాతం	3.20 శాతం	0.54 శాతం
పీఎంఎఫ్‌బీవై	15,500	13,625	12 శాతం
పీఎం కిసాన్	68,000	60,000	13 శాతం
ఆర్‌కేవీవై	10,433	7,150	31 శాతం
పీఎస్ఎస్-ఎంఐఎస్	1,500	0.1	నామమాత్రపు కేటాయింపు
పీఎం-ఆశా	1	0.1	నామమాత్రపు కేటాయింపు
ఎంజీఎన్ఆర్ఈజీఏ	73,000	60,000	18 శాతం